@vaartanews @mvnewstv

మన మీ.. వార్త

ప్రతి అక్షరం... ప్రజల కోసం

తెలుగు దిన పత్రిక

www.mivaartanews.com

TGBIL/25/A0512

శుక్రవారం

13 నవంబర్ 2026

సూర్యపేట, హైదరాబాద్

MANA MI VARTA NEWS

సంపుటి : 02

సంచిక :130

పేజీలు : 12 వెల : 5/-

వార్త

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తాన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.

ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.

సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికీ అవకాశం ఉంటుంది

ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు

91-8522888459 9515342857

PUBLISHED AT SURYAPETA | HYDERABAD | KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | NALGONDA | NIZAMABAD | WARANGAL | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KURNOOL | MANGALAGIRI | NELLORE

దరఖాస్తుల పరిష్కారంలో

జాప్యం వద్దు



- 22ఏ దరఖాస్తుల్లో ఒక్కటీ పెండింగ్‌లో ఉండొద్దు..
- కలెక్టర్లకు మంత్రి పొంగులేటి ఆదేశం!
- భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం
- జీవో 118, 76 అమలులో వేగం పెంచాలి.. వారానికోసారి సమీక్షలు
- యూఎల్‌సీ భూములపై వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలి

హైదరాబాద్

ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న 22ఏ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూములకు సంబంధించిన దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని, ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్‌లో ఉండకూడదని కలెక్టర్లను ఆదేశించారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను క్షేత్రస్థాయిలో - మిగతా 10లో



వ్యవసాయ రంగంలో ఆధునిక విప్లవం రావాలి..

అప్పుడే వికసిత్ భారత్ సాధ్యం

- సాగును స్మార్ట్‌గా మార్చాలి.. రైతులకు మరింత సాధికారత కల్పించాలి
- వ్యవసాయ ఎగుమతుల విలువ రూ.4 లక్షల కోట్లకు పైనే.. అనుబంధ రంగాల్లోనూ భారీ వృద్ధి
- పాల ఉత్పత్తి 70 శాతం పెరిగింది.. మత్స్య సంపద, కోళ్ల పరిశ్రమలోనూ పురోగతి

ప్రజారోగ్యానికి

పెద్దపీట

- డిసెంబర్‌లోగా ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం పూర్తి చేయాలి..
- సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం!
- జూన్ 2 నాటికి మూడు టిమ్స్ ఆస్పత్రులు అందుబాటులోకి రావాలి
- ఒకేసారి నియామకాలు.. ఉద్యోగుల బదిలీలకు చర్యలు
- ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఏఐ పర్యవేక్షణతో బయోమెట్రిక్ హాజరు



హైదరాబాద్

రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య సేవలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. డిసెంబర్ నాటికి ఉస్మానియా ఆస్పత్రి నూతన భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని స్పష్టం చేశారు. వచ్చే ఏడాది జూన్ 2 నాటికి మూడు టిమ్స్ (తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్) ఆస్పత్రులను పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. వైద్యారోగ్యశాఖపై ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో సీఎం పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. మూడు టిమ్స్ ఆస్పత్రులకు ఒకేసారి నియామకాలు చేపట్టాలని, - మిగతా 10లో

పెట్టుబడులను అడ్డుకునేందుకేనా?



- భారత్ సమ్మిట్‌పై కిషన్‌రెడ్డి తీవ్ర విమర్శలు..
- కాంగ్రెస్‌ది భారత వ్యతిరేక వైఖరి!
- ప్రభుత్వ నిధులతో కాంగ్రెస్ కార్యక్రమం ఎలా నిర్వహిస్తారు?
- దేశంపై విషం చిమ్మే వారికి వేదిక కల్పించడం దురదృష్టకరం
- రాహుల్ గాంధీకి విజన్ లేదు.. పెట్టుబడులను అడ్డుకునే ప్రయత్నమంటూ ఆరోపణలు

న్యూఢిల్లీ

హైదరాబాద్‌లో తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రతిష్ఠాత్మక 'భారత్ సమ్మిట్'పై కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ నేత కిషన్‌రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వ నిధులతో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. దేశంపై విషం చిమ్మే వ్యక్తులకు ఈ సమ్మిట్ వేదికగా మారడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. భారత్ సమ్మిట్ పేరుతో దేశ ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని కిషన్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని విమర్శించారు. దేశ ప్రయోజనాలకు విరుద్ధమైన భావజాలాలకు వేదిక కల్పించడం సరైన విధానం కాదని అభిప్రాయపడ్డారు. రాహుల్ గాంధీకి దేశ అభివృద్ధిపై - మిగతా 10లో

బంగాళాఖాతంలో మరో అల్పపీడనం..

- ఏపీ, తమిళనాడు తీరాలకు వర్ష ముప్పు!
- నవంబర్ 13న అల్పపీడనం..
- 15 నాటికి వాయుగుండంగా బలపడే అవకాశం
- తుపానుగా మారితే 'అక్వాన్'గా నామకరణం..
- తీరం దిశపై ఇంకా స్పష్టత లేదు
- ఉత్తరాదిలో ఇంకా మొదలుకాని చలి తీవ్రత

దక్షిణాది రాష్ట్రాల్లో వర్షాలు..





వాషింగ్టన్‌లో కాల్పులు.. వైట్ హౌస్ సమీపంలో మరోసారి కలకలం

మరో ఐదు నగరాల్లో

ఇందిరమ్మ టవర్లు

- డిసెంబర్ 5లోగా దరఖాస్తు చేసుకోండి!
- అల్పాదాయ కుటుంబాలకు 2,400 ఫ్లాట్లు.. రూ.204 కోట్లతో నిర్మాణం
- రూ.10 వేల డిపాజిట్‌తో మీ సేవలో దరఖాస్తు
- ఒక్కో ఫ్లాట్ ధర రూ.8.5 లక్షలు.. లాటరీ ద్వారా లబ్ధిదారుల ఎంపిక

హైదరాబాద్

రాష్ట్రంలో సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ టవర్ల నిర్మాణాన్ని మరో ఐదు నగరాలకు విస్తరిస్తోంది. నిజామాబాద్, నల్గొండ, మహబూబ్‌నగర్, వరంగల్, హనుమకొండ నగరాల్లో అల్పాదాయ కుటుంబాల కోసం ఫ్లాట్లు నిర్మించేందుకు లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ మేరకు తెలంగాణ హౌసింగ్ బోర్డు దరఖాస్తుల స్వీకరణకు - మిగతా 10లో





శత్రువుకు కోలుకునే అవకాశం ఇవ్వొద్దు

- ఆకస్మిక దాడులను తిప్పికొట్టాలి
- ఆధునిక యుద్ధ తంత్రాలకు అనుగుణంగా త్రివిధ దళాలు సిద్ధం కావాలి
- డ్రోన్లు, క్షిపణులు, సైబర్ దాడులపై ప్రత్యేక వ్యూహాలు అవసరం
- ఆపరేషన్ సింధూర్‌లో ఐఏఎఫ్ పనితీరుపై రక్షణ మంత్రి ప్రశంసలు

లోక్‌సభ స్థానాల పెంపునకు

కేంద్రం కసరత్తు

- ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలకు సన్నాహాలు!
- మహిళా రిజర్వేషన్ల అమలే లక్ష్యంగా రాజ్యాంగ సవరణకు యత్నం
- 850 వరకు లోక్‌సభ స్థానాల పెంపుపై ప్రతిపాదనలు..
- దక్షిణాది రాష్ట్రాల ఆందోళనలకు భరోసా ఇచ్చేలా కొత్త ముసాయిదా?
- బిల్లుకు మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం..
- సంఖ్యాబలం తమకు ఉందంటున్న ప్రభుత్వ వర్గాలు



గూఢచర్యం నెపంతో టెక్నాలజీ దిగ్బంధం..

అమెరికాపై నిప్పులు చెరిగిన చైనా

- ఎన్విడియా సీఈవోపై గూఢచర్యం ఆరోపణలను ఖండించిన చైనా
- టెక్నాలజీ ఆంక్షల కోసమే అమెరికా కుట్రలని బీజింగ్ వ్యాఖ్య
- వివాహేతర సంబంధం ఉన్నా భద్రతా ఉల్లంఘన జరగలేదన్న ఎన్విడియా
- ఈ వ్యవహారంపై ఎఫ్‌బీఐ విచారణ చేస్తోందన్న అధ్యక్షుడు ట్రంప్
- షెన్‌జెన్‌లో వచ్చే వారం జరగనున్న ట్రంప్, జిన్‌పింగ్ కీలక భేటీ

సంపాదకీయం

అమెరికా టార్గెట్‌గా హానీట్రాప్

చిప్ తయారీ దిగ్గజం ఎన్విడియా సీఈవో జెన్సన్ హువాంగ్ చుట్టూ వివాదం మరింత ముదురుతోంది. చైనా గూఢచర్య కార్యకలాపాలతో సంబంధాలున్నట్లు అనుమానిస్తున్న అలిస్ హువాంగ్‌తో ఆయనకు సన్నిహిత సంబంధాలున్నాయన్న ఆరోపణలపై సంస్థ స్వతంత్ర దర్యాప్తు ప్రారంభించింది. ఇందుకోసం ప్రముఖ అమెరికా న్యాయ సంస్థ వాచెల్, లిప్టన్, రోసెన్ అండ్ కట్జ్‌ను నియమించింది. మరోవైపు ఉద్యోగులతో జరిగిన అంతర్గత సమావేశంలో తన వ్యక్తిగత తప్పిదాన్ని అంగీకరించి, కుటుంబానికి కలిగించిన బాధకు హువాంగ్ క్షమాపణలు చెప్పినట్లు సమాచారం.గతంలో ఓపెన్‌ఏఐ, సేల్స్‌ఫోర్స్ వంటి దిగ్గజాల తరపున వాదించిన ఈ న్యాయసంస్థ, హువాంగ్ వ్యవహారంపై లోతుగా దర్యాప్తు జరపనుంది. ఆర్థిక మోసాలు, క్రిమినల్ కేసులను వాదించడంలో అపార అనుభవం ఉన్న న్యూయార్క్ సదరన్ డిస్ట్రిక్ట్ మాజీ అటార్నీ జూన్ కిమ్ ఈ దర్యాప్తునకు నేతృత్వం వహించనున్నారు. గతంలో ఆయన న్యూయార్క్ సదరన్ డిస్ట్రిక్ట్‌లో తాత్కాలిక ఫెడరల్ అటార్నీగా పనిచేశారు. పెద్ద సంస్థలకు సంబంధించిన క్లిష్టమైన న్యాయపరమైన వ్యవహారాలు, దర్యాప్తుల్లో ఈ న్యాయ సంస్థకు అనుభవం ఉంది. 2021లో అప్పటి న్యూయార్క్ గవర్నర్ ఆండ్రూ క్యూమోపై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణలపై జరిగిన విచారణలోనూ కిమ్ కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు హువాంగ్ వ్యవహారంలోనూ స్వతంత్రంగా అన్ని అంశాలను పరిశీలించనున్నారు.ఎన్విడియా స్వతంత్ర డైరెక్టర్లతో కూడిన కమిటీ విచారణను పర్యవేక్షించనుంది. జాతీయ భద్రతకు సంబంధించిన అంశాలు, సంస్థ రహస్యాలు బయటకు వెళ్లినట్లు ప్రస్తుతం తమ వద్ద ఆధారాలు లేవని ఎన్విడియా ఇప్పటికే స్పష్టం చేసింది. అయినప్పటికీ అందుబాటులో ఉన్న సమాచారాన్ని బోర్డు సమగ్రంగా పరిశీలిస్తుందని తెలిపింది. ఈ విచారణకు హువాంగ్ పూర్తిగా సహకరిస్తారని వెల్లడించింది. ఇదే అంశంపై అమెరికా దర్యాప్తు సంస్థ ఎఫ్‌బీఐ కూడా విచారణ జరుపుతోంది. ఈ దర్యాప్తులో భాగంగా అలిస్ హువాంగ్‌ను విచారించే అవకాశం ఉందా లేదా అన్న దానిపై ఇంకా స్పష్టత రాలేదు.'ది న్యూయార్క్ టైమ్స్' కథనం ప్రకారం, ఆలిస్ హ్వాంగ్ అనే చైనా వ్యాపారవేత్త.. చైనా తరపున గూఢచర్యానికి పాల్పడుతున్నారని అమెరికా నిఘా అధికారులు అనుమానిస్తున్నారు.ఎన్విడియా సీఈఓ, దాని సహ వ్యవస్థాపకుడైన జెన్సన్ హ్వాంగ్‌తో ఆలిస్‌కు సన్నిహిత సంబంధం ఉందని అధికారులు భావిస్తున్నారు.హ్వాంగ్ తన భార్యకు నమ్మకద్రోహం చేసినట్లు అంగీకరించి, భార్యకు, పిల్లలకు క్షమాపణలు చెప్పారు.ఈ కథనాలపై ఎన్విడియా ఒక స్వతంత్ర దర్యాప్తును ప్రారంభించింది. అయితే, దీనివల్ల అమెరికా జాతీయ భద్రతకు ఎలాంటి ముప్పు వాటిల్లలేదని ఆ సంస్థ పేర్కొంది.ఈ విషయంపై ఎఫ్‌బీఐ కూడా దర్యాప్తు చేస్తోందని అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ తెలిపారు. హ్వాంగ్‌తో తాను మాట్లాడినట్లు ట్రంప్ వెల్లడించారు.గూఢచర్యంలో అమెరికాను టార్గెట్‌గా చేసుకున్న చైనా ఇందుకోసం హ్వాంగ్‌ను పావుగా వాడుకున్నట్లు అనుమానాలు వ్యక్తమయ్యాయి..ది న్యూయార్క్ టైమ్స్' నివేదిక ప్రకారం గూఢచర్యం చేసే ఉద్దేశ్యంతో చైనా అగ్రశ్రేణి గూఢచార సంస్థ ఆలిస్ హ్వాంగ్‌ను నియమించుకుందని అమెరికా అధికారులు భావించారు. ఆమె ప్రస్తుతం ఎక్కడ ఉన్నారో తెలియదు.ఆలిస్ హ్వాంగ్‌కు జెన్సన్ హ్వాంగ్‌తో ఎలాంటి కుటుంబ సంబంధం లేదు. మార్చి- నవంబర్ 2023 మధ్య ఆమె సింగపూర్‌కు చెందిన డేటా సెంటర్ కంపెనీ మెగాస్పీడ్‌లో ఒక ఉన్నత పదవిని నిర్వహించారు. ఈ సంస్థ చైనాకు ఎన్విడియా చిప్‌ల రవాణాను సులభతరం చేసిందనే అనుమానం ఉండేది. అయితే, ఈ విషయంపై విచారణ జరిపి, ఆ ఆరోపణలు అవాస్తవమని తేలిందని ఎన్విడియా పేర్కొంది.మెగాస్పీడ్‌పై గతంలో వచ్చిన ఆరోపణలపై సింగపూర్ ప్రభుత్వం విచారణ జరుపుతోంది. ఆ ఆరోపణల ప్రకారం, ఉన్నత శ్రేణి ఎన్విడియా చిప్‌లపై అమెరికా విధించిన ఎగుమతి ఆంక్షలను ఆ కంపెనీ తప్పించుకోవడానికి ప్రయత్నించింది. ఈ విషయంపై వ్యాఖ్య కోసం మెగాస్పీడ్‌ను సంప్రదించింది.గత నెలలో, ప్రస్తుత నాయకత్వం ఈ ఆరోపణలను తీవ్రంగా పరిగణించిందని, అంతర్గత విచారణ జరిపేందుకు న్యాయ సలహాదారులను నియమించిందని ఆ కంపెనీ 'ది న్యూయార్క్ టైమ్స్'కు తెలిపింది.నిఘా పెట్టినప్పుడు ఆలిస్ హ్వాంగ్‌కు ఒక అమెరికా పౌరుడికి మధ్య సంభాషణలు జరిగినట్లు తేలింది. 'అన్‌మాస్కింగ్' అనే ప్రక్రియ ద్వారా పరిశోధించినప్పుడు ఆ వ్యక్తి జెన్సన్ హ్వాంగ్ అని గుర్తించారు.అయితే, హ్వాంగ్ లే అనే మరో పేరు కూడా ఉన్నా ఆలిస్ హ్వాంగ్ ఎలాంటి సమాచారాన్ని సేకరించి బీజింగ్‌కు పంపారు అన్నది స్పష్టంగా తెలియలేదు..అమెరికా గూఢచార అధికారులు లేవనెత్తిన ఆందోళనల గురించి తమ కంపెనీకి తెలుసా అని అడిగినప్పుడు, తమకు అలాంటి సమాచారం తెలియదని ఎన్విడియా ఖండించింది."ఒకవేళ మేం ఏదైనా నిజమైన ముప్పును ఎదుర్కొంటున్నట్లయితే, అమెరికా ప్రభుత్వం మాకు తెలియజేసి ఉండేదని భావిస్తున్నాం" అని ఎన్విడియా ప్రతినిధి బీబీసీతో అన్నారు.మరోవైపు ఈ గూఢచర్యం ఆరోపణలను చైనా తోసిపుచ్చింది. విదేశాంగ శాఖ ప్రతినిధి గ్వో జియాకున్ ఒక మీడియా సమావేశంలో "మేం ఇప్పటికే స్పందించాం. చైనా గూఢచర్యానికి సంబంధించిన ఈ ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవి. ఊహాగానాలపై ఆధారపడినవి. చైనా ప్రతిష్ఠను దెబ్బతీయడానికి ఉద్దేశించినవి" అని అన్నారు.ఆలిస్ హ్వాంగ్ చైనా కోసం గూఢచర్యం చేస్తున్నారని ఆరోపిస్తూ డోనల్డ్ ట్రంప్‌కు గత సంవత్సరమే నిఘా నివేదికలు అందాయని అక్టోబర్ చివరిలో 'ది న్యూయార్క్ టైమ్స్' కథనం రాసింది.మరోవైపు హ్వాంగ్ గురించి అడిగినప్పుడు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో వ్యాఖ్యానించడానికి నిరాకరించారు.హ్వాంగ్ 1980ల ప్రారంభంలో ఒరెగాన్ స్టేట్ యూనివర్శిటీలో తన కాబోయే భార్య లారీ మిల్స్‌ను కలిశాడు. ఆ సమయంలో, వారిద్దరూ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ చదువుతూ ఒకే ల్యాబ్‌లో పనిచేసేవారు.వారు ఎన్విడియాను సహ-స్థాపించడానికి సుమారు ఎనిమిది సంవత్సరాల ముందు, 1985లో వివాహం చేసుకున్నారు. వారికి మాడిసన్, స్పెన్సర్ అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు.2007లో, వారిద్దరూ జెహెచ్ అండ్ ఎల్ హ్వాంగ్ ఫౌండేషన్‌ను స్థాపించారు. ఎన్విడియా స్టాక్ ధరలో వేగవంతమైన పెరుగుదల కారణంగా, గత కొన్ని సంవత్సరాలుగా ఈ ఫౌండేషన్ ఆస్తులు గణనీయంగా పెరిగాయి. దీని విలువ 9 బిలియన్ డాలర్లకు పైగా ఉంటుందని అంచనా.ఈ ఫౌండేషన్ ఒరెగాన్ స్టేట్ యూనివర్సిటీ, స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలలోని ఇంజనీరింగ్ ప్రోగ్రామ్‌లకు మిలియన్ల డాలర్లను విరాళంగా ఇచ్చింది.హ్వాంగ్ ఎప్పుడూ తనను తాను ఒక ఫ్యామిలీ మ్యాన్‌గా చూపించుకునేందుకు ప్రయత్నించేవారని హ్వాంగ్ బయోగ్రఫీ రచయిత స్టీఫెన్ విట్ చెప్పారు."ఆయన తన భార్యను పొగుడుతూ ఆమె గురించి చాలా మంచి విషయాలు చెబుతారు. అయితే ఇలాంటి విషయాలు బయటపడితే ఏ కుటుంబానికైనా తీవ్రమైన బాధ కలుగుతుంది. తనను తాను ఒక కుటుంబ పెద్దగా చూపించుకోవడానికి, తన పిల్లలను తన దగ్గర ఉంచుకోవడానికి ఎంతో కృషి చేసిన వ్యక్తిపై ఆ ప్రభావం మరింత ఎక్కువగా ఉండొచ్చు" అని స్టీఫెన్ విట్ చెప్పారు.

ఈసీఐ నేరం ఒప్పుకొన్నా న్యాయం జరిగేనా?



ఓటర్ మహాశయులకు, ముఖ్యంగా ఓటర్ జాబితాల నుంచి పేర్ల తొలగింపు బాధితులకు భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) దీపావళి కానుక నొకదాన్ని ఇచ్చింది. పండుగకు రెండు రోజుల ముందు జారీ చేసిన ఆదేశంలో-- సర్ ప్రక్రియ అమలు ఇంకా అధికారికంగా పూర్తికాని ఏడు రాష్ట్రాలలోని ఓటర్లకు రాయితీలు కల్పించింది. తద్వారా సర్ వ్యతిరేక ఉద్యమకారులు చేస్తున్న విధానపరమైన డిమాండ్లలో చాలావాటిని ఈసీఐ అంగీకరించింది. సమస్యేమిటంటే ఓటర్ జాబితాల నుంచి పేర్ల తొలగింపునకు గురైన ఓటర్లలో కొద్దిమందికి మినహా అందరికీ దీపావళి డిస్కౌంట్ వోచర్ గడువు ముగిసిపోయింది. నిజం చెప్పాలంటే ఈసీఐ ఆదేశం తన నేరాన్ని అంగీకరించడమే. సర్ పేరిట ఓటర్ జాబితాల నుంచి కోట్లాది ఓటర్ల పేర్లను న్యాయవిరుద్ధంగా తొలగించడమే ఆ అపరాధం. ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ల మధ్య విభేదాలు బహిర్గతమవడం దరిమిలా విధానపరమైన అవకతవకల విషయమై ఈసీఐ వైఖరిలో మార్పు చోటుచేసుకున్నది.

ఏడు రాష్ట్రాల-- ఢిల్లీ, మహారాష్ట్ర, హర్యానా, ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్, తెలంగాణ, నాగాలాండ్-- ఎన్నికల ప్రధానాధికారులకు ఈ నెల 6న భారత ఎన్నికల సంఘం రాసిన లేఖ సర్ విషయంలో ఆ రాజ్యాంగ సంస్థ బహిరంగంగా తన నిర్ణయాలను వెనక్కి తీసుకోవడంలో ఒక అత్యంత ముఖ్యమైన ఘట్టం. ఆ ఏడు రాష్ట్రాల ముసాయిదా సర్ ఓటర్ జాబితాల నుంచి పేర్లు తొలగించిన 4.52 కోట్ల మంది ఓటర్లకు అనేక ఉపశమనాలను కల్పించింది. అఖిల భారత స్థాయిలో ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెడ్, డూప్లికేట్' కారణాలతో మొత్తం 13.3 కోట్ల మంది పేర్లను తొలగించడం జరిగింది. ఇప్పుడు ప్రస్తావిత ఏడు రాష్ట్రాలలో ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించేందుకు నిర్దేశించిన గడువును కూడా రద్దు చేశారు. గడువులోగా ఆ ఫారాలను సమర్పించలేకపోయినవారు ఇప్పటికీ వాటిని సమర్పించే వెసులుబాటు ఉన్నది. నివాసం మారినవారు ఫారం--6 సమర్పించడంలో ఉన్న ప్రయాసలకు లోనుకావలిసిన అవసరం లేదు. తమ కొత్త చిరునామా వివరాలను తప్పనిసరిగా తెలియజేయాలి. అలాగే మురికివాడల తొలగింపు వంటి కారణాల వల్ల ఇళ్లు కోల్పోయినవారూ ధ్రువపత్రాల కోసం అధి కారుల చుట్టూ తిరగడం వంటి ప్రయాస పడనవసరం లేదు. బీఎల్ఓలే క్షేత్రస్థాయి పరిశీలన చేసి నివేదికను సమర్పిస్తే వారి పేర్లను కూడా ఓటర్ల జాబితాలో చేర్చేలా ఈసీఐ వీలు కల్పించింది. ఈసీఐ ఆదేశంలో విస్తృత ప్రభావం చూపే రెండు ఉపసంహరణలు అంతర్భూతంగా ఉన్నాయి. ఇప్పటివరకూ ఓటర్ల జాబితాల నుంచి అన్యాయంగా తొలగించిన ఏ ఓటర్ పేరు అయినా తిరిగి జాబితాలోకి రావడానికి ఒకే ఒక మార్గం ఉందని ఈసీఐ పట్టుబడుతూవచ్చింది. తాను 'కొత్త ఓటర్'నని తప్పుగా ప్రకటించి ఫారం--6 నింపి సమర్పించాలి. సదరు ఓటర్‌కు ఒక కొత్త ఓటర్ ఫొటో గుర్తింపుకార్డు నెంబర్‌ను కేటాయిస్తారు. ఈ నెంబర్‌తోనే జాబితాలో అతడి పేరును చేర్చుతారు. సదరు ఓటర్ల దరఖాస్తులను ఓటర్ల నమోదు నిబంధనలలోని రూల్ 21(1) ప్రకారం అధికారులు పరిశీలిస్తారు. పొరపాటున లేదా అజాగ్రత్తగా వదిలివేసిన పేర్లను చక్కదిద్దేందుకు ఈఆర్ఓలు తగుచర్యలు తీసుకుంటారు. మరో మార్పు ఏమిటంటే ఓటర్ జాబితాలలో పేర్లను తిరిగి చేర్చిన వారికి పాత ఓటర్ ఫొటో గుర్తింపుకార్డు నెంబర్‌ను ఇవ్వాలని ఈసీఐ నిర్దేశించింది. ఇది స్వాగతించవలసిన విషయం. ఈ రెండు మార్పులు భారత ఎన్నికల సంఘం వైఖరిలో వచ్చిన మార్పులను స్పష్టం చేస్తున్నాయి.

సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలతో ఈసీఐకి తనపై విమర్శలలో వాస్తవికతను గ్రహించడం అనివార్యమయింది. ఢిల్లీలో సర్ ప్రక్రియ తీరుతెన్నులను ప్రశ్నిస్తూ సమాచార హక్కు కార్యకర్తలు అంజలి భరద్వాజ్, అమృతా జోహ్రి దాఖలు చేసిన పిటిషన్ విచారణ సందర్భంగా 'ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెడ్, డూప్లికేట్' (ఏఎస్‌డీడీ) జాబితాలో ఉన్నవారిని ఫారం 6ను నింపమనడం 'పొరపాటు', 'అసమంజ సత్వం' అవుతుందని సీజేఐ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం వ్యాఖ్యానించింది. 'ఓటర్ జాబితా నుంచి తొలగించిన వ్యక్తులను మళ్లీ ఫారం 6 నింపి కొత్త ఓటర్లుగా దరఖాస్తు చేసుకోవాలని నిర్దేశించడం తప్పుకాదా? ఒక ఓటర్ తన నివాసాన్ని మార్చుకుంటే ఆ కొత్త చిరునామా వివరాలను మాత్రమే తెలియజేసే అవకాశం ఎందుకు ఇవ్వకూడదు? ఎన్యుమరేషన్ ఫారాలను నిర్దేశిత గడువులోగా సమర్పించలేదని ఓటర్ జాబితాల నుంచి తొలగింపునకు గురైన వ్యక్తులు, ఆ తరువాత అదే ఫారాలను సమర్పించే అవకాశం ఎందుకు ఇవ్వకూడదు?' అంటూ ఈసీఐని నిశితంగా ప్రశ్నించింది. సర్ జాబితా నుంచి తొలగించిన ఏఎస్‌డీడీ కేటగిరీ ఓటర్లు ఎన్యుమరేషన్ ఫారం లేదా ఫారం--8 ద్వారా ఓటర్ జాబితాలో తమ పేరు తిరిగి నమోదు చేసుకునేందుకు అనుమతించాలని ఈసీఐని సుప్రీంకోర్టు ఆదేశించింది.

సుప్రీంకోర్టు అభ్యంతరాలు, ఆదేశాలకు ఈసీఐ చురుగ్గా ప్రతిస్పందించలేదు. ఉద్దేశపూర్వకంగానే జాప్యం చేసింది. పైగా ఒక విద్వారమైన వివరణ జారీ చేసింది. సర్ ముసాయిదా జాబితాలో పేరు గల్లంతైనవారు ఫారం--6ను సమర్పించడం ద్వారా తిరిగి ఓటరుగా నమోదు చేసుకోవచ్చని ఈసీఐ స్పష్టం చేసింది. ప్రస్తుతం సాగుతున్న సర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల ముసాయిదా జాబితాలో పేరు గల్లంతైనవారు ఫారం--6తో పాటు మొదటిసారి ఓటరుగా నమోదు చేసుకుంటున్నామన్న ధ్రువీకరణ కూడా ఇవ్వాల్సి ఉంటుంది. 'పాత ఓటర్లు ఫారం--6 సమర్పించినట్టయితే వారిపై ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 31 కింద చర్యలు తీసుకోవడం ఉండదు. కేవలం చట్టవిరుద్ధంగా, తప్పుడు ధ్రువీకరణలు ఇచ్చినవారే చర్యలు ఎదుర్కోవలసివస్తుంది' అని కూడా ఈసీఐ తన వివరణలో స్పష్టంగా పేర్కొంది. మరింత స్పష్టంగా చెప్పాలంటే, మీరు తప్పుడు ధ్రువీకరణలు ఇస్తున్నారన్న వాస్తవం మాకు తెలుసు. అయినప్పటికీ మిమ్ములను నిబంధనల ప్రకారం శిక్షించం అని ఈసీఐ అభయమిచ్చింది!

ఈసీఐ వైఖరిలో మార్పు సర్ వ్యతిరేక ఉద్యమానికి ఒక నైతిక విజయమే. భారత ఎన్నికల సంఘం పాత తరహాలో ప్రతి ఓటరునూ కలుపుకు వెళ్లే సానుకూల వైఖరితో మాట్లాడుతోంది. ఏమైతేనేం, సర్ లోపభూయిష్ఠంగా ఉన్నదన్న వాస్తవాన్ని ఈసీఐ గుర్తించింది, అంగీకరించింది. అయితే సర్ ప్రక్రియ అమలు ఇప్పటికే పూర్తయిన రాష్ట్రాల్లోని ఓటర్లకు ఈ కొత్త విధానాలను ఉపయోగించుకునేందుకు ఎందుకు అవకాశమివ్వడం లేదు? అన్నది జవాబు లేని ప్రశ్న. ఢిల్లీలో కంటే బెంగళూరులోనే ఎక్కువ మంది ఓటర్ల పేర్లను ఓటర్ జాబితాల నుంచి తొలగించారు. ఈసీఐ సరికొత్తగా కల్పించిన ఉపశమనాల నుంచి బెంగళూరు ఓటర్లు ఎందుకు లబ్ధి పొందడం లేదు? అసలు సర్ జాబితాల నుంచి పెద్ద ఎత్తున తొలగింపులు జరిగిన ఓటర్ జాబితాల ప్రాతిపదికన అసెంబ్లీ ఎన్నికలు పూర్తయిన బిహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల మాటేమిటి? ఆ రాష్ట్రాలలో సర్ వాస్తవంగా పూర్తయింది. మరి ఆ రాష్ట్రాలలో ఇప్పటికే ఫారం--6ను సమర్పించిన వారికి ఏమి జరిగింది? వారికి వారి పాత ఎపిక్ కార్డు నెంబర్‌ను కేటాయిస్తారా? అసలు ప్రశ్న ఏమిటంటే-- ఆ రెండు రాష్ట్రాలు, ఇతర రాష్ట్రాలలో పెద్ద ఎత్తున సంభవించిన ఓట్ల తొలగింపును సరిదిద్దేందుకు ఈసీఐ ప్రత్యేక చొరవ తీసుకుంటుందా? లేక ఈ కొత్త ఆదేశాలను కాగితాలకే పరిమితం చేసి, కేవలం కొద్దిమంది ఓటర్లు మాత్రమే తిరిగి జాబితాలోకి వచ్చారని సుప్రీంకోర్టులో ఒక నివేదిక దాఖలు చేస్తుందా?

సర్ ప్రక్రియ అమలు విధానాలలో పెనుమార్పులు చోటుచేసుకున్నాయి, సందేహం లేదు. అయితే సర్ నిర్మాణాత్మక లక్షణాలు యథాతథంగా ఉన్నాయి. ఇవి సార్వత్రిక వయోజన ఓటుహక్కు అనే ప్రజాస్వామిక సూత్రానికి వ్యతిరేకమైనవి. సవరించిన నిబంధనలు సైతం తమ పేరు ఓటర్ జాబితాలలో ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యతను ఓటర్ పైనే మోపాయి. ఇది ప్రజాస్వామ్య సూత్రాలకే విరుద్ధం కాదా? పైగా తాము ఈ దేశ పౌరులమని నిరూపించుకోవల్సిన బాధ్యత కూడా ఓటర్లదేనని ఆ నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. సవరించిన నిబంధనలు, కల్పించిన ఉపశమనాలు ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి వచ్చినప్పటికీ, సర్ అప్రజాస్వామిక ధోరణిలో మార్పు ఉండబోదనడంలో కూడా సందేహం లేదు. ఈసీఐ తాత్కాలికంగా వెనక్కి తగ్గినప్పటికీ ఓటర్ల హక్కులను కాలరాస్తున్న లోపభూయిష్ఠ సర్‌ను పూర్తిగా రద్దు చేసేంతవరకు వీధుల్లో ప్రజల ప్రజాస్వామిక పోరాటాలు అనివార్యమవుతాయి. చెప్పవచ్చినదేమిటంటే, ఈసీఐ తన తప్పు ఒప్పుకున్నదిగానీ ఓటర్లకు సంపూర్ణ న్యాయం జరగలేదు. ఓటర్లకు కొత్తగా కల్పించిన ఉపశమనాలు నేరాన్ని అంగీకరించడం మినహా మరేమీ కావు. ఓట్ల తొలగింపు అన్యాయాన్ని అవి పూర్తిగా తొలగించలేవు. ఎందుకంటే సర్ స్వాభావికంగా న్యాయవిరుద్ధమైనది. దానిని పూర్తిగా రద్దు చేసి సరికొత్తగా ప్రారంభించాలి. ఇది మాత్రమే మన ప్రజాస్వామ్య పురోగతికి దోహదం చేస్తుంది.

న్యూఢిల్లీలో ఆర్టిఫిషియల్ రెయిన్

న్యూఢిల్లీ : దేశ రాజధాని దిల్లీలో పెరుగుతున్న వాయు కాలుష్యాన్ని అరికట్టేందుకు ఐఐటీ కాన్పూర్? కీలక నిర్ణయం తీసుకుంది. దిల్లీలో మరోసారి కృత్రిమ వర్షం (క్లౌడ్ సీడింగ్) సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేస్తున్నట్లు వెల్లడించింది. ప్రస్తుత వాతావరణంలో మేఘాలు ఏర్పడటానికి, వర్షం కురవడానికి సరిపడా తేమ ఉందో లేదో అంచనా వేసేందుకు ఈ పరిశీలన జరుగుతోందని ఐఐటీ వర్గాలు తెలిపాయి. అనుకూలమైన తేమ పరిస్థితులను సంస్థ నిర్ధరించుకున్న తర్వాతే ఈ ఆపరేషన్‌పై తుది నిర్ణయం తీసుకుంటారని చెప్పాయి. ఈ ఆపరేషన్ కోసం విమానం సిద్ధంగా ఉందని, అనుమతులు రాగానే ఇది దిల్లీ నుంచే టేకాఫ్ అవుతుందని అధికారులు వెల్లడించారు.దీపావళి వేడుకల అనంతరం దిల్లీలో వాయు కాలుష్యం తీవ్రస్థాయికి చేరుకుంది. ఉష్ణోగ్రతలు పడిపోవడం, దట్టమైన పొగమంచు కమ్మేయడంతో కాలుష్య తీవ్రత మరింత పెరిగింది. రాష్ట్రవ్యాప్తంగా వాటర్ స్ప్రింక్లర్లను ఉపయోగించి, సూక్ష్మ కణాల ప్రభావాన్ని తగ్గించడానికి దిల్లీ ప్రభుత్వం కాలుష్య నియంత్రణ చర్యలు తీసుకుంటోంది. బుధవారం ఉదయం 7 గంటలకు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (రికార్డు చేసిన గణాంకాల ప్రకారం దిల్లీలో సగటు ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 299 పూర్? కేటగిరీగా నమోదైంది.సగటు మెరుగ్గా కనిపిస్తున్నప్పటికీ, దిల్లీలోని పలు కీలక ప్రాంతాల్లో గాలి నాణ్యత 'అత్యంత అధ్వాన్నం' కేటగిరీలోనే కొనసాగుతోంది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ డేటా ప్రకారం, ఛావ్లాలో అత్యధికంగా 396 ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ నమోదైంది. ఆ తర్వాతి స్థానాల్లో చాందినీ చౌక్ (379), (375), దిల్లీ (375), నార్త్ క్యాంపస్ (374), (367), బురారీ క్రాసింగ్ (362), పూసా (359), నరేలా (352), జాఫర్‌పూర్ (351), ద్వారక (350), మథుర రోడ్ (348), పంజాబీ బాగ్ (341), (339), అయా నగర్ (337), తల్కటోరా గార్డెన్ (331), వివేక్ విహార్ (326), సిరిఫోర్ట్ (321), వజీర్‌పూర్ (321), జహంగీర్‌పురి (320), బురారీ (315), బదర్‌పూర్ (312), ముండ్కా (305), ఆనంద్ విహార్ (304), బావానా (304) ఆర్.కె. పురం (300) ఉన్నాయి.రాజధానిలోని మరికొన్ని ప్రాంతాల్లో గాలి నాణ్యత 'పేలవమైన' విభాగంలోనే కొనసాగింది. రోహిణిలో 298, అశోక్ విహార్‌లో 298, ద్వారక-సెక్టార్ 8లో 295, జరోడా కలాన్‌లో 289, ఇగ్నో మైదాన్ గర్హిలో 287, ఎఐఎ విమానాశ్రయం (ఐ3) వద్ద 282, అలీపూర్‌లో 279, ఉత్తమ్ నగర్‌లో 259 నమోదయ్యాయి. ఈ విభాగంలో లోధి రోడ్ వద్ద అత్యల్పంగా 203 నమోదైంది.ముందుగా శాస్త్రవేత్తలు కృత్రిమ వర్షానికి అనువైన మేఘాలను గుర్తిస్తారు. అందులో సరిపడా తేమ ఉంటుంది. కానీ, వర్షాలు కురిసేందుకు అనువైన పరిస్థితులు ఉండవు. అలాంటి సందర్భంలోనే సిల్వర్ అయోడైడ్, పొటాషియం అయోడైడ్ లాంటి రసాయన ఉత్ప్రేరకాలను మేఘాలపై చల్లి క్లౌడ్ సీడింగ్ ప్రక్రియను చేపడతారు. ఇవి మేఘాల్లోని తేమను కరిగించి, వర్షపు బిందువుల రూపంలో కింద పడేందుకు సహకరిస్తాయి. ఇందుకు కొన్ని సార్లు పొడి మంచును కూడా వినియోగిస్తారు. దీనివల్ల మేఘాలు చల్లబడి వర్షం కురిసేందుకు వీలుంటుంది.

ఎమ్మెల్యేలపై కాంగ్రెస్ హైకమాండ్ సీక్రెట్ సర్వే

న్యూఢిల్లీ : 2023 డిసెంబర్‌లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ 2026 డిసెంబర్ నాటికి ప్రజా పాలనకు మూడేళ్లు పూర్తి అవుతుంది. దీంతో ప్రభుత్వ పనితీరు, ప్రజాప్రతినిధుల వ్యవహారశైలి, పార్టీ క్షేత్రస్థాయి పరిస్థితులపై కాంగ్రెస్ నాయకత్వం దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ పథకాల అమలుతోపాటు ప్రజల్లో పార్టీకి ఉన్న ఆదరణ, స్థానికంగా ఎదురవుతున్న సమస్యలు, ఎమ్మెల్యేల పనితీరు వంటి అంశాలను అంచనా వేయడంలో భాగంగా సర్వే చేయనున్నట్లు తెలుస్తోంది. "కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రులు, ప్రజాప్రతినిధుల పనితీరు ఎలా ఉంది? కాంగ్రెస్? పాలనపై ప్రజాభిప్రాయం ఎలా ఉంది? పరిష్కారం కాని సమస్యలు ఏమైనా ఉన్నాయా? ఒకవేళ ఉంటే వాటిని ఎందుకు పరిష్కారం చేయలేకపోతున్నారు" అనే తదితర అంశాలపైన వివరాలు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ సర్వేకు సంబంధించిన వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతున్నట్లు పార్టీకి చెందిన ఓ నాయకుడు తెలిపారు.క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ నిర్వహిస్తున్న సర్వేలో ఎమ్మెల్యేల పనితీరుపై ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల్లో విజయం తర్వాత ఎమ్మెల్యేలు ప్రజలకు ఎంతవరకు అందుబాటులో ఉంటున్నారు? నియోజకవర్గాల్లో సమస్యల పరిష్కారానికి ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారు? అభివృద్ధి పనుల పురోగతి ఎలా ఉంది? అనే అంశాలపై ప్రజల అభిప్రాయాన్ని తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. హామీల అమలు, ప్రజలకు అందుబాటులో ఉండే తీరు, అధికారులతో సమన్వయం, స్థానిక సమస్యలపై స్పందన ఆధారంగా ఎమ్మెల్యేల పనితీరును అంచనా వేయనున్నట్లు తెలుస్తోంది.

"ప్రజల్లో ఎన్నికలకు ముందు ఆయా నాయకులపై ఉన్న ఆదరణకు, ఇప్పుడు ఉన్న అభిప్రాయానికి మధ్య తేడా ఎంత? ఏ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలపై అసంతృప్తి ఉంది? ఎక్కడ సంతృప్తి ఉంది?" అనే అంశాలపై దృష్టి సారించనున్నట్లు తెలుస్తోంది. "ప్రజలకు ఎమ్మెల్యేలు సమయం కేటాయిస్తున్నారా? అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తున్నారా?" అనే అంశాల్లో వారి పనితీరును అంచనా వేయడంలో ప్రాతిపదికగా తీసుకోనున్నట్లు సమాచారం.కాంగ్రెస్‌లో అంతర్గత సమస్వయం కూడా మరో కీలక అంశంగా కనిపిస్తోంది. అధికారంలోకి వచ్చిన తర్వాత కొందరు ప్రజాప్రతినిధుల వ్యవహారశైలిలో మార్పులు వచ్చాయనే అభిప్రాయం పార్టీ వర్గాల్లో ఉన్నాయి? సొంత పార్టీ నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు లభిస్తోందా? లేక బయట పార్టీల నుంచి వచ్చిన నేతలకు ప్రాధాన్యం ఇస్తున్నారా? అనే అంశాలపై సమాచారం సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ అభ్యర్థుల విజయం కోసం పనిచేసిన స్థానిక నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యేలు ఎలా వ్యవహరిస్తున్నారు? స్థానిక నాయకుల మధ్య సమన్వయం ఉందా? ఎక్కడైనా వర్గ విభేదాలు పార్టీ బలోపేతానికి అడ్డంకిగా మారుతున్నాయా? అనే అంశాలను పరిశీలించే అవకాశం ఉంది.రాష్ట్రంలోని నియోజకవర్గాల వారీగా క్షేత్రస్థాయి పరిస్థితులను అంచనా వేసి, నవంబర్ నెలాఖరుకు సమగ్ర నివేదిక సిద్ధం చేయాలనే లక్ష్యంతో సునీల్ కనుగోలు బృందం పనిచేస్తున్నట్లు సమాచారం. అయితే ఈ గడువుపై అధికారికంగా స్పష్టత లేదు. డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్ల పాలన పూర్తి చేసుకోనున్నందున ఈ నివ

అగ్నిప్రమాద బాధితులకు న్యాయం చేయాలి

- టిఆర్పి జిల్లా అధ్యక్షుడు రవి

భూపాలపల్లి నవంబర్ 12 (మీవార్త)

జిల్లా కేంద్రంలోని గణేష్ చౌక్ రోడ్డుపై ఉన్న ఫుట్‌పాత్ దుకాణాలు ఇటీవల ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదానికి గురై ఐదు షాపులు పూర్తిగా అగ్నికి ఆహుతి కావడం తీవ్ర విచారకరమని తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ అన్నారు.

గురువారం రోజున ప్రమాద స్థలాన్ని సందర్శించిన రవి పటేల్ బాధిత దుకాణ యజమానులను కలిసి జరిగిన నష్టాన్ని, వారి కుటుంబాల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సుమారు రూ. 12 లక్షల విలువైన సరుకులు, సామాగ్రి అగ్నిప్రమాదంలో పూర్తిగా కాలిపోయాయని బాధితులు ఆయనకు వివరించారు. అనంతరం అక్కడి నుంచే భూపాలపల్లి తహసీల్దార్ (ఎమ్మార్వో)తో ఫోన్‌లో మాట్లాడి, జాతీయ విపత్తు సహాయ నిబంధనల ప్రకారం అర్హులైన బాధితులకు తక్షణ ఆర్థిక సహాయం అందించాలని కోరారు. అయితే విపత్తు నిధులు అందుబాటులో లేనందున ప్రస్తుతం సహాయం అందించలేని పరిస్థితి ఉందని ఎమ్మార్వో తెలిపినట్లు రవి పటేల్ పేర్కొన్నారు.

ప్రజలు ఆపదలో ఉంటే ఆదుకోవడానికి ప్రభుత్వానికి నిధులు లేకపోవడం సిగ్గుచేటు. ప్రజల సంక్షేమం కంటే అనవసర ఖర్చులకే ప్రాధాన్యత ఇస్తున్నారా? పేద వ్యాపారుల జీవితాలు ప్రభుత్వానికి కనిపించడం లేదా? అని రవి పటేల్ ప్రభుత్వ తీరుపై తీవ్రంగా మండిపడ్డారు.

జిల్లా కలెక్టర్ వెంటనే ప్రత్యేక నిధులు కేటాయించి ఐదుగురు బాధిత కుటుంబాలను ఆదుకోవాలని, స్థానిక ఎమ్మెల్యే ఒక్కో దుకాణానికి రూ. లక్ష చొప్పున తక్షణ ఆర్థిక సహాయం అందించాలని రవి పటేల్ డిమాండ్ చేశారు.





దుకాణాల స్థలాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

గతంలో రోడ్డు విస్తరణ కారణంగా ఈ వ్యాపారులు తమ దుకాణాలను కోల్పోయారని, అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో వారికి ప్రత్యామ్నాయ స్థలం, దుకాణాల నిర్మాణానికి సహాయం చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని రవి పటేల్ గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా ఈ సమస్యకు పరిష్కారం చూపకపోవడం బాధాకరమన్నారు.

అటవీ శాఖ పరిధిలో ఉన్న స్థలానికి సంబంధించిన సమస్యను జిల్లా కలెక్టర్, ఫారెస్ట్ అధికారులు సమన్వయంతో పరిష్కరించి, చట్టపరమైన నిబంధనలు మరియు కోర్టు పరిధిలోని అంశాలను పరిగణనలోకి తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దుకాణాలు నిర్మించుకునేందుకు అవసరమైన స్థలాన్ని గుర్తించి, షెడ్లు ఏర్పాటు చేసుకునేలా తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు.

బాధితుల విజ్ఞప్తి మేరకు భూపాలపల్లి డీఎఫ్ఓకు ఫోన్ చేసి, స్థలానికి సంబంధించిన సమస్యలు, కోర్టు వ్యవహారాల్లో దుకాణ యజమానులకు చట్టపరమైన పరిష్కారం లభించేలా సహకరించాలని రవి పటేల్ కోరారు.

పేద వ్యాపారుల హక్కులను కాలరాస్తే చూస్తూ ఊరుకునేది లేదు. బాధితులకు న్యాయం జరిగే వరకు, వారికి రావాల్సిన స్థల సమస్య పరిష్కారమై దుకాణాలు నిర్మించుకునే వరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ వారి పక్షాన నిలబడి పోరాటం చేస్తుంది. అధికారులు స్పందించకపోతే బాధితులతో కలిసి ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు చేపడతామని రవి పటేల్ హెచ్చరించారు. ఎన్నికల సమయంలో ప్రజల ఓట్ల కోసం హామీలు ఇచ్చే రాజకీయ నాయకులు, ప్రజలకు కష్టం వచ్చినప్పుడు ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, పేదలు ఎక్కడ ఆపదలో ఉన్నా వారికి అండగా నిలబడటమే తెలంగాణ రాజ్యాధికార పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు.

గణేష్ చౌక్ దుకాణాల బాధితులకు న్యాయం జరిగే వరకు ఈ పోరాటం ఆగదని, జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, అటవీ శాఖ అధికారులు ఇకనైనా బాధ్యతగా స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని రవి పటేల్ డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో టిఆర్పి పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు సామల శ్రీలత, జిల్లా ఉపాధ్యక్షుడు ఇనుగాల ప్రణయ్ రాజ్, అధికార ప్రతినిధి మడే సంతోష్, జినుకల శ్రీను, అశోక్, చంద్రశేఖర్, లక్ష్మణ్, ప్రసాద్, రామ్ చరణ్, బాధిత దుకాణ యజమానులు, స్థానికులు పాల్గొన్నారు.

1.95 కోట్ల రూపాయలతో తోటకూర వజ్రేష్ యాదవ్ చేతుల మీదుగా చంద్రపురి, జవహర్ నగర్ డివిజన్ లో జజ రోడ్ల పనులకు శ్రీకారం



- అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు .
- డబ్బులు అడిగితే చట్టపరమైన చర్యలు తప్పవు .
- వజ్రేష్ యాదవ్ హెచ్చరిక.

జవహర్ నగర్, నవంబర్ 12:(వార్త ప్రతినిధి)

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్‌లో అభివృద్ధి పనులకు మరోసారి వేగం పుంజుకుంది. కీసర సర్కిల్ పరిధిలోని చంద్రపురి కాలనీ 2వ డివిజన్ లో 1.30 కోట్ల రూపాయలు మరియు జవహర్ నగర్ 3వ డివిజన్ పరిధిలో 65 లక్షలు రూపాయలతో జజ రోడ్డు పనులకు మేడ్చల్–మల్కాజిగిరి ఇజజ అధ్యక్షులు లితోటకూర తోటకూర వజ్రేష్ యాదవ్ బుధవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తోటకూర వజ్రేష్ యాదవ్ స్థానిక కాలనీ వాసులు, కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. వర్షాకాలంలో బురదమయంగా మారి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ఇప్పుడు జజ రోడ్లు మంజూరు కావడం పట్ల కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.



పార్టీ ఆఫీసులో మీడియాతో మాట్లాడిన వజ్రేష్ యాదవ్ - కీలక వ్యాఖ్యలు:

1. ఇందిరమ్మ ఇళ్లపై స్పష్టత:

"రాష్ట్రంలోని ప్రతి ఒక్క పేద, అర్హులైన, ఇల్లు లేని కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ఇది సీఎం రేవంత్ రెడ్డి ప్రధాన లక్ష్యం అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుంది. క్యూ లైన్లలో, సిఫార్సులతో పని లేదు" అని తెలిపారు.

2. దళారులపై హెచ్చరిక:

"ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఎవరైనా, అది అధికార పార్టీ వాళ్లు కానీ, ఇతర పార్టీ వాళ్లు కానీ, మధ్యవర్తులు కానీ – ఇల్లు ఇప్పిస్తామని డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే నా దృష్టికి తీసుకురండి. నా ఫోన్ నెంబర్ ప్రజలందరికీ అందుబాటులో ఉంటుంది. అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాము. పేదలను మోసం చేస్తే సహించేది లేదు" అని గట్టిగా హెచ్చరించారు.

3. డంపింగ్ యార్డ్ సమస్యపై:

జవహర్ నగర్ ప్రజలను ఏళ్ల తరబడి వేధిస్తున్న డంపింగ్ యార్డ్ సమస్యపై కూడా స్పందించారు. "డంపింగ్ యార్డ్ సమస్య నాకు తెలుసు. దీనిపై ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాము. త్వరలోనే దీనికి శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు తీసుకుంటాము. ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడనివ్వము" అని హామీ ఇచ్చారు.

మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మిగిలిన అన్ని డివిజన్లలో కూడా విడతల వారీగా అభివృద్ధి పనులు చేపడతామని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, మాజీ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ డివిజన్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, కోటేష్ గౌడ్ , జిల్లా అధ్యక్షుడు గడ్డం శీను, మాజీ కార్పొరేటర్లు బల్లి శ్రీనివాస్, మనోధర్ రెడ్డి, రాజ్ కుమార్, సాయి కుమార్, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు శంకర్ గౌడ్, సదానంద్, నాయకం భాస్కర్, మాట్ల వినయ్ కుమార్, మాట్ల శీను, రామకృష్ణ, కిరణ్, మీట్టు, గజ్వేల్ శంకర్, వీర్ల భుజంగం, దయాకర్ చారి, అనంతలక్ష్మి కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గోఖలే నగర్ డ్రైనేజీ సమస్యలపై వాటర్ వర్క్స్ ఏఈ రవీందర్‌తో కలిసి కాలనీలో పర్యటించిన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్





- సమస్య తీవ్రతను ఉప్పల్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన శ్రీకాంత్ యాదవ్

రామంతపూర్, నవంబర్ 12 (మన మీ వార్త):

రామంతపూర్ డివిజన్ పరిధిలోని గోఖలే నగర్, మహేష్ బ్యాంక్ లేన్‌లో నెలకొన్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు కాంగ్రెస్ నాయకులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితిని పరిశీలించారు. కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారడంతో మురుగునీటి సమస్య తీవ్రరూపం దాల్చిందని, దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాలనీవాసులు నాయకుల దృష్టికి తీసుకువచ్చారు.

కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్ వాటర్ వర్క్స్ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) రవీందర్‌తో కలిసి గోఖలే నగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా డ్రైనేజీ వ్యవస్థ పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. మురుగునీటి సమస్య కారణంగా ప్రజలు పడుతున్న అవస్థలను అధికారులకు వివరించి, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.కాలనీలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ఈ విషయాన్ని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు వల్లపు శ్రీకాంత్ యాదవ్ తెలిపారు. ఆయన చొరవతో సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు.ఈ పర్యటనలో కాలనీవాసులు జంగా రెడ్డి, వెంకటేష్, మధుకర్ రావు, శ్రీనివాస్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, వినీత్, విజయేందర్, బాలాజీ, అంజయ్య, చారి, శ్రీనివాస్, సుబ్రహ్మణ్యం, హరిలాల్, లక్ష్మి, రాజేశ్వరి, బాలు, పురుషోత్తం రావుతో పాటు కాంగ్రెస్ నాయకులు బుల్లెట్ అశోక్, శంకర్, సంతు, చింటూ, సాయి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మహిళా మోర్చా జిల్లా కార్యదర్శిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపిన తాళ్ల మంగ గౌడ్

- తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు
- మహిళా సాధికారత, పార్టీ బలోపేతానికి అంకితభావంతో కృషి చేస్తా

రామంతాపూర్, నవంబర్ 12 (మన మీ వార్త):



మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా బీజేపీ మహిళా మోర్చా జిల్లా కార్యదర్శిగా తనకు బాధ్యతలు అప్పగించినందుకు తాళ్ల మంగ గౌడ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఈ గొప్ప అవకాశాన్ని కల్పించిన ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, ప్రజానాయకుడు ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.అదేవిధంగా జిల్లా బీజేపీ అధ్యక్షుడు గిరి వర్ధన్ రెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ధనలక్ష్మికి కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో, క్రమశిక్షణతో, అంకితభావంతో నిర్వహిస్తానని ఆమె పేర్కొన్నారు.నాయకులు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మహిళా మోర్చా బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. మహిళా సాధికారతే ప్రధాన లక్ష్యంగా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, బీజేపీ అభివృద్ధికి తన శక్తి మేరకు కృషి చేస్తానని తాళ్ల మంగ గౌడ్ స్పష్టం చేశారు.

బాలాజీ నగర్ కాలనీ సమస్యలపై క్షేత్రస్థాయిలో పర్యటించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ రఫీక్

- వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి సమస్యల పరిశీలన
- సమస్యలను ఉప్పల్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామని హామీ



రామంతపూర్, నవంబర్ 12 (మన మీ వార్త):

రామంతపూర్ డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్ కాలనీలో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ రఫీక్ క్షేత్రస్థాయిలో పర్యటించారు. కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు గురువారం వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి ఆయన కాలనీలో పర్యటించి స్థానిక సమస్యలను పరిశీలించారు.

ఈ సందర్భంగా కాలనీవాసులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలు వివరించిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని మహమ్మద్ రఫీక్ హామీ ఇచ్చారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ కాలనీకి చెందిన శివశంకర్, మహమ్మద్ అలీమ్, గంగపుత్ర భాస్కర్, నార్ల అశోక్, రాజ్ కుమార్, ఎం.డి. షటిల్, చోటు భాయ్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



చిట్యాల నవంబర్ 12 మీ వార్త

చిట్యాల మండల నవాబుపేట గ్రామానికి చెందిన సుంచు లలిత--సురేష్ దంపతుల కుమార్తె హాసిని నూతన వస్త్రాలు, ఫల పుష్పాలంకరణ వేడుకకు గురువారం రోజున భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హాజరై చిన్నారి హాసినిని ఆశీర్వదించి, ఆమె ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఎదగాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అల్లం రవీందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ బాబు, పీఏసీఎస్ చైర్మన్ క్రాంతి కుమార్ రెడ్డి, మండల యువజన అధ్యక్షులు తౌటం నవీన్, సీనియర్ నాయకులు సాద మల్లయ్య, మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సాద రాజు, నరేష్ , కార్యకర్తలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సాయినగర్ కాలనీలో భూగర్భ డ్రైనేజీ పనుల పరిశీలన

- రూ.9 లక్షల వ్యయంతో చేపడుతున్న పనులను పర్యవేక్షించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్

నాచారం, నవంబర్ 12 (మన మీ వార్త):



ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని సాయినగర్ కాలనీలో రూ.9 లక్షల వ్యయంతో చేపడుతున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ గురువారం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.కాలనీ అధ్యక్షులు రావూఫ్ డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తిచేయడానికి అదనంగా మరో 20 పైపులు అవసరమని సాయిజెన్ శేఖర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆయన వెంటనే స్పందించి జలమండలి మేనేజర్ రోహిత్‌తో ఫోన్‌లో మాట్లాడారు. డ్రైనేజీ పనుల పూర్తికి అవసరమైన అదనపు 20 పైపులను వెంటనే సమకూర్చాలని కోరారు. కాలనీలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.

కాలనీవాసులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రావూఫ్, కాలనీవాసులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ షాప్ ప్రారంభించిన వెంకటేష్ నవీన్

చిట్యాల నవంబర్ 12 (మీవార్త)



చిట్యాల మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన హలో మొబైల్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి మండల అధ్యక్షులు మరియు చిట్యాల గ్రామ ఉపసర్పంచి బుర్ర వెంకటేష్ గౌడ్. బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు, చిట్యాల గ్రామ వార్డు సభ్యులు తౌటం నవీన్, హాజరై నూతన షాప్‌ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా షాప్ యజమాని మొహమ్మద్ షారుఖ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన వ్యాపారం దినదినాభివృద్ధి చెందుతూ మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మైదం శ్రీకాంత్, ఎండీ షఫీ, ఎండీ రాజు, మహ్మద్ ఆకుల రవి, గ్రామస్తులు, శ్రేయోభిలాషులు పాల్గొన్ని షాప్ యజమానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

నేషనల్ చిల్డ్రన్స్ సైన్స్ కాంగ్రెస్‌లో శాస్త్ర స్కూల్ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు ప్రదానం



మీ వార్త నవంబర్ 12 సూర్యపేట జిల్లా ప్రతినిధి

శాస్త్ర స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో National Childrenμs Science Congress లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు.

ఈ సందర్భంగా విద్యార్థుల శాస్త్రీయ ఆలోచనా విధానం, సృజనాత్మకత, పరిశోధనా ఆసక్తిని పాఠశాల యాజమాన్యం అభినందించింది. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో శాస్త్ర గ్రూప్ చైర్మన్ మైనం చంద్రశేఖర్ గారు, డైరెక్టర్లు శ్రీమతి కరుణారావు గారు, శ్రీమతి సునీత గారు, ప్రిన్సిపాల్ షేక్ జహంగీర్ పాషా గారు, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహం... శాస్త్రీయ ఆలోచనలకు శాస్త్ర స్కూల్ ప్రోత్సాహం!

వాటర్ ఫిల్టర్ ప్లాంట్ ని ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్

బీరప్ప గడ్డ, నవంబర్ 12 (మన మీ వార్త):





బీరప్ప గడ్డ డివిజన్లోని బ్యాంక్ కాలనీలో ఏర్పాటు చేసిన జీవన్ స్ప్రింగ్స్ వాటర్ ఫిల్టర్ ని జిహెచ్ఎంసి మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి లాంచనంగా ప్రారంభించారు.

బ్యాంక్ కాలనీ అధ్యక్షులు ఎండీ గఫూర్ కుమారుడు ఎండీ మన్నన్ ఏర్పాటు చేసుకున్న వాటర్ ఫిల్టర్ ని అనంతరం జిహెచ్ఎంసి మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగులపై ఆధారపడకుండా స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకోవడం నిజంగా కూడా చాలా సంతోషదాయకమని మన్నన్ నీ అభినందిస్తూ ఏర్పాటు చేసుకున్న వాటర్ ఫిల్టర్ ఉపాధి ద్వారా మంచి పేరు తెచ్చుకొని భవిష్యత్తులో అంచలంచలుగా ఎదగాలని అన్నారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముద్దం శ్రీనివాస్ యాదవ్, రోహిత్ బెస్త, శ్యామ్, ఆజాద్, బాలు బ్యాంక్ కాలనీ శేఖర్, రమేష్, కాలనీ సభ్యులు మొదలగువారు పాల్గొన్నారు.

శ్రీనగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కసరత్తు

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ నాయకులు మేడల మల్లికార్జున గౌడ్ అధికారులతో పరిశీలన అంచనాల తయారీ

నాచారం, నవంబర్ 12 (మన మీ వార్త):





నాచారం డివిజన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు ప్రారంభమయ్యాయి. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకుడు మేడల మల్లికార్జున గౌడ్ గురువారం కాలనీలోని ప్రతిపాదిత స్థలాన్ని సందర్శించి పరిశీలించారు.

ఇదే అంశాన్ని ఇటీవల నిర్వహించిన మున్సిపల్ సమీక్ష సమావేశంలో మల్లికార్జున గౌడ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, శ్రీనగర్ కాలనీ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ నేపథ్యంలో సుమారు 80 నుంచి 100 గజాల స్థలంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అవసరమైన అంచనాలను సిద్ధం చేయాలని అధికారులను కోరగా, వారు స్థలాన్ని పరిశీలించి ఎస్టిమేషన్ తయారీ ప్రక్రియ చేపట్టారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తయితే కాలనీ ప్రజలకు సమావేశాలు, శుభకార్యాలు, ఇతర సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తోట రమేష్, నర్సింగరావు, వెంకటేష్, బాలకృష్ణ, అనిల్, పూర్ణచందర్, అశోక్, అమర్‌నాథ్, నవీన్, బీఆర్ఎస్ నాయకులు గుండు రానేష్, దేవులపల్లి యాదగిరి, హరిప్రసాద్, గొల్లూరి ప్రభాకర్, గజ్వేల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ డివిజన్ అభివృద్ధి పనులకు రూ.43 లక్షల నిధులు మంజూరు

- సీనియర్ సిటిజన్స్ భవనానికి రూ.17 లక్షలు, ముదిరాజ్ సంఘం భవనానికి రూ.26 లక్షలు

ఉప్పల్, నవంబర్ 12 (మన మీ వార్త):





ఉప్పల్ నియోజకవర్గంలోని కాలనీల సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఉప్పల్ డివిజన్ పరిధిలో వివిధ అభివృద్ధి పనుల కోసం మొత్తం రూ.43 లక్షల నిధులను మంజూరు చేయించినట్లు వెల్లడించారు.

ఇందులో ఉప్పల్ సీనియర్ సిటిజన్స్ భవనంలో మిగిలిపోయిన అదనపు పనులను పూర్తి చేసేందుకు రూ.17 లక్షలు, ఉప్పల్ ముదిరాజ్ సంఘం భవనంలో ఫ్లోరింగ్, లిఫ్ట్ పనుల నిర్వహణ కోసం రూ.26 లక్షలు కేటాయించారు. ఈ నిధులతో ఆయా భవనాల్లో అవసరమైన అభివృద్ధి పనులు పూర్తికానున్నాయి. ప్రతి కాలనీ అభివృద్ధి చెందాలని, ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలనే లక్ష్యంతో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఉప్పల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఈగ అంజయ్య ముదిరాజ్‌తో పాటు మహంకాళి కృష్ణ ముదిరాజ్, ఈగ ఈశ్వరయ్య ముదిరాజ్, ఈగ లక్ష్మణ్ ముదిరాజ్, పిట్టల సాయిలు ముదిరాజ్, రాపాక నర్సింగ్ ముదిరాజ్, కంచెమీది రవీందర్ ముదిరాజ్, గంగాదేవి కరుణాకర్ ముదిరాజ్, ఈగ బాబు ముదిరాజ్, కంచెమీది శీను ముదిరాజ్, మహంకాళి రాజు ముదిరాజ్, తలారి జహంగీర్ ముదిరాజ్, తలారి వినయ్ ముదిరాజ్, రంగుల శేఖర్ ముదిరాజ్, తలారి నవీన్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.అలాగే ఉప్పల్ సీనియర్ సిటిజన్స్ తరఫున వెంకటయ్య గౌడ్, మేకల రామ్ రెడ్డి, శామీర్‌పేట యాదిరెడ్డి, సల్లా మల్లారెడ్డి, లింగారెడ్డి, మనోహర్, పాపిరెడ్డి, ఎం. కృష్ణయ్య, ఎస్. నరసింహారెడ్డి, కే. ఎల్లయ్య, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామంతాపూర్ పెద్ద చెరువు నిర్వాసితులకు డబుల్ బెడ్‌రూం ఇళ్ల పట్టాల పంపిణీ

-- సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 34 మంది నిరుపేదలకు పట్టాల అందజేత

-- మందుముల పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక చొరవతో సొంతింటి కల సాకారం

రామంతపూర్, నవంబర్ 12 (మన మీ వార్త):





రామంతాపూర్ పెద్ద చెరువు పరిధిలో దశాబ్దాలుగా గుడిసెలు వేసుకొని నివసిస్తున్న నిరుపేద కుటుంబాల సొంతింటి కల నెరవేరింది. చెరువుల పునరుద్ధరణ, ఆక్రమణల తొలగింపు కార్యక్రమాల్లో భాగంగా ఇళ్లు కోల్పోయిన బాధితులకు పునరావాసం కల్పించాలనే ప్రజా ప్రభుత్వ నిర్ణయం మేరకు మొత్తం 34 మంది లబ్ధిదారులకు మల్లాపూర్‌లో డబుల్ బెడ్‌రూం ఇళ్లను కేటాయించారు. బుధవారం మాదాపూర్‌లోని తమ్మిడికుంట చెరువు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను అందజేశారు.

హైడ్రా ఆధ్వర్యంలో చెరువుల పరిరక్షణ, ఆక్రమణల తొలగింపు చేపడుతున్న ప్రభుత్వం, ఆ ప్రక్రియలో నివాసాలు కోల్పోయిన నిరుపేద కుటుంబాలకు ప్రత్యామ్నాయ వసతి కల్పించేందుకు చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా రామంతాపూర్ పెద్ద చెరువు పరిధిలోని 34 కుటుంబాలకు డబుల్ బెడ్‌రూం ఇళ్ల పట్టాలు అందించడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ.. దశాబ్దాలుగా గుడిసెల్లో నివసిస్తున్న తమ సమస్యలను గత ప్రభుత్వం పట్టించుకోలేదని, ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తమకు ఇళ్ల పట్టాలు అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తమ సొంతింటి కలను నిజం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, తమ సమస్యలను పలుమార్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఇళ్ల కేటాయింపు జరిగేలా ప్రత్యేక చొరవ చూపిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా, తమ గుడిసెలను పలుమార్లు సందర్శించి అండగా నిలిచిన హబ్సీగూడ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి కృషిని వారు కొనియాడారు. నిరుపేదలకు విలువైన డబుల్ బెడ్‌రూం ఇళ్లు అందడం తమ జీవితాల్లో కొత్త వెలుగులు నింపిందని, తమకు అండగా నిలిచిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటామని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా లబ్ధిదారులను కలుసుకున్న హబ్సీగూడ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. హబ్సీగూడ డివిజన్ పరిధిలోని రామంతాపూర్ పెద్ద చెరువు వద్ద దశాబ్దాలుగా గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేదలకు ఇళ్ల పట్టాలు అందడం ఎంతో సంతోషకరమన్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప్పల్ కాంగ్రెస్ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డికి, హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఇళ్ల పట్టాల పంపిణీ సందర్భంగా హబ్సీగూడ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కిషన్ నాయక్, గుండు రాజన్న, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాసు నాయక్, సుమన్ నాయక్, శివ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ నియోజకవర్గ తాగునీరు, మురుగునీటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ





-- జలమండలి కార్యనిర్వాహక సంచాలకురాలు పంకజకు వినతిపత్రం అందజేసిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్, నవంబర్ 12 (మన మీ వార్త):

ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు, భూగర్భ మురుగునీటి పారుదల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ మహానగర నీటి సరఫరా, మురుగునీటి పారుదల మండలి (జలమండలి) కార్యనిర్వాహక సంచాలకురాలు పంకజను కలిసి వివిధ కాలనీల సమస్యలను వివరిస్తూ వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో భూగర్భ మురుగునీటి పైపులైన్ల నిర్మాణం, కలుషిత నీటి సమస్య పరిష్కారం, నూతన తాగునీటి పైపులైన్ల ఏర్పాటు తదితర అంశాలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు.రామంతాపూర్ డివిజన్లోని శ్రీనగర్ కాలనీ, పాత రామంతాపూర్, హోమియోపతి ఆసుపత్రి ప్రాంతం, గోఖలే నగర్, రాజేంద్ర నగర్, బాలాజీ నగర్, ఆనంద్ నగర్ కాలనీలలో భూగర్భ మురుగునీటి పైపులైన్లు ఏర్పాటు చేయాలని,ఉప్పల్ డివిజన్ స్వరూప్ నగర్, న్యూ భారత్ నగర్, శాంతి నగర్, వినాయక్ నగర్, సాయిబాబా కాలనీ, వెంకటేశ్వర కాలనీ, హనుమసాయి నగర్, శ్రీరమణపురం ప్రాంతాల్లో నూతన భూగర్భ మురుగునీటి పైపులైన్లు నిర్మించాలని,వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ రామ్ రెడ్డి నగర్‌లో నెలకొన్న నీటి కాలుష్య సమస్యను తక్షణమే పరిష్కరించడంతో పాటు, కొత్త భూగర్భ మురుగునీటి పైపులైన్లు ఏర్పాటు చేయాలని,రామంతాపూర్ బాగాయత్ నూతన భూగర్భ మురుగునీటి వ్యవస్థ నిర్మాణానికి సంబంధించిన టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి, పనులను త్వరితగతిన ప్రారంభించాలని,రామంతాపూర్ చర్చి కాలనీ కొత్త తాగునీటి పైపులైను ఏర్పాటు చేయడంతో పాటు, ప్రతి ఇంటికీ తాగునీటి కనెక్షన్లు కల్పించే పనులను వెంటనే పూర్తి చేయాలని పరమేశ్వర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలోని అనేక కాలనీల్లో తాగునీరు, మురుగునీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని తెలిపారు. నీటి కొరతతో పాటు కలుషిత నీటి సరఫరా కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అధికారులు ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించి యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని, ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తయిన ప్రాంతాల్లో నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కోరారు.ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రథమ కర్తవ్యమని, నియోజకవర్గ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రామంతాపూర్ డివిజన్ అధ్యక్షుడు పెద్దిరాజు సందీప్ కుమార్, ఉప్పల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్, వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షుడు నామ్ రాజిరెడ్డి, శ్రీకాంత్ యాదవ్, బాలయ్య బాబు, సల్ల ప్రభాకర్, రాఘవేంద్ర, నవీన్, పాండు తదితరులు పాల్గొన్నారు.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512

శాస్త్ర స్కూల్‌లో చెకుముకి ప్రతిభా పరీక్ష



మీ వార్త నవంబర్ 12సూర్యాపేట జిల్లా ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కేంద్రం... శాస్త్ర స్కూల్‌లో 8వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు పాఠశాల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది.
విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా శక్తి, విజ్ఞాన పరిజ్ఞానం, సృజనాత్మకత మరియు మేధో సామర్థ్యాలను వెలికితీయడమే ఈ పరీక్ష ముఖ్య ఉద్దేశ్యం.
విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహం... విజయాలకు శాస్త్ర స్కూల్ చిరునామా

అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

- ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ఈ నెల 22న బీరంగూడలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం



పటాన్‌చెరు, నవంబర్ 12, మీ వార్త ప్రతినిధి:

బీరంగూడ డివిజన్ పరిధిలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ ఆవరణలో నూతనంగా నిర్మించిన శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో ఈ నెల 22న నిర్వహించనున్న విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ ఆహ్వాన పత్రికను బుధవారం పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి హాజరుకావాలని కోరుతూ ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ కొల్లూరి మల్లేష్, మాజీ ఎంపీటీసీ అనిల్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మాచర్ల రమణయ్య ప్రథమ వర్ధంతి కి హాజరై నివాళులర్పించిన మాజీ ఎంపీటీసీ ఆది సునీత రఘు మరియు టేకుమట్ల సర్పంచ్ మాట్ల శ్రీనివాస్



టేకుమట్ల నవంబర్ 12 (మన మీ వార్త)

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రానికి చెందిన మాచర్ల రమణయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టేకుమట్ల మాజీ ఎంపీటీసీ ఆది సునీత రఘు హాజరయ్యారు.ఈ సందర్భంగా మాచర్ల రమణయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రమణయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా మాచర్ల రమణయ్య మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈకార్యక్రమంలో రాఘవాపూర్ సర్పంచ్ అంబాల కిరణ్, టేకుమట్ల ఒకటవ వార్డు మెంబెర్ మేకల సుదర్శన్, బండి ప్రసాద్, వాడ్నాల మహేందర్, ఏరివెళ్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత

పటాన్ చేరు నవంబర్ 12 మీ వార్త ప్రతినిధి :



అమీన్‌పూర్ గ్రామం, మండల పరిధిలోని సర్వే నంబర్లు 991, 630, 1042లో ఉన్న అక్రమ నిర్మాణాలను అధికారులు కూల్చివేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన కట్టడాలను గుర్తించి ఈ చర్యలు చేపట్టారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో భాగంగా అక్రమ నిర్మాణాలపై చర్యలు కొనసాగిస్తామని అధికారులు స్పష్టం చేశారు.

అనారోగ్యంతో చికిత్స పొందుతున్న బి.ఆర్.ఎస్ నాయకున్ని పరామర్శ

నవంబర్13,11,2026 పరకాల ప్రతినిధి మన మీ వార్త



హనంకొండ జిల్లానడికూడ మండలం కంతాత్మకూర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గుడికందుల శివ కొన్ని రోజులుగా అనారోగ్యం తో ప్రైవేట్ హస్పిటల్ లో చికిత్స పొందుతుండగా నడికూడ పరకాల మండల బీఆర్ఎస్ నాయకులు ఈ రోజు పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి చందా కుమారస్వామి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నందికోండ జయపాల్ రెడ్డి పరకాల మండల మాజీ మండల అధ్యక్షులు అముదాలపేల్లి అశోక్ మాజీ సర్పంచ్ గంటా సమ్మిరెడ్డి, రాయపర్తి బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మహేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు

కౌకూర్ కింది బస్తీలో రూ.90 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం

- సబ్ హెడ్ లైన్: మైనంపల్లి హనుమంతరావు సహకారంతో 1000 వీవీ స్టార్మ్ వాటర్ పైప్ లైన్, CC రోడ్ల నిర్మాణం ప్రారంభం

కౌకూర్, యాప్రాల్, నవంబర్ 12: (వార్త ప్రతినిధి)

మైనంపల్లి హనుమంతరావు డైనమిక్ నాయకత్వం, సహకారంతో కౌకూర్ ప్రాంతంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారానికి మరో ముందడుగు పడింది.

కౌకూర్ భజన మందిరం సమీపంలోని కింది బస్తీ నుంచి మెయిన్ రోడ్డులోని హనుమాన్ మందిరం వరకు బాక్స్ డ్రెయిన్‌కు అనుసంధానం చేస్తూ రూ. 90 లక్షల వ్యయంతో 1000 వీవీ డయా స్టార్మ్ వాటర్ డ్రైనేజీ పైప్‌లైన్ మరియు సీసీ రోడ్ల నిర్మాణ పనులను బుధవారం ప్రారంభించడం జరిగింది. ఈ పనుల ద్వారా వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యతో పాటు ఎన్నో ఏళ్లుగా దెబ్బతిన్న రోడ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది.

ఈ సందర్భంగా మల్కాజిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున్ మాట్లాడుతూ, మైనంపల్లి హనుమంతరావు బలమైన సహకారం, మార్గదర్శకత్వంలో కౌకూర్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. కింది బస్తీ ప్రజల సమస్యలపై పలుమార్లు సంబంధిత అధికారులకు ప్రాతినిధ్యం వహిస్తూ నిరంతర ఫాలోఅప్ చేయడం వల్ల నేడు ఈ పనులు కార్యరూపం దాల్చాయని పేర్కొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో మైనంపల్లి హనుమంతరావు సహకారంతో కౌకూర్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని, ప్రజలకు మెరుగైన రోడ్లు, డ్రైనేజీ సదుపాయాలు కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు.

ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న రోడ్లు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకున్న మైనంపల్లి హనుమంతరావు కింది బస్తీ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ అభివృద్ధి పనులకు సహకరించిన వీవీజ నార్త్ జోన్ జోనల్ కమిషనర్ సాంచిత్ గంగ్వార్ IAS, సూపరింటెండింగ్ ఇంజనీర్ లక్ష్మణ్, ఇజు పద్మలత, ఇజు సత్యలక్ష్మి, వర్క్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ అధికారులకు తుడిమెళ్ల మల్లికార్జున్ ప్రత్యేక



ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో యాప్రాల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శివరాజ్, అంజిరెడ్డి, అల్లి మల్లేష్, అల్లి పండు, అల్లి సత్యనారాయణ, గోమారం ప్రభాకర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, ఆకుల సతి, అల్లి శ్రీకాంత్, అల్లి రాకేష్, యువనాయకులు రాజ్ కుమార్, కాంట్రాక్టర్ ఎస్.కె. శ్యామ్, కాలనీ మరియు బస్తీ పెద్దలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

దేవస్థాన అభివృద్ధికి రూ.7,00,116 విరాళం..

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాద్రి పృథ్వీరాజ్ గారి దాతృత్వం.

పటాన్ చేరు నవంబర్ 12 మీ వార్త ప్రతినిధి :

విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం సందర్భంగా దేవస్థానాన్ని సందర్శించి భారీ విరాళం అందజేత -- పృథ్వీరాజ్ గారిని సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు..

బీరంగూడ: ఆధ్యాత్మిక కార్యక్రమాలకు, దేవాలయాల అభివృద్ధికి తనవంతు సహకారం అందించడంలో ఎల్లప్పుడూ ముందుండే బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, యం డి ఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు. పటాన్‌చెరు నియోజకవర్గం, అమీన్‌పూర్ పరిధిలోని బీరంగూడలో నిర్మాణంలో ఉన్న శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవస్థాన అభివృద్ధికి(ద్వార పాలకుల మండపం నిర్మాణం కోసం) రూ.7,00,116 (ఏడు లక్షల నూట పదహారు రూపాయలు) విరాళాన్ని అందజేశారు.ఈ నెల 22న నిర్వహించనున్న శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాన్ని పురస్కరించుకుని పృథ్వీరాజ్ గారు దేవస్థానాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులతో సమావేశమై విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవ ఏర్పాట్లు, దేవస్థాన నిర్మాణం, అభివృద్ధి



పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం దేవస్థాన అభివృద్ధికి తనవంతు సహకారంగా రూ.7,00,116 (ఏడు లక్షల నూట పదహారు రూపాయలు) విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. దేవస్థాన నిర్మాణం, అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం తనకు ఎంతో సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా పృథ్వీరాజ్ గారు మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలకు దేవాలయాలు ప్రతీకలని అన్నారు. దేవాలయాలు కేవలం ప్రార్థనా మందిరాలే కాకుండా భక్తి, ఐక్యత, సేవాభావం, సామాజిక సమైక్యతను పెంపొందించే పవిత్ర ఆధ్యాత్మికకేంద్రాలనిపేర్కొన్నారు.దేవాలయాల పరిరక్షణ, అభివృద్ధి ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, ధార్మిక,



ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణలో భక్తులు, దాతలు తమవంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులోనూ దేవాలయాల అభివృద్ధికి, ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలకు తన సహాయ సహకారాలు నిరంతరం కొనసాగిస్తానని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పృథ్వీరాజ్ గారిని శాలువాతో సత్కరించి, దేవస్థాన అభివృద్ధికి ఆయన అందించిన రూ.7,00,116 విరాళానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన అందించిన విరాళం దేవస్థాన అభివృద్ధి పనులకు ఎంతగానో తోడ్పడుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, ప్రముఖులు, అయ్యప్ప స్వామి భక్తులు, యం పి ఆర్,యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కోర్టు ధిక్కరణకు పాల్పడిన జిల్లా స్థాయి అధికారులపై చర్యలేవి?

(మన మీ వార్త న్యూస్) : నవంబర్ 12, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

ఇటీవల కోర్టు ధిక్కరణకు పాల్పడిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి హైకోర్టు ఆరు నెలల సాధారణ జైలు శిక్ష విధించడాన్ని స్వాగతిస్తున్నామని మరి నిజామాబాద్ జిల్లాలో కోర్టు ఆదేశాలను అమలు చేయని అధికారులపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి ప్రభాకర్ ప్రశ్నించారు. గురువారం నగరంలోని కోటగల్లిలోని ఎన్ఆర్ భవన్ లో సీపీఐ(ఎంఎల్) జిల్లా ప్రధాన కార్యదర్శి బాబన్న ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ప్రభాకర్, ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి దేవరాం, జిల్లా నాయకులు రమేష్ లు మాట్లాడుతూ సిరికొండ మండల కేంద్రంలో 532 సర్వే నంబర్ లో 209లో పేదలకు ప్రభుత్వం పట్టాలు ఇచ్చిందని, భూములపై న్యాయపోరాటం చేయగా 2012లోనే న్యాయస్థానం బాధితులకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. దాదాపు 14 సంవత్సరాలుగా అర్హులైన బాధితులకు భూములు అందజేయడంలో జిల్లా స్థాయి అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకుంటారా అని ప్రశ్నలు లేవనెత్తారు.



న్యాయస్థానం ఆదేశించిన అధికారులు ఎందుకు పేదలకు న్యాయం చేయడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో 96 డబుల్ బెడ్ రూం ఇళ్ళకు గాను 92 మందికి కేటాయించారని అందులో 22 మంది అనర్హులున్నారని తెలిపారు. అర్హులైన నలుగురికి ఇళ్ళను కేటాయించకపోతే బాధితులు హైకోర్టును ఆశ్రయించగా వారిని అనుకూలంగా తీర్పు వచ్చిందన్నారు. అనర్హులను, స్థానికేతరులను ఎంపిక చేసిన అధికారులపై చర్యలు తీసుకుంటారా అని అధికార యంత్రాంగాన్ని నిలదీశారు. కోర్టు తీర్పులను ఉల్లంఘిస్తూ వాటి అమలులో నిర్లక్ష్యం వహిస్తున్న జిల్లా స్థాయి అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

భూముల లీసర్వేను వేగవంతం చేయాలి..: కలెక్టర్ ఇలా త్రిపాఠి

(మన మీ వార్త న్యూస్) : నవంబర్ 12, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. జక్రాన్?పల్లి మండలం మాదాపూర్, మెండోరా మండలం వెల్గటూర్?లో కొనసాగుతున్న భూముల రీసర్వే ప్రక్రియను ఆమె గురువారం అదనపు కలెక్టర్ రాజాగౌడ్?తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.మ్యాప్‌లు చూడండి

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో..

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ, రోవర్ సహాయంతో సర్వే నిర్వహిస్తున్న తీరును క్షుణ్ణంగా పరిశీలిస్తూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పక్కాగా పాటిస్తూ, నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా సర్వే నిర్వహించాలని, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు ఉత్పన్నం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులు, పట్టాదార్లకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు.

ప్రతిరోజు సగటున 30 ఎకరాల చొప్పున సర్వేను నిర్వహిస్తూ, వేగవంతంగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏవైనా ఇబ్బందులు ఏర్పడితే, తమ దృష్టికి తేవాలన్నారు. రీ సర్వే వేగవంతానికి అదనంగా అవసరమైన రోవర్ యంత్రాలను సమకూరుస్తామని అన్నారు. రీ సర్వే ప్రక్రియ నిర్వహణలో అలసత్వానికి తావిస్తే ఎంతమాత్రం ఉపేక్షించబోమని, నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.



రైతుల సమక్షంలోనే సర్వే..

సర్వే చేపట్టే ముందు సంబంధిత రైతులకు తప్పనిసరిగా ముందస్తు సమాచారం అందించి, వారి సమక్షంలో సర్వే నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. భూమి హద్దుల వివరాల నమోదులో పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామ హద్దు, ప్రభుత్వ భూమి, పట్టా భూములకు సంబంధించిన పూర్తి వివరాలు రీసర్వే ఆధారంగా పక్కాగా నమోదు చేయాలన్నారు. సర్వే అనంతరం గ్రామ సభలు నిర్వహిస్తూ, ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే వారి నుండి దరఖాస్తులు స్వీకరించి వేగంగా పరిష్కరించాలన్నారు. రీసర్వే విషయంలో రైతులకు, భూ యజమానులకు ఏవైనా సందేహాలు ఉంటే వాటిని నివృత్తి చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, రెవెన్యూ అధికారులు, రైతులు ఉన్నారు.

నిమోనియాపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

- మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్యోతి

ఖానాపురం నవంబర్ 12 (మల్లేష్ మీ వార్త ప్రతినిధి) :

ఖానాపురం మండలంలోని బుధరావుపేట అంగన్ వాడీ కేంద్రంలో ఖానాపురం పీహెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ జ్యోతి ఆధ్వర్యంలో ప్రపంచ నిమోనియా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం నవంబర్ 12న ప్రపంచ నిమోనియా దినోత్సవాన్ని నిర్వహిస్తారని తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లల్లో వచ్చే నిమోనియా వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించడం, ఈ వ్యాధి కారణంగా సంభవించే చిన్నారుల మరణాలను తగ్గించడం ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.నిమోనియా అనేది ఊపిరితిత్తులకు వచ్చే తీవ్రమైన ఇన్ఫెక్షన్ అని, సకాలంలో గుర్తించి చికిత్స అందించకపోతే ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందని వివరించారు.నిమోనియా నివారణకు ప్రధానంగా



మూడు అంశాలపై దృష్టి సారించాలని సూచించారు.

చిన్నారులకు తల్లిపాలు అందించడం, పోషకాహారం ఇవ్వడం, పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడం, పొగ మరియు దుమ్ము నుంచి పిల్లలను రక్షించడం అవసరమన్నారు.

పిల్లలకు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం వ్యాధి నిరోధక టీకాలు వేయించడం, చేతులను శుభ్రంగా ఉంచుకోవడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, సరైన పోషకాహారం అందించడం ద్వారా నిమోనియా ముప్పును తగ్గించవచ్చని తెలిపారు. దగ్గు, జ్వరం, వేగంగా శ్వాస తీసుకోవడం, ఛాతి లోపలికి వెళ్లడం, పాలు లేదా ఆహారం తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.

ముఖ్యంగా న్యూమోకాకల్ కాంజుగేట్ వ్యాక్సిన్ (పిసివీ) చిన్నారులకు ఎంతో ముఖ్యమని, న్యూమోకాకస్ బ్యాక్టీరియా వల్ల వచ్చే తీవ్రమైన ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ కల్పిస్తుందని తెలిపారు. కాబట్టి తల్లిదండ్రులు తమ పిల్లలకు టీకాలను నిర్ణీత షెడ్యూల్ ప్రకారం తప్పనిసరిగా వేయించాలని కోరారు.నిమోనియాను నివారిద్దాం.. చిన్నారుల ప్రాణాలను కాపాడుదాం.. అనే నినాదంతో ప్రతి ఒక్కరూ అవగాహన కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జమీరుద్దీన్, హెల్త్ అసిస్టెంట్లు గొడిశాల భాస్కర్, భార్గవి, ఆశా కార్యకర్త జ్యోతి, అంగన్వాడీ సూపర్వైజర్ రమా, అంగన్ వాడీ టీచర్లు రాణి, సునీత, ఆయా తదితరులు పాల్గొన్నారు.

రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో నిజమైన

- నిరుపేదలకు ప్రాధాన్యత ఇవ్వాలి!

- అర్హులైన పేదలు, వికలాంగులను గుర్తించి ఇళ్లు మంజూరు చేయాలి

నవంబర్13,11,2026 పరకాల ప్రతినిధి మన మీ వార్త

హనంపూడి జిల్లా ఆత్మకూరు టీడీపీ మండల అధ్యక్షులు మరిగిద్దె రాజేశ్వర్ రావు డిమాండ్

హనంకొండ జిల్లా ఆత్మకూరు మండలంలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో నిజమైన నిరుపేదలకు న్యాయం చేయాలని కోరుతూ ఆత్మకూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎం పీ డీ ఓ) శ్రీనివాస్ రెడ్డి వినతిపత్రం సమర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా ఆత్మకూరు టీడీపీ మండల అధ్యక్షులు మరిగిద్దె రాజేశ్వర్ రావు మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం



ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం నిజమైన నిరుపేదలకు ఆశాకిరణంగా నిలవాలని అన్నారు. ఇళ్ల కేటాయింపుల్లో ఎలాంటి రాజకీయాలకు, వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాలకు తావులేకుండా, అర్హత కలిగిన నిరుపేద కుటుంబాలను నిష్పక్షపాతంగా గుర్తించి ఇళ్లు మంజూరు చేయాలని కోరారు.

ముఖ్యంగా పెద్దాపూర్ గ్రామానికి చెందిన సిద్ధోజి రాజమౌళి వికలాంగులని, ఆయనకు సొంత ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇలాంటి నిరుపేద, వికలాంగ కుటుంబాలను ప్రత్యేకంగా గుర్తించి, మానవతా దృక్పథంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అధికారులను కోరారు.

ప్రజాప్రతినిధులు, అధికారులు ఎలాంటి స్వార్థ ప్రయోజనాలకు తావులేకుండా క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిజంగా ఇల్లు అవసరమైన ప్రతి నిరుపేద కుటుంబానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఇందిరమ్మ ఇళ్ల పథకం రాజకీయాలకు అతీతంగా, అర్హులైన పేదల సంక్షేమం కోసం పారదర్శకంగా అమలు కావాలని కోరుతున్నామని మరిగిద్దె రాజేశ్వర్ రావు స్పష్టం చేశారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ

- పరకాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో

- హనుమకొండ జిల్లా కలెక్టర్ వినతి పత్రం ఎస్ఎఫ్ఐ

నవంబర్ 13,11,2026 పరకాల ప్రతినిధి మన మీ వార్త

హనంకొండ జిల్లా పరకాల ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ పరకాల పట్టణంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల కు మరుగుదొడ్లు నిర్మించాలని అలాగే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ విడుదల చేయాలని

పరకాల పట్టణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని

ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఆర్ ఓ వాటర్ ప్లాంట్ సౌకర్యం కల్పించాలని

ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం



పథకం అమలు చేయాలని

వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పరకాల మండల అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ పట్టణ అధ్యక్షుడు బుజ్జ హేమంత్ మండల ఉపాధ్యక్షుడు రాహుల్ పట్టణ కార్యదర్శి అప్రోజు

పీర్జాదిగూడలో విద్యుత్ సరఫరా బంద్

- ప్రజలు సహకరించాలని ఏ ఈ విజ్ఞప్తి చేశారు

మేడిపల్లి నవంబర్ 12(మన మీ వార్త)

మేడిపల్లి మండలం పీర్జాదిగూడ పరిధిలోని సబ్-స్టేషన్ మెయింటెనెన్స్ పనుల కారణంగా 13.11.2026 (గురువారం) నాడు ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు. పూర్తిగా విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.

విద్యుత్ అంతరాయం కలిగే ప్రాంతాలు:

బాలాజీ నగర్ రోడ్ నెం. 1,2,3, ఆదర్శ్ నగర్ రోడ్ నెం.1, రామకృష్ణ నగర్, నర్సింహా రెడ్డి కాలనీ, బీఎస్ఎన్ఎల్ కాలనీ, చెన్నారెడ్డి కాలనీ, పీర్జాదిగూడ విలేజ్, శ్రీ కృష్ణ కాలనీ, బొమ్మల లక్ష్మయ్య కాలనీ, శ్రీపురి కాలనీ, బ్యాంక్ కాలనీ, రాయంచ, పరమేశ్వర కాలనీ, వెంకట సాయి నగర్, మారుతీ నగర్, భవానీ నగర్, వినాయక నగర్, శ్రీ సాయి ఆర్టీసీ కాలనీ, కూర్మా నగర్, ఉప్పల్ హిల్స్, బాలాజీ టౌన్ షిప్, గాయత్రీ నగర్ ఫేజ్-1,2, లక్ష్మీ నగర్, రాధాకృష్ణ కాలనీ, బృందావన్ కాలనీ, పంతులు వెంచర్, న్యూ శ్రీ సాయి నగర్, డీడీఆర్ కాలనీ, తాజ్ మహల్ కాలనీ, మహారాజ్ అపార్ట్ మెంట్, పెంటయ్య వెంచర్, మహంకాళి వెంచర్, పాత పీర్జాదిగూడ విలేజ్, శంకర్ నగర్, న్యూ సాయి నగర్, అన్నపూర్ణ కాలనీ, గణేష్ నగర్, విష్ణుపురి ఎన్ క్లేవ్, శ్రీ రామ ఆర్టీసీ కాలనీ, శ్రీ సాయి ఎన్ క్లేవ్, పార్వతీ నగర్ తదితర ప్రాంతాలు.వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ కోరింది.

నిర్దేశిత గడువులోగా 70 గ్రామాల్లో భూభారతి, భూ

రీసర్వే ప్రక్రియ పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

- భూ రీసర్వే పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష

మన మీ వార్త నవంబర్ 12 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

జిల్లాలో భూభారతి, భూ రీసర్వే ప్రక్రియను వేగవంతం చేసి, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు.

గురువారం జిల్లా కలెక్టరేట్‌లో భూభారతి, భూ రీసర్వే పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని సంబధిత అధికారులతో గ్రామాల వారీగా పనుల స్థితిగతులను సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భూ రీసర్వే చేపట్టాల్సిన 70 గ్రామాల్లో నిర్దేశిత గడువులోగా సర్వే ప్రక్రియను పూర్తి చేసేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

ఇందుకోసం గ్రామాల వారీగా స్పష్టమైన



కార్యాచరణ ప్రణాళికలను రూపొందించుకుని, నిర్దిష్ట లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ఆదేశించారు.

రీసర్వే ప్రక్రియకు అవసరమైన సాంకేతిక వనరులు తదితర పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

రీసర్వే నిర్వహణలో ఎదురయ్యే సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ వెంటనే



పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు.

భూ రికార్డుల ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా పారదర్శకంగా పనులు నిర్వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎల్. కిషోర్ కుమార్, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, డీఆర్వో విజయలక్ష్మి, వరంగల్ ఆర్డీవో సుమ, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, సంబంధిత మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కాట సుధా శ్రీనివాస్ గౌడ్

- మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలిగా నియామకం.. గాంధీ భవన్‌లో నియామక పత్రం అందజేత

పటాన్‌చెరు, నవంబర్ 12, మీ వార్త ప్రతినిధి:



సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కాట సుధా శ్రీనివాస్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు



అల్కా లాంబా, తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కాట సుధా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. పార్టీ అధిష్ఠానం తనపై నమ్మకంతో జిల్లా స్థాయిలో కీలక బాధ్యతలు అప్పగించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. జిల్లాలో మహిళా కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల సాధనకు నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. పార్టీ చేపట్టే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, జాతీయ, రాష్ట్ర నాయకత్వం తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.

టీపీసీసీ చీఫ్ ను సన్మానించిన మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు



(మన మీ వార్త న్యూస్) : నవంబర్ 12, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

మున్నూరు కాపు సంఘం ఆత్మగౌరవ భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 కోట్ల నిధులు మంజూరు చేయడంపై సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నగరంలోని ఆర్ అండ్‌బీ గెస్ట్ హౌస్ లో టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మ్యాప్‌లు చూడండి

మున్నూరుకాపుల ఆత్మగౌరవానికి ప్రతీకగా..

మున్నూరు కాపు సామాజిక వర్గ ఆత్మగౌరవానికి, ఐక్యతకు ప్రతీకగా నిలిచేలా భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ భవనం సామాజిక వర్గ అభ్యున్నతికి, సంఘటిత శక్తికి కేంద్రంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ నగర అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ, రాంభూపాల్, నిజామాబాద్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు ధర్మపురి సంజయ్, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, రత్నాకర్, గోపికృష్ణ, ప్రీతం తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతమే లక్ష్యంగా కూకట్‌పల్లి కాంగ్రెస్ జేఏసీ కార్యాచరణ

- ఐక్యంగా పనిచేయాలని సీనియర్ నాయకుల నిర్ణయం

కూకట్పల్లి నవంబర్ 12 మనమీ వార్త



కూకట్‌పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ జేఏసీ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నిర్ణయించారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అట్టడుగు వర్గాల వరకు చేరేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని పేర్కొన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రెండోసారి అధికారంలోకి రావడం, కేంద్రంలో కాంగ్రెస్ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడమే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేయాలని నాయకులు సంకల్పించారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ, ఐక్యతతో పార్టీని ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించారు.

ఈ సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాధు ప్రతాప్ రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, కాంగ్రెస్ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేసిన సంజీవరావు, సీనియర్ నాయకులు సీహెచ్ కొండల్ రెడ్డి, కార్పొరేటర్‌గా పోటీ చేసిన విట్టల్ రెడ్డి, అబ్దుల్ బాకీ, మాజీ డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, కృష్ణ రాజ్‌పుత్, రాజశేఖర్ రెడ్డి, సుంకన్న, గోవింద్ గౌడ్, ఎస్సీ సెల్ రాము, మైనారిటీ సెల్ చోటా మొయిజ్, షేక్, నాగేశ్వరరావు, నరేష్, వెంకటేష్ యాదవ్, మదన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మద్దిమడలో వైద్య శిబిరం

- గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు.. ఉచితంగా మందుల పంపిణీ

కాసిపేట, నవంబర్ 12:(మన మీ వార్త మండల ప్రతినిధి)



మద్దిమడ గ్రామపంచాయతీలో గురువారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన ఆరోగ్య సలహాలతో పాటు మందులను అందజేశారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆడదివ్య జంగు, పంచాయతీ కార్యదర్శి సురేష్, ఏఎన్ఎం పద్మ, ఆశా కార్యకర్తలు లక్ష్మి, సుశీల, స్వప్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి వేళ కత్తి, సుత్తితో వ్యక్తిపై దాడి.. అడ్డుకునేందుకు వెళ్లిన యువకుడిపైనా దాడి

మీ వార్త / కుత్బుల్లాపూర్ :



జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి జరిగిన హత్యాయత్నం ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఎల్లమ్మబండ అంబేద్కర్‌నగర్‌లో ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు కత్తి, సుత్తితో ఇద్దరిపై దాడికి పాల్పడటం తీవ్ర ఆందోళనకు దారితీసింది.

వివరాల్లోకి వెళ్తే.. బోయ కిషన్ (45) గురువారం అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో తన నివాసానికి సమీపంలోని కార్యాలయంలో కూర్చుని ఉండగా, అక్కడికి చేరుకున్న ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు ఒక్కసారిగా కత్తి, సుత్తితో దాడి చేశారు. ఈ క్రమంలో కిషన్‌పై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు. అదే సమయంలో అక్కడే ఉన్న వంశీ అనే యువకుడు అడ్డుకునేందుకు ప్రయత్నించగా, దుండగులు అతడిపైనా దాడి చేయడంతో ఇద్దరికీ గాయాలయ్యాయి.

క్షతగాత్రులను చికిత్స నిమిత్తం మాదాపూర్‌లోని యశోద ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఇద్దరికీ ప్రాణాపాయం లేదని సమాచారం. ఘటనపై జగద్గిరిగుట్ట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దాడికి గల కారణాలు, నిందితుల వివరాలను సేకరించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు.

మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలిగా నియమితులైన శోభారాజన్‌కు వడ్డేపల్లి రాజేశ్వరరావు అభినందనలు



కూకట్పల్లి నవంబర్ 12 మనమీ వార్త

మొతినగర్ డివిజన్‌కు చెందిన బీజేపీ సీనియర్ నాయకురాలు శోభారాజన్ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలిగా నియమితులైన సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా రాజేశ్వరరావు శోభారాజన్ ని అభినందించి, శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళా మోర్చా ద్వారా పార్టీ బలోపేతానికి, మహిళల సమస్యల పరిష్కారానికి మరింత చురుకుగా కృషి చేస్తూ, అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు విజయ భవాని, మోతీ నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు ఎర్ర స్వామి, డివిజన్ నాయకులు రమేష్ నాయర్,ఎలేందర్ రెడ్డి,వాసవి, నమ్రత తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి డివిజన్‌లో గాంధీ విగ్రహం దగ్గర విద్యుత్ స్తంభాల మార్పిడి పనులు

- విద్యుత్తు స్తంభాల పనులను పర్యవేక్షించిన
- డివిజన్ అధ్యక్షులు తుంగతుర్తి రవి



బోడుప్పల్ సర్కిల్ నవంబర్ 12 (మన మీ వార్త):

మేడిపల్లి డివిజన్ పరిధిలోని పర్వతాపూర్‌లోని గాంధీనగర్ లోని , గాంధీ విగ్రహం దగ్గర పాత విద్యుత్ స్తంభాలను తొలగించి, వాటి స్థానంలో నూతన విద్యుత్ స్తంభాలను ఎలక్ట్రికల్ ఏఈ గారి సహకారంతో ఏర్పాటు చేస్తున్న పనులను పర్యవేక్షించిన మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, ఉపాధ్యక్షులు యాసారం నాగేష్, ప్రధాన కార్యదర్శి ముదిగొండ రమేష్ పర్యవేక్షించి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా సహకరించిన విద్యుత్ శాఖ అధికారులకు, కాంట్రాక్టర్ లకు, సిబ్బంది కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, ప్రజలకు అందుబాటులో ఉంటాం అన్నారు.ఈ కార్యక్రమం లో కాలనీ వాసులు, ఎలక్ట్రికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా కార్తీక దీపోత్సవం

శివ్వంపేట మీ వార్త ప్రతినిధి నవంబర్ (12):



మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవస్థానంలో గురువారం కార్తీక దీపోత్సవ వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, దీపారాధన కార్యక్రమాలు



చేపట్టారు.కార్తీక దీపోత్సవ పూజల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దీపోత్సవ కార్యక్రమం అనంతరం పూజల్లో పాల్గొన్న భక్తులకు ఆలయ అర్చకులు పసుపు, కుంకుమ,తాంబూలంతో పాటు స్వామివారి ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఆలయ ప్రాంగణం భక్తుల రాకతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో ప్రధాన పూజారి దేవ దత్త శర్మ, పూజారులు ప్రభురాజ శర్మ, చండి శర్మ తదితరులు పాల్గొన్నారు.

వీబీ--జీ రామ్ జీ పథకం కింద నవంబర్‌లో 5 లక్షల పని దినాల కల్పనే లక్ష్యం: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

- జిల్లాలోని 11 మండలాల్లో ప్రతిరోజూ 21 వేల పని దినాలు కల్పించేలా కార్యాచరణ

మన మీ వార్త నవంబర్ 12 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

వీబీ--జీ రామ్ జీ పథకం కింద వరంగల్ జిల్లాలో నవంబర్ నెలలో 5 లక్షల పని దినాలు కల్పించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.

ఈ లక్ష్య సాధనకు జిల్లాలోని 11 మండలాల్లో ప్రతిరోజూ మొత్తం 21 వేల పని దినాలు కల్పించేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో కనీసం 100 మంది కూలీలకు తగ్గకుండా ఉపాధి పనులు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాల వారీగా కూలీలను సమీకరించి, పనులకు అవసరమైన ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి





చేయాలని సూచించారు.

ముఖ్యంగా జలసిరి పనులను ప్రాధాన్యతతో చేపట్టి, నిర్దేశించిన లక్ష్యాల మేరకు పూర్తి చేసేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరుల అభివృద్ధి, భూగర్భ జలాల పెంపు, వర్షపు నీటి సంరక్షణకు దోహదపడే పనులను వేగవంతం చేయాలని సూచించారు.

నవంబర్ నెలలో నిర్దేశించిన 5 లక్షల పని దినాల లక్ష్యాన్ని సాధించే దిశగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రతిరోజూ పనుల పురోగతిని పర్యవేక్షిస్తూ లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో డీఆర్డీవో నాగ పద్మజా,అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్ కుమార్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్, డియార్వో విజయలక్ష్మి, వరంగల్ ఆర్డీవో సుమ, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి వివిధ మండలాల తహసీల్దార్లు , ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల మండల ఎంఎస్ఎఫ్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

- మండల అధ్యక్షుడిగా కోండ్ర పవన్ కుమార్, అధికార ప్రతినిధిగా మచ్చ రాకేష్ మాదిగ ఎన్నిక

టేకుమట్ల నవంబర్ 12 (మన మీ వార్త)

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్--ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జి మడిపల్లి శ్యాంబాబు మాదిగ, జిల్లా నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ, మడిపల్లి సుమన్ హాజరయ్యారు. ఈ ఎన్నికల్లో మండల అధ్యక్షుడిగా కోండ్ర పవన్ కుమార్‌ను, అధికార ప్రతినిధిగా మచ్చ రాకేష్ మాదిగను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. మాదిగల హక్కుల సాధన కోసం గౌరవ మంద కృష్ణ మాదిగ 30 సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం చేసి ఎస్సీ వర్గీకరణ సాధించడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఎన్నో ఏళ్ల పోరాట ఫలితంగా సాధించుకున్న ఎస్సీ వర్గీకరణను మాదిగ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. వర్గీకరణ ద్వారా లభించే అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత విద్యను అభ్యసిస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. మాదిగ విద్యార్థుల హక్కుల పరిరక్షణ, విద్యార్థుల సమస్యల పరిష్కారం, సామాజిక చైతన్యం కోసం ఎంఎస్ఎఫ్ నాయకులు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.నూతనంగా ఎన్నికైన కమిటీ నాయకులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్





ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు రాంచందర్ మాదిగ, దూదపాక శ్రీనివాస్ మాదిగ, టేకుమట్ల మండల ఎంఎస్పి గౌరవాధ్యక్షులు అంబాల సారయ్య మాదిగ , టేకుమట్ల మండల ఎంఎస్పి అధికార ప్రతినిధి అక్కల రాజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ టేకుమట్ల మండలం అధికారిక ప్రతినిధి ఇల్లందుల శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ టేకుమట్ల మండలం కోశాధికారి మచ్చ పైడి మాదిగ, ఎంఎస్పి టేకుమట్ల మండలం కార్యదర్శి మచ్చ రాములు మాదిగ, బోయిని కిష్టయ్య మాదిగ, రాం కృష్ణ కుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్,మెగా టెక్స్‌టైల్ పార్కు వద్ద నిర్మిస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతం

మన మీ వార్త నవంబర్ 12 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.

గురువారం రాకీరా సంస్థ యాజమాన్యం, రోడ్లు భవనాల శాఖ రైల్వే శాఖ ఇంజినీరింగ్ అధికారులతో కలిసి ఆర్ఓబీ నిర్మాణ పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా రైల్వే పరిధిలో ఉన్న బ్రిడ్జి మధ్య భాగంలో స్టీల్ గడ్డర్ల ఏర్పాటు అంశంపై చర్చించారు.



గడ్డర్లను అమర్చేందుకు ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

ఆర్ అండ్ బి అధికారులు, రైల్వే ఇంజినీరింగ్ అధికారులు, రాకీరా సంస్థ యాజమాన్యం పరస్పర సమన్వయంతో పనిచేస్తూ నిర్మాణ పనుల్లో జాప్యం లేకుండా చూడాలని కలెక్టర్ సూచించారు.

ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్ కుమార్, డియార్వో విజయలక్ష్మి,ఆర్ అండ్ బి ఇఇ రాజేందర్, సంబంధిత రైల్వే అధికారులు, రాకీరా సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ హక్కుల పోరాట యోధుడు కుంరం భీం కు ఘన నివాళి

- రొట్టెపల్లి లో 86వ వర్ధంతి సభ..

కాసిపేట, నవంబర్ 12:(మన మీ వార్త మండల ప్రతినిధి)

మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం రొట్టెపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కుంరం భీం చౌక్ వద్ద ఆదివాసీ వీరుడు, హక్కుల పోరాట యోధుడు కుంరం భీం 86వ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఆదివాసీల ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం జల్, జంగల్, జమీన్ నినాదంతో కుంరం భీం సాగించిన పోరాటాలను పలువురు స్మరించుకున్నారు. ఆయన త్యాగాలు, పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ సంప్రదాయ వాయిద్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ఈ కార్యక్రమంలో సభాధ్యక్షుడు, కుంరం భీం యువజన







అధ్యక్షుడు పెంద్రం హన్మంతు, స్థానిక సర్పంచ్ ఆత్రం కళావతి, ఆడ జంగు, తుడుం దెబ్బ జాతీయ ఉపాధ్యక్షుడు మంగ శ్రీకాంత్, మండల అధ్యక్షుడు కుర్సింగ బాబురావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, గ్రామ పటేల్ చిక్రం భీము, కోవ గణపతి, సుర్పం రామకృష్ణ, పెంద్రం జగన్, చిక్రం రాందాస్, పెంద్రం తిరుపతి, చిక్రం రమేష్, కోవ వినోద్ తదితరులు పాల్గొన్నారు.తుడుం దెబ్బ మంచిర్యాల జిల్లా, కాసిపేట మండల నాయకులు, వివిధ ఆదివాసీ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, గ్రామ పెద్దలు, యువత, ఆదివాసీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కుంరం భీం కు ఘన నివాళులర్పించారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ఆదివాసీ హక్కుల సాధనకు ఐక్యంగా ముందుకు సాగాలని పలువురు పిలుపునిచ్చారు.

21 సిక్సర్లతో విరుచుకుపడ్డ కివీస్ బ్యాటర్.. లిస్ట్-ఏ క్రికెట్‌లో రికార్డు ఇన్నింగ్స్



న్యూజిలాండ్ యువ బ్యాటర్ బెవాన్ జాకబ్స్ దేశవాళీ క్రికెట్‌లో విధ్వంసకర ఇన్నింగ్స్‌తో చరిత్ర సృష్టించాడు. ఫోర్డ్ ట్రోఫీలో భాగంగా గురువారం ఆక్లాండ్ తరఫున ఒటాగోతో జరిగిన మ్యాచ్‌లో కేవలం 137 బంతుల్లోనే అజేయంగా 202 పరుగులు సాధించాడు. ఇందులో ఏకంగా 21 సిక్సర్లు బాదాడు. దీంతో లిస్ట్-ఏ క్రికెట్‌లో ఒక ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన న్యూజిలాండ్ బ్యాటర్‌గా రికార్డు నెలకొల్పాడు. ప్రపంచ రికార్డుకు మాత్రం మరో రెండు సిక్సర్ల దూరంలో నిలిచాడు. నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన 28 ఏళ్ల జాకబ్స్.. తన తొలి లిస్ట్-ఏ సెంచరీని డబుల్ సెంచరీగా మలిచాడు. 137 బంతుల్లోనే 200 పరుగుల మైలురాయిని అందుకున్నాడు. అతడి ఇన్నింగ్స్‌లో ఏడు ఫోర్లు, 21 సిక్సర్లు ఉన్నాయి. ఈ ప్రదర్శనతో న్యూజిలాండ్ తరఫున లిస్ట్-ఏ ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాడిగా నిలిచాడు. లిస్ట్-ఏ క్రికెట్‌లో ఒక ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన ప్రపంచ రికార్డు ఆస్ట్రేలియాకు చెందిన డార్సీ షార్ట్ పేరిట ఉంది. 2018లో సిడ్నీలో వెస్ట్రన్ ఆస్ట్రేలియా తరఫున క్వీన్స్‌లాండ్‌పై ఆడుతూ 148 బంతుల్లో 257 పరుగులు చేసిన షార్ట్.. 23 సిక్సర్లు బాదాడు. జాకబ్స్ 21 సిక్సర్లతో ఆ రికార్డుకు చేరువయ్యాడు. జాకబ్స్ అజేయంగా చేసిన 202 పరుగులు ఫోర్డ్ ట్రోఫీలో ఆక్లాండ్ ఏసెస్ తరఫున అత్యధిక వ్యక్తిగత స్కోరుగా నమోదయ్యాయి.

తొంబర్రావుపేటలో VDC పెత్తనం?



- బెల్టు షాపులు మాత్రమే తమ్స్ అప్ కూల్ డ్రింక్స్ అమ్ముకునే అనుమతి
- ఇతర షాపులు అమ్మితే భారీగా జరిమానాలు
- చూసిన వారికి నజరానా అమ్మిన వారికి భారిగా జరిమానాలు
- దబ్బులు ఇవ్వకుంటే గ్రామ బహిష్కరణా?
- తమ్స్ అప్ ఇతర కూల్ డ్రింక్స్ నుంచి మంచినీళ్ల బాటిళ్లు వరకు వ్యాపారులపై ఆంక్షలంటూ ఆరోపణలు!
- గ్రామంలో సమాంతర పాలన సాగుతోందా?
- ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా గ్రామస్థుల పై ఆంక్షలు విధించే ఎణజ కి అధికారం ఎవరిచ్చారు?

మన మీ వార్త నవంబర్ 12 స్టేట్ కో ఆర్డినేటర్ హైదరాబాదు

గ్రామ అభివృద్ధి పేరుతో ఏర్పడిన విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీ వ్యవస్థ కొన్ని గ్రామాల్లో వివాదాలకు కేంద్రబిందువుగా మారుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ మేడిపల్లి మండలం తొంబర్రావుపేట గ్రామ పంచాయతీ పరిధిలో ఎణజ వ్యవహారశైలిపై స్థానికంగా పలు అభ్యంతరాలు వ్యక్తమవుతున్నట్లు సమాచారం.

డబ్బులు ఇవ్వకుంటే బహిష్కరణేనా?

గ్రామ ఎణజ నిర్ణయించిన మొత్తంలో డబ్బులు చెల్లించకపోతే సామాజికంగా బహిష్కరిస్తామనే తరహా



బెదిరింపులు చేస్తున్నారన్నది ప్రధాన ఆరోపణ. గ్రామ అభివృద్ధి కొరకు గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా విరాళాలు ఇవ్వడం వేరు.. బలవంతంగా డబ్బులు వసూలు చేయడం వేరు. ప్రజలపై ఒత్తిడి తీసుకొచ్చి డబ్బులు వసూలు చేసే అధికారం ఏ కమిటీకి ఉంది?

గ్రామంలో వ్యాపారాలపై VDC ఆంక్షలా?

మరోవైపు గ్రామంలోని కొన్ని బెల్ట్ షాపుల్లో మాత్రమే థమ్స్ అప్, ఇతర కూల్ డ్రింక్స్, మంచినీటి బాటిళ్లు విక్రయించాలనే నిబంధనలు విధిస్తున్నారన్న ఆరోపణలు చర్చనీయాంశంగా మారాయి.

ఇతర కిరాణా దుకాణాల యజమానులు అదే వస్తువులు విక్రయిస్తే భారీగా జరిమానాలు విధిస్తామంటూ హెచ్చరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

అసలు గ్రామంలోని ఏ దుకాణంలో ఏ వస్తువు అమ్ముకోవాలో నిర్ణయించే అధికారం VDCకి ఉందా? వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వ్యాపారం చేసుకోవడానికి స్వేచ్ఛ లేదా?

గ్రామంలో చట్టం కంటే ఎణజ పెద్దదా?

గ్రామ అభివృద్ధి కోసం కమిటీలు ఏర్పాటు చేసుకోవడం తప్పు కాదు. కానీ ఆ కమిటీల పేరుతో ప్రజలపై బలవంతపు వసూళ్లు, బెదిరింపులు, వ్యాపారాలపై అనధికారిక ఆంక్షలు, సామాజిక బహిష్కరణలు విధించడం జరిగితే అది తీవ్రంగా పరిశీలించాల్సిన అంశం.

గ్రామంలో గ్రామపంచాయతీ ఉంది. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు ఉన్నారు. ప్రభుత్వ అధికారులు ఉన్నారు. పోలీసు వ్యవస్థ ఉంది. న్యాయస్థానాలు ఉన్నాయి.

మరి వీటన్నింటికీ అతీతంగా వ్యవహరించే అధికారం VDC లకు ఎవరిచ్చారు?



పోలీసు శాఖ స్పందించాలి.. అధికార యంత్రాంగం మేల్కోవాలి!

తొంబర్రావుపేటలో వస్తున్న ఆరోపణలపై పోలీసులు సమగ్ర విచారణ జరిపించాలని బాధిత కుటుంబాలు వ్యాపార కుటుంబాలు కోరుతున్నారు. బాధిత వ్యాపారులకు, కుటుంబాలకు రక్షణ కల్పించాలి. బలవంతపు వసూళ్లు, బెదిరింపులు, అక్రమ జరిమానాలకు పాల్పడినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

ప్రజాస్వామ్య దేశంలో గ్రామ అభివృద్ధి కమిటీలు ప్రజలకు సేవ చేయాలి తప్ప ప్రజలపై పెత్తనం చెలాయించకూడదు.

గ్రామాల్లో చట్టవిరుద్ధంగా పనిచేసే కమిటీలపై ప్రభుత్వం, పోలీసు శాఖ, న్యాయ వ్యవస్థ దృష్టి సారించాలి. ప్రజల హక్కులను కాపాడాలి.

ఇలాంటి వ్యవహారాలపై ఏ చట్టాల కింద కేసులు నమోదు కావచ్చు?

2024 జూలై 1 నుంచి అమల్లో ఉన్న భారతీయ న్యాయ సంహిత ప్రకారం, ఆరోపణలకు సంబంధించిన వాస్తవాలు నిరూపితమైతే బలవంతపు వసూళ్లు నేరపూరిత బెదిరింపులు ఇలా ప్రతి నేరానికి అవసరమైన చట్టపరమైన అంశాలు, ఆధారాలు సేకరించి కఠినంగా వ్యవహరించాలని బాధితులు విజ్ఞప్తి చేశారు

మహారాష్ట్రలో సామాజిక బహిష్కరణ ను నేరంగా పరిగణించే ప్రత్యేక చట్టం అమలు లో ఉంది. అయితే అది మహారాష్ట్ర రాష్ట్ర చట్టం. తెలంగాణలో అదే చట్టాన్ని నేరుగా ప్రయోగించలేరు. అందువలన మహారాష్ట్ర ప్రభుత్వం తరహా తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రత్యేక చట్టం అమలు చేయాలని బాధిత కుటుంబాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు

హనుమకొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనల ఖరారుపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

మన మీ వార్త నవంబర్ 12 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి 01.11.2026ను అర్హత తేదీగా తీసుకొని నిర్వహిస్తున్న డి నోవో ఓటరు జాబితాల తయారీ కార్యక్రమంలో భాగంగా పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనల ఖరారుకు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులతో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి సమావేశాన్ని గురువారం నిర్వహించారు.

ఈ సమావేశంలో హనుమకొండ, పరకాల రెవెన్యూ డివిజన్ల పరిధిలోని వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించిన ప్రతిపాదిత పోలింగ్ స్టేషన్ల జాబితాను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేసి, భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం రూపొందించిన ప్రతిపాదనలను అదనపు కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు.ప్రస్తుత ప్రతిపాదనల ప్రకారం జిల్లాలో మొత్తం 117 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఇందులో 84 ప్రస్తుతం ఉన్న పోలింగ్ కేంద్రాలు , 33 కొత్తగా ప్రతిపాదించిన పోలింగ్ కేంద్రాలు, 6 ప్రదేశ మార్పులు, 10 నామకరణ మార్పులు ఉన్నాయని, ఈ పోలింగ్ కేంద్రాలలో



సుమారు 66,922 మంది పట్టభద్రుల ఓటర్లకు సేవలందించేలా ప్రణాళిక రూపొందించినట్లు వివరించారు. సాధారణ ఓటర్ల ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఖ×=-2026) కార్యక్రమంలో భాగంగా, గైర్హాజరు, శాశ్వతంగా నివాసం మార్చుకున్నవారు, మరణించినవారు, నకిలీ నమోదులు తదితర కారణాల వల్ల పంపిణీ చేయలేకపోయిన ఎన్యుమరేషన్ ఫారాల (ఖజుఖీం) విషయమై కూడా సమావేశంలో చర్చించారు. జిల్లా అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ డి నోవో ఓటరు జాబితాల తయారీ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడంలో రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని కోరారు.

ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎండి.



నేహాల్, బీఆర్ఎస్ నుండీ బి. ప్రవీణ్ కుమార్, బీజేపీ తరపున రావు అమరేందర్ రెడ్డి, సిపిఐ (ఎం)నుండి జి. ప్రభాకర్ రెడ్డి, వైఎస్ఆర్సీపీ తరపున ఎన్. రజినీకాంత్, ఏఐఎంఐఎం నుండి సయ్యద్ ఫైజుల్లా, బీఎస్పీ నుండి అంబాల ప్రశాంత్, టీడీపీ తరపున కుసుమ శ్యాం సుందర్, హాజరై తమ అభిప్రాయాలను వెల్లడించారు.

ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ పవన్, హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు,

విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి



- పాఠశాలలు, వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి: కలెక్టర్ కుమార్ దీపక్

కాసిపేట, నవంబర్ 12:(మన మీ వార్త మండల ప్రతినిధి)

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. గురువారం కాసిపేట మండలంలో పర్యటించిన ఆయన వివిధ అభివృద్ధి పనులతో పాటు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, దేవాపూర్ బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి వసతులను పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు.





పాఠశాలల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరగా పూర్తి చేయాలని, విద్యార్థులకు అవసరమైన పడకలను వెంటనే సమకూర్చాలని ఆదేశించారు. వంటశాలలు, భోజనశాలలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పించాలని తెలిపారు.



అనంతరం పెద్దాపూర్ గ్రామంలో కొనసాగుతున్న భూ పునఃసర్వే పనులను నాయబ్ తహసీల్దార్ అంజయ్యతో కలిసి పరిశీలించారు. సర్వే సిబ్బంది ఉదయం నుంచే క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభించి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. సిబ్బందికి అవసరమైన సహకారం అందించాలని అధికారులను ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అక్రమ భూ ఆక్రమణలకు అవకాశం కల్పించవద్దని స్పష్టం చేశారు.

దేవాపూర్ బాలికల ఆశ్రమ పాఠశాలలో వంటశాల, తరగతి గదులు, వసతి గదులను పరిశీలించి విద్యార్థులతో భోజనం, ఇతర సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సెలవుల అనంతరం విద్యార్థులందరూ తిరిగి పాఠశాలలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ పర్యటనలో సంబంధిత అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ జిల్లా.ప్రతి ఒక్కరికి నాణ్యమైన వేగవంతమైన నిరంతర వైద్య సేవలు అందించాలి.

- వైద్య ఆరోగ్యశాఖ పై సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించిన :: జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్



మన మీ వార్త నవంబర్ 12 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

గురువారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ తో కలిసి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ వైద్య ఆరోగ్యశాఖ పై సుదీర్ఘమైన సమీక్షా సమావేశం నిర్వహించారు,

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సామాన్య ప్రజలకు, ప్రతి ఒక్కరికి ప్రజా వైద్యం ఎలాంటి ఆటంకం లేకుండా అందజేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ ఆరోగ్య కార్యక్రమాల పథకాలను క్షేత్రస్థాయిలో షెడ్యూలు ప్రకారం నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, మాతా శిశు సంరక్షణ పథకం, చిన్నపిల్లలకు సంబంధించిన ఎమునైజేషన్, ఎన్సి డి బీపీ, షుగర్, టీబి ముక్త్ భారత్ కింద వంద శాతం లక్ష్యాలను చెల్లించాలన్నారు, లెప్రసి, 102 వెకిల్ వినియోగం ద్వారా క్షేత్రస్థాయిలో అమ్మ ఒడి కార్యక్రమంలో ద్వారా గర్భిణీలను చిన్నపిల్లలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు, జిల్లా కేంద్రానికి తీసుకురావడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లాలోని 6 ఆరోగ్య మహిళా కేంద్రాల ద్వారా మహిళలకు అందించే సేవలను క్యాన్సర్ సంబంధిత అన్ని వ్యాధుల నివారణపై విస్తృతంగా క్షేత్రస్థాయిలో మహిళలను స్క్రీనింగ్ చేసి సేవలను అందించాలన్నారు, పౌష్టిక ఆహారం లోపం కలిగిన శ్యామ్ మామ్ పిల్లలను గుర్తించి వారికి పౌష్టికి ఆహారం ఆగి సేవలను అందించాలన్నారు, ఆర్ బి ఎస్ కే టీములు 18 సంవత్సరాల లోపు పిల్లలకు కంటి చూపు పై క్యాంపులు నిర్వహించాలన్నారు, కంటి పొరలకు సంబంధించిన చికిత్సలు చేయాలన్నారు, జిల్లా ఆస్పత్రిలో క్యాన్సర్ పేషెంట్ల చికిత్స కోసం కీమోథెరపీ వార్డును ఏర్పాటు చేయడం జరిగిందని సంబంధిత పేషంట్లను చికిత్స నిమిత్తం సిఫారసు చేయాలన్నారు, టి హబ్ ద్వారా ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్సలు అందించాలన్నారు, రక్త నిధి కేంద్రం రక్త నిధి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు,జిల్లాలోని హెచ్ఐవి పేషెంట్లను గుర్తించి ఐ సి టి సి సేవలను అందించాలన్నారు,ప్రత్యేక వాహనం ద్వారా పక్షవాతం తదితర వ్యాధులు వచ్చిన వారికి ప్రతిరోజు క్షేత్రస్థాయిలో చికిత్సలు అందించాలన్నారు,జిల్లాలోని ఎన్సీడీసీ కేంద్రాలలో హైపర్ టెన్షన్ పేషెంట్లను గుర్తించి చికిత్సలు అందించాలన్నారు,మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు, చిన్నపిల్లలకు వ్యాక్సినేషన్ తదితర క్షేత్రస్థాయి వైద్య పరీక్షలు అందించడంలో జిల్లా ముందు వరుసలో ఉంచాలని తెలిపారు,

ప్రస్తుతం ఎన్ హెచ్ ఎం సిబ్బంది స్ట్రైక్ లో ఉన్నందున జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల ప్రణాళిక ప్రకారం వైద్య సేవలు అందించడం జరుగుతుందని మరింత వేగంగా సేవలను అందించాలని ఆమె అన్నారు,

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కల్తీ ఆహారం విక్రయిస్తున్న హోటల్స్ ను వెంటనే సీజ్ చేయాలి



- ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న హోటల్ యాజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలి

మన మీ వార్త నవంబర్ 12 స్టేట్ కో ఆర్డినేటర్ హైదరాబాదు

కరీంనగర్ జిల్లాలోని కొన్ని హోటళ్లలో నాణ్యత లేని, కల్తీ ఆహార పదార్థాలను ప్రజలకు విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నట్లు వస్తున్న ఆరోపణలపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఐవైఎఫ్ నగర సమితి ఆధ్వర్యంలో ఫుడ్ సేఫ్టీ అధికారి రోహిత్ రెడ్డికి ఏఐవైఎఫ్ తరపున నగర ప్రధాన కార్యదర్శి కాల్వ శ్రీనివాస్ యాదవ్ వినతి పత్రం అందజేశారు

ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ నగర ప్రధాన కార్యదర్శి కాల్వ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ హోటళ్లలో తయారు చేస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేయకుండా నిర్లక్ష్యం వహించడం వల్ల ప్రజలు అనారోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందని ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించాల్సిన బాధ్యత హోటల్ యాజమాన్యాలపై ఉందన్నారు.

ఫుడ్ సేఫ్టీ అధికారులు వెంటనే సంబంధిత హోటల్‌లో తనిఖీలు నిర్వహించి, ఆహార నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపించాలని కల్తీ ఆహారం విక్రయిస్తున్నట్లు నిర్ధారణ అయితే సంబంధిత హోటల్‌ను తక్షణమే సీజ్ చేసి, యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అలాగే జిల్లాలోని అన్ని హోటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించి నిబంధనలు పాటించని హోటళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేశీదుకు అధికారులు నిర్లక్ష్యం వహించకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఏఐవైఎఫ్ నగర సమితి వైపున కోరారు.

ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చెంచల మురళి, నగర సహాయ కార్యదర్శి జువ్వాజి తిరుపతి,రాజు తదితరులు పాల్గొన్నారు.

బంగాళాఖాతంలో మరో అల్పపీడనం..

హైదరాబాద్: వరుస తుపాన్ల ప్రభావం నుంచి ఆంధ్రప్రదేశ్, ఒడిశా తీర ప్రాంతాలు ఇప్పుడిప్పుడే కోలుకుంటుండగా.. బంగాళాఖాతంలో మరో వాతావరణ వ్యవస్థ ఏర్పడే సూచనలు ఆందోళన కలిగిస్తున్నాయి. దక్షిణ అండమాన్ సముద్రం పరిసరాల్లో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం ప్రభావంతో నవంబర్ 13 నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ అంచనాలు సూచిస్తున్నాయి. ఇది మరింత బలపడి నవంబర్ 14 నాటికి తీవ్ర అల్పపీడనంగా, 15 నాటికి వాయుగుండంగా మారే అవకాశముంది. అయితే ఇది తుపానుగా మారుతుందా? ఏ దిశగా పయనిస్తుంది? ఎక్కడైనా తీరం దాటుతుందా? అనే అంశాలపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

నవంబర్ 15న వాయుగుండంగా మారే ఛాన్స్

భారత వాతావరణ శాఖ (ఐఎండీ) నవంబర్ 12న విడుదల చేసిన తాజా బులెటిన్ ప్రకారం.. దక్షిణ అండమాన్ సముద్రం, పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం ప్రభావంతో నవంబర్ 13న ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుంది. ఇది నవంబర్ 14 నాటికి మరింత బలపడి, నవంబర్ 15 నాటికి దక్షిణ బంగాళాఖాతంలోని మధ్య ప్రాంతాల్లో వాయుగుండంగా మారే అవకాశం ఉంది. అనంతరం ఉత్తర దిశగా కదులుతూ మరింత బలపడే సూచనలున్నాయి. అయితే దీని తీవ్రత, ప్రయాణ మార్గంపై వివిధ వాతావరణ నమూనాల మధ్య భిన్నమైన అంచనాలు ఉన్నాయని ఐఎండీ పేర్కొంది.

ప్రైవేట్ వాతావరణ సంస్థ స్కైమెట్ అంచనాల ప్రకారం.. సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు, గాలుల అనుకూలత కారణంగా ఈ వ్యవస్థ తుపానుగా మారే అవకాశాన్ని కొట్టిపారేయలేం. ఒకవేళ తుపానుగా రూపాంతరం చెందితే దీనికి ఇరాన్ సూచించిన 'అక్వాన్' అనే పేరు పెట్టనున్నారు.

ఏపీ, తమిళనాడు తీరాల వైపు పయనం?

వాతావరణ నమూనాల ప్రకారం ఈ వ్యవస్థ ఆంధ్రప్రదేశ్, తమిళనాడు తీరాల వైపు కదిలే అవకాశం ఒకటిగా కనిపిస్తోంది. మరో అంచనా ప్రకారం నైరుతి బంగాళాఖాతంలోకి ప్రవేశించి దిశ మార్చుకుని సముద్రంలోనే తిరోగమించవచ్చు. మయన్మార్ తీరం వైపు



వెళ్లే అవకాశాన్ని కూడా కొన్ని నమూనాలు సూచిస్తున్నాయి. అయితే ఏ మార్గంలో పయనిస్తుందనే విషయంలో ఇప్పటికీ ఏకాభిప్రాయం లేదు. తుపానుగా మారడం, తీరం దాటడం వంటి అంశాలపై అధికారిక నిర్ధారణ వచ్చే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ నిపుణులు సూచిస్తున్నారు.

ాాఎఎవ్ ఔఱ్ష్ట్రవతీం1

దక్షిణాది రాష్ట్రాలకు వర్ష సూచన

బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్పపీడనంతో దక్షిణాది రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశముంది. ఐఎండీ తాజా అంచనాల ప్రకారం:

- ఆంధ్రప్రదేశ్, యానాం: నవంబర్ 14 నుంచి 16 వరకు అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉంది.
- తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్: నవంబర్ 12 నుంచి 14 వరకు అక్కడక్కడా వర్షాలు, నవంబర్ 15న విస్తృత ప్రాంతాల్లో వర్షాలు కురిసే సూచనలున్నాయి. నవంబర్ 16న కూడా వర్షాలు పడవచ్చు.
- కేరళ, మాహే: నవంబర్ 15 వరకు అక్కడక్కడా వర్షాలు, 16న విస్తృత ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది.
- రాయలసీమ: నవంబర్ 14 నుంచి 16 వరకు అక్కడక్కడా వర్షాలు పడొచ్చు.
- అండమాన్ నికోబార్ దీవులు: నవంబర్ 12 నుంచి 18 వరకు విస్తృతంగా వర్షాలు కురిసే సూచనలున్నాయి. కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కూడా పడవచ్చు.

తమిళనాడు, పుదుచ్చేరి ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలుల ప్రభావం ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

మత్స్యకారులకు అప్రమత్తత సూచనలు

బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడే క్రమంలో సముద్రం అల్లకల్లోలంగా మారే అవకాశం ఉంది. నవంబర్ 14, 15 తేదీల్లో అండమాన్ సముద్రం, ఆగ్నేయ బంగాళాఖాతంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచి, గరిష్ఠంగా 60 కిలోమీటర్ల వేగాన్ని అందుకోవచ్చని ఐఎండీ అంచనా వేసింది. సముద్రం అలజడిగా ఉండే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాల్లోని మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని హెచ్చరించింది.

హిమాలయ ప్రాంతాల్లో వర్షాలు, మంచు

మరోవైపు పశ్చిమ విక్షోభం ప్రభావంతో జమ్మూ కశ్మీర్, లడఖ్, హిమాచల్ ప్రదేశ్ ప్రాంతాల్లో వర్షాలు, ఎత్తయిన పర్వత ప్రాంతాల్లో మంచు కురిసే అవకాశముంది. ఉత్తరాఖండ్‌లోనూ అక్కడక్కడా వర్షాలు పడొచ్చు. అరుణాచల్ ప్రదేశ్, అసోం, మేఘాలయ ప్రాంతాల్లో కూడా నవంబర్ 12 నుంచి 17 మధ్య వర్ష సూచనలు ఉన్నాయి.

ఉత్తరాదిలో ఇంకా మొదలుకాని చలి తీవ్రత

నవంబర్ రెండో వారం కొనసాగుతున్నప్పటికీ ఉత్తర, మధ్య భారతదేశంలోని పలు ప్రాంతాల్లో చలి తీవ్రత ఆశించిన స్థాయిలో పెరగలేదు. కొన్ని ప్రాంతాల్లో పగటిపూట ఉష్ణోగ్రతలు ఇంకా అధికంగానే నమోదవుతున్నాయి. అయితే హిమాలయ ప్రాంతాల్లో వాతావరణ మార్పులు, పశ్చిమ విక్షోభాల ప్రభావంతో రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతల్లో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది.

మొత్తంగా.. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనున్న నేపథ్యంలో దక్షిణాది రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా ఏపీ, తమిళనాడు తీర ప్రాంతాల ప్రజలు వాతావరణ శాఖ తాజా హెచ్చరికలను గమనిస్తూ ఉండాలి. ప్రస్తుతానికి తుపాను తీరం దాటే ప్రాంతంపై ఎలాంటి తుది నిర్ధారణ లేదు.

శత్రువుకు కోలుకునే అవకాశం ఇవ్వొద్దు..

న్యూఢిల్లీ: మారుతున్న ప్రపంచ యుద్ధ పరిస్థితులకు అనుగుణంగా భారత త్రివిధ దళాలు తమ రక్షణ, దాడి సామర్థ్యాలను మరింత బలోపేతం చేసుకోవాలని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సూచించారు. శత్రువుకు కోలుకునేందుకు, ప్రతిస్పందించేందుకు అవకాశం ఇవ్వకుండా సమర్థవంతంగా ఎదురుదాడి చేసే సామర్థ్యాన్ని పెంచుకోవాలని పిలుపునిచ్చారు. అదే సమయంలో శత్రువుల నుంచి ఎదురయ్యే ఆకస్మిక దాడులను ముందుగానే గుర్తించి తిప్పికొట్టేలా నిఘా వ్యవస్థలను పటిష్ఠం చేసుకోవాలని స్పష్టం చేశారు. ఢిల్లీలో నిర్వహించిన భారత వైమానిక దళ (ఐఏఎఫ్) కమాండర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆధునిక యుద్ధ రంగంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు, భవిష్యత్ రక్షణ వ్యూహాలు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై కీలక సూచనలు చేశారు.

యుద్ధ రంగంలో కొత్త సవాళ్లు

ప్రస్తుత యుద్ధాలు సంప్రదాయ సరిహద్దులకే పరిమితం కావడం లేదని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్, సైబర్ దాడులు, అంతరిక్ష రంగాల్లోనూ యుద్ధ కార్యకలాపాలు విస్తరిస్తున్నాయని వివరించారు. ఈ నేపథ్యంలో క్షిపణులు, డ్రోన్లు, అధునాతన ఆయుధ వ్యవస్థల వినియోగం కీలకంగా మారిందన్నారు. అభివృద్ధి చెందుతున్న యుద్ధ రంగాలకు అనుగుణంగా ప్రత్యేక వ్యూహాలు, కార్యాచరణ విధానాలను రూపొందించుకోవాలని సూచించారు.

డ్రోన్ల దాడులను ఎదుర్కొనేలా సిద్ధం కావాలి

రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయెల్-హమాస్ ఘర్షణలను ప్రస్తావించిన రక్షణ మంత్రి.. ఆధునిక యుద్ధాల్లో డ్రోన్లు, గగనతల రక్షణ వ్యవస్థలు ఎంత కీలకంగా మారాయో వివరించారు. ఆత్మాహుతి డ్రోన్లు, నిఘా డ్రోన్లు, డ్రోన్ వ్యతిరేక కార్యకలాపాలు సైనిక బలగాలకు కొత్త సవాళ్లను విసురుతున్నాయని చెప్పారు. వీటిని సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రత్యేక కౌంటర్ డ్రోన్ విధానాలను అభివృద్ధి చేయాలని సూచించారు.

ఆపరేషన్ సింధూర్‌పై ప్రశంసలు

ఆపరేషన్ సింధూర్ సమయంలో భారత త్రివిధ దళాలు ప్రదర్శించిన సమన్వయం, పరస్పర సహకారాన్ని రాజ్‌నాథ్ సింగ్ ప్రత్యేకంగా ప్రశంసించారు. ఆపరేషన్ సమయంలో, ఆ తర్వాత కూడా భారత వైమానిక దళం అనుసరించిన వ్యూహాలు, కార్యాచరణ విధానాలు సమర్థంగా ఉన్నాయని అభినందించారు. అప్పగించిన బాధ్యతలను విజయవంతంగా నిర్వహించడంలో వాయుసేన సిబ్బంది ప్రదర్శించిన వృత్తి నైపుణ్యం, సంయమనం, విచక్షణ ప్రశంసనీయమని పేర్కొన్నారు.

సాంకేతిక నైపుణ్యాలకు ప్రాధాన్యం

భవిష్యత్ యుద్ధాల్లో కేవలం యుద్ధ విమానాల సంఖ్య మాత్రమే విజయాన్ని నిర్ణయించదని రక్షణ మంత్రి స్పష్టం చేశారు. సాంకేతిక పరిజ్ఞానం, వేగవంతమైన నిర్ణయాలు, కచ్చితమైన ప్రణాళికలు, సమర్థవంతమైన కార్యాచరణ కూడా కీలకమని చెప్పారు. కొత్తగా చేరుతున్న యువ సిబ్బందిలో ఉన్న సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. సిబ్బందికి ఆధునిక సాంకేతికతలపై నిరంతర శిక్షణ అందించాలని ఐఏఎఫ్‌కు పిలుపునిచ్చారు.

త్రివిధ దళాల మధ్య సమన్వయమే కీలకం

భవిష్యత్ రక్షణ వ్యూహాల్లో సైన్యం, నౌకాదళం, వైమానిక దళం మధ్య సమన్వయం మరింత బలోపేతం కావాలని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఉమ్మడి కార్యాచరణ, సమగ్ర ప్రణాళికల ద్వారానే మారుతున్న భద్రతా సవాళ్లను సమర్థంగా ఎదుర్కోగలమని పేర్కొన్నారు. విధానపరమైన నిర్ణయాల్లో సాయుధ దళాల సూచనలు, అనుభవాలను పరిగణనలోకి తీసుకోవడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు.

మొత్తంగా.. ఆధునిక సాంకేతికత, నిఘా వ్యవస్థలు, డ్రోన్ వ్యతిరేక సామర్థ్యాలు, త్రివిధ దళాల సమన్వయానికి ప్రాధాన్యం ఇస్తూ భారత రక్షణ వ్యవస్థను భవిష్యత్ సవాళ్లకు సిద్ధం చేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాజ్‌నాథ్ సింగ్ ప్రసంగం స్పష్టం చేసింది.

వ్యవసాయ రంగంలో ఆధునిక విప్లవం రావాలి..
అప్పుడే వికసిత్ భారత్ సాధ్యం

న్యూఢిల్లీ: వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించి, సాగు విధానాలను సాంకేతికతతో అనుసంధానం చేసి, రైతులను ఆర్థికంగా బలోపేతం చేసినప్పుడే వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించగలమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. వ్యవసాయం కేవలం ఆహార ఉత్పత్తికే పరిమితం కాదని, దేశ ఆర్థిక వ్యవస్థకు, సంస్కృతికి, గ్రామీణ సామాజిక జీవితానికి వెన్నెముకగా నిలుస్తోందని పేర్కొన్నారు. గురువారం నిర్వహించిన భారత్ అగ్రికల్చర్ కాన్ఫరెన్స్‌లో ఆయన ప్రసంగిస్తూ వ్యవసాయ రంగంలో సాధించిన పురోగతిని వివరించారు. రైతుల ఆదాయాన్ని పెంచడంతో పాటు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, కొత్త సాగు పద్ధతులు, అనుబంధ రంగాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు.

దశాబ్దంలో నాలుగు శాతానికి పైగా వ్యవసాయ వృద్ధి

ఎర్రకోట నుంచి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చేసిన ప్రసంగాన్ని గుర్తుచేసిన ప్రధాని మోదీ.. వికసిత్ భారత్ నిర్మాణానికి తాను గుర్తించిన ఏడు ప్రధాన బలాల్లో వ్యవసాయం కూడా ఒకటని తెలిపారు. గత దశాబ్దంలో దేశ వ్యవసాయ రంగం సగటున నాలుగు శాతానికి పైగా వృద్ధి సాధించిందని చెప్పారు. స్వాతంత్ర్యం తర్వాత ఇంతటి వృద్ధిని సాధించిన తొలి దశాబ్దం ఇదేనని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం గణనీయంగా తగ్గిందని, ప్రపంచ బ్యాంకు ఇటీవల విడుదల చేసిన అధ్యయనాన్ని ప్రస్తావిస్తూ గత 12 నుంచి 13 ఏళ్లలో భారత్‌లో సుమారు 50 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని వివరించారు. రైతులు, వ్యవసాయ కూలీల జీవన ప్రమాణాలు మెరుగుపడటం ఈ మార్పులో కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు.

వ్యవసాయ ఎగుమతుల్లో భారత్ సత్తా

భారత్ నుంచి ప్రతి సంవత్సరం రూ.4 లక్షల కోట్లకు పైగా



విలువైన వ్యవసాయ ఉత్పత్తులు విదేశాలకు ఎగుమతి అవుతున్నాయని మోదీ తెలిపారు. పాలు, పప్పుధాన్యాలు, జనపనార, బియ్యం, చిరుధాన్యాల ఉత్పత్తిలో ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో ఉందని చెప్పారు. గోధుమలు, పత్తి, పండ్లు, కూరగాయల ఉత్పత్తిలో రెండో స్థానంలో కొనసాగుతోందని వివరించారు. చేపల ఉత్పత్తిలోనూ ప్రపంచంలో రెండో స్థానంలో ఉన్నామని పేర్కొన్నారు.

ఈ గణాంకాలు కేవలం ఉత్పత్తి వివరాలు మాత్రమే కాదని, భారతీయ రైతుల సామర్థ్యానికి నిదర్శనమని ప్రశంసించారు. వ్యవసాయ ఎగుమతుల పెరుగుదలతో రైతులకు అంతర్జాతీయ మార్కెట్లలో అవకాశాలు విస్తరిస్తున్నాయని తెలిపారు.

అనుబంధ రంగాల్లోనూ అద్భుత పురోగతి

వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమ, కోళ్ల పెంపకం, మత్స్య సంపద, తేనెటీగల పెంపకం, ఉద్యానవన రంగాల్లోనూ గత పదేళ్లలో గణనీయమైన వృద్ధి నమోదైందని ప్రధాని వివరించారు.

పాల ఉత్పత్తి: గత పదేళ్లలో దాదాపు 70 శాతం పెరుగుదల.
గుడ్ల ఉత్పత్తి: సుమారు 90 శాతం వృద్ధి.
మత్స్య ఉత్పత్తి: రెట్టింపునకు పైగా పెరుగుదల.
తేనె ఉత్పత్తి: 80 వేల టన్నుల నుంచి 1.50 లక్షల టన్నులకు పెరుగుదల.

తేనెటీగల పెంపకం ద్వారా దేశంలో స్వీట్ రివల్యూషన్‌కు కొత్త అవకాశాలు ఏర్పడ్డాయని మోదీ పేర్కొన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించడం ద్వారా రైతులకు అదనపు ఆదాయ మార్గాలు అందుబాటులోకి వస్తున్నాయని వివరించారు.

రైతుల కోసం డీజిల్ ధరల భారాన్ని తగ్గించాం

పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులు, అంతర్జాతీయంగా ముడి చమురు ధరల పెరుగుదల నేపథ్యంలో రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలను మోదీ ప్రస్తావించారు. ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 70 డాలర్ల నుంచి 122 డాలర్లకు పెరిగిన సమయంలో దేశంలో డీజిల్ ధరలను భారీగా పెంచాల్సిన పరిస్థితి ఏర్పడిందని వివరించారు. అయితే రైతులపై భారం పడకుండా ప్రభుత్వం జోక్యం చేసుకుందని తెలిపారు. డీజిల్ ధర లీటరుకు రూ.50 వరకు పెంచాల్సిన పరిస్థితి ఉన్నప్పటికీ, కేవలం రూ.7 మాత్రమే పెంచి మిగిలిన రూ.43 భారాన్ని ప్రభుత్వం భరించిందని చెప్పారు. పొరుగు దేశాల్లో డీజిల్ ధరలు 40 నుంచి 50 శాతం వరకు పెరిగినప్పటికీ భారత్‌లో ఆ స్థాయిలో పెరగకుండా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం ప్రతి నెలా సుమారు రూ.14 వేల కోట్ల భారాన్ని భరిస్తోందని మోదీ వెల్లడించారు.

రైతుల సాధికారతే ప్రధాన లక్ష్యం

వ్యవసాయాన్ని ఆధునీకరించడంతో పాటు రైతులకు మెరుగైన సాంకేతిక పరిజ్ఞానం అందించడం, సాగు ఖర్చులు తగ్గించడం, పంటలకు మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై దృష్టి పెట్టాలని ప్రధాని సూచించారు. వ్యవసాయ ఉత్పాదకత పెరిగితేనే రైతుల ఆదాయం మెరుగుపడుతుందని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. దేశ అభివృద్ధిలో రైతుల పాత్ర అత్యంత కీలకమని, వ్యవసాయ రంగం బలపడినప్పుడే భారత్ ప్రపంచ ఆర్థిక శక్తిగా ఎదగడంతో పాటు వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోగలదని మోదీ స్పష్టం చేశారు.

లోక్‌సభ స్థానాల పెంపునకు కేంద్రం కసరత్తు..

న్యూఢిల్లీ: మహిళా రిజర్వేషన్ల చట్టం అమలుతో పాటు లోక్‌సభ స్థానాల పెంపునకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లును ఆమోదింపజేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఇందుకోసం పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించే అవకాశాలపై చర్చ జరుగుతోంది. ప్రతిపాదిత బిల్లుకు అవసరమైన మెజారిటీ లభిస్తుందనే ధీమాను ప్రభుత్వ వర్గాలు వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే, బిల్లులోని అంశాలు, సమావేశాల తేదీలు, సంఖ్యాబలంపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.



రాజ్యాంగ సవరణకు మూడింట రెండొంతుల మెజారిటీ

రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే పార్లమెంటులో ప్రత్యేక మెజారిటీ అవసరం. లోక్‌సభలో మొత్తం సభ్యుల సంఖ్యలో సగానికి మించి మద్దతుతో పాటు, ఓటింగ్‌లో పాల్గొని ఓటు వేసిన సభ్యుల్లో మూడింట రెండొంతుల మంది అనుకూలంగా ఓటు వేయాలి. ప్రస్తుతం లోక్‌సభలో మూడు స్థానాలు ఖాళీగా ఉన్న నేపథ్యంలో, అవసరమైన ఓట్ల సంఖ్యపై రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. తమకు కావాల్సిన సంఖ్యాబలం ఉందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.

543 నుంచి 850 వరకు స్థానాల పెంపు?

ప్రస్తుతం లోక్‌సభలో 543 స్థానాలు ఉన్నాయి. నియోజకవర్గాల పునర్విభజన ద్వారా ఈ సంఖ్యను గరిష్ఠంగా 850 వరకు పెంచే ప్రతిపాదన ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మార్పుల ద్వారా పార్లమెంట్‌తో పాటు రాష్ట్రాల శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు మార్గం సుగమం చేయాలన్నది కేంద్రం ఉద్దేశంగా కనిపిస్తోంది. అయితే, స్థానాల పెంపు, నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన తుది విధివిధానాలు ఇంకా ఖరారు కాలేదు.

వర్షాకాల సమావేశాలు ఇంకా ప్రొరోగ్ కాలేదా?

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఆగస్టు 13న నిరవధికంగా వాయిదా పడినప్పటికీ, అధికారికంగా ప్రొరోగ్ చేయలేదనే అంశం ఇప్పుడు ప్రాధాన్యం సంతరించుకుంది. సమావేశాలను ప్రొరోగ్ చేయకుండా కొనసాగించడం వల్ల అదే సెషన్‌లో అదనపు సిట్టింగ్‌లు నిర్వహించే అవకాశం ఉందని రాజ్యాంగ నిపుణులు, రాజకీయ వర్గాలు చర్చిస్తున్నాయి. కొత్త సెషన్‌కు సంబంధించి ముందస్తు నోటీసు అవసరమయ్యే పరిస్థితితో పోలిస్తే, కొనసాగుతున్న సెషన్‌లో అదనపు సమావేశాల నిర్వహణకు తక్కువ వ్యవధిలో ఏర్పాట్లు చేయవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రత్యేక సమావేశాలపై ఊహాగానాలు ఊపందుకున్నాయి.

దక్షిణాది రాష్ట్రాల ఆందోళనలకు పరిష్కార యత్నం?

నియోజకవర్గాల పునర్విభజన జరిగితే జనాభా ప్రాతిపదికన ఉత్తరాది రాష్ట్రాలకు ఎక్కువ సీట్లు, దక్షిణాది రాష్ట్రాలకు తక్కువ ప్రాతినిధ్యం దక్కుతుందనే ఆందోళనలు గత కొంతకాలంగా వ్యక్తమవుతున్నాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకు అన్ని రాష్ట్రాల్లోనూ లోక్‌సభ స్థానాలను సమానంగా 50 శాతం మేర పెంచే ప్రతిపాదనను కేంద్రం పరిశీలిస్తున్నట్లు సమాచారం. దీనివల్ల రాష్ట్రాల మధ్య ప్రస్తుత ప్రాతినిధ్య నిష్పత్తుల్లో పెద్దగా మార్పు రాకుండా చూడవచ్చన్నది ప్రతిపాదన వెనుక ఉద్దేశంగా తెలుస్తోంది.

1971 జనాభా లెక్కల నిష్పత్తి కొనసాగింపుపై చర్చ

గతంలో ఆమోదించిన మహిళా రిజర్వేషన్ చట్టానికి కొనసాగింపుగా, 1971 జనాభా లెక్కల ఆధారంగా రాష్ట్రాల మధ్య ఉన్న లోక్‌సభ స్థానాల నిష్పత్తిని యథాతథంగా కొనసాగించే అంశం కూడా తాజా ముసాయిదాల్లో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఇవి పరిశీలనలో ఉన్న ప్రతిపాదనలు మాత్రమేనని, తుది నిర్ణయం తీసుకోలేదని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

2029 ఎన్నికలే లక్ష్యంగా అడుగులు?

2029 లోక్‌సభ ఎన్నికల నాటికి మహిళా రిజర్వేషన్లను అమల్లోకి తీసుకురావాలని కేంద్రం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం రాజ్యాంగ సవరణ, నియోజకవర్గాల పునర్విభజన, రాష్ట్రాల మధ్య ప్రాతినిధ్య సమతుల్యత వంటి కీలక అంశాలపై ఏకాభిప్రాయం సాధించాల్సి ఉంది. బిల్లుకు పార్లమెంట్‌లో అవసరమైన మద్దతు లభిస్తుందా? దక్షిణాది రాష్ట్రాల అభ్యంతరాలకు కేంద్రం ఎలాంటి పరిష్కారం చూపుతుంది? అన్నది ఇప్పుడు రాజకీయంగా ఆసక్తికరంగా మారింది.

వాషింగ్టన్‌లో కాల్పులు..
వైట్ హౌస్ సమీపంలో మరోసారి కలకలం

అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీలో వైట్ హౌస్ కు సమీపంలో కాల్పుల ఘటన తీవ్ర కలకలం రేపింది. గురువారం ఉదయం నార్త్‌వెస్ట్ డీసీలోని లోగాన్ సర్కిల్ పరిసరాల్లో ఓ దుండగుడు జరిపిన కాల్పుల్లో కనీసం ఐదుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే మెట్రోపాలిటన్ పోలీస్ విభాగం సంఘటనా స్థలానికి చేరుకుని భద్రతను కట్టుదిట్టం చేసింది. ఈ ఘటన 15వ వీధి, పీ వీధి ఎన్‌డబ్ల్యూ కూడలి వద్ద ఉన్న వీడా ఫిట్‌నెస్ సెంటర్, సెయింట్ లూక్స్ ఎపిస్కోపల్ చర్చి సమీపంలో చోటుచేసుకుంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్‌ను రంగంలోకి దించారు. వీరికి ఫెడరల్ ఏజెన్సీ ఏటీఎఫ్ (ూఖీ) సహా ఇతర భద్రతా విభాగాలు సహాయం అందిస్తున్నాయి. పరిస్థితి తీవ్రత దృష్ట్యా లోగాన్ సర్కిల్, డ్యుపాంట్ సర్కిల్ ప్రాంతాల్లోని ప్రజలు ఎవరూ బయటకు రావద్దని, ఇళ్లలోనే సురక్షితంగా ఉండాలని అధికారులు షెల్టర్-ఇన్-ప్లేస్ ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు కిటికీలకు దూరంగా ఉండాలని స్పష్టం చేశారు. ముందుజాగ్రత్త చర్యగా సమీపంలోని పాఠశాలలను లాక్‌డౌన్ చేయడంతో పాటు ప్రధాన రహదారులను పూర్తిగా మూసివేశారు. స్థానిక కౌన్సిల్ సభ్యురాలు బ్రూక్ పింటో మాట్లాడుతూ.. విడా ఫిట్‌నెస్ లోపల, బయట కాల్పులు జరిగినట్లు వెల్లడించారు. జిమ్ లోపల ఉన్న ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. మొదట తుపాకీ శబ్దం వినిపించిందని, ఒక వ్యక్తి కింద పడిపోవడం గమనించామని చెప్పారు. ఆ వెంటనే మరికొన్ని రౌండ్ల కాల్పులు జరగడంతో ప్రజలు ప్రాణభయంతో చేతులు పైకెత్తి బయటకు పరుగులు తీశారని తెలిపారు. నిందితుడు భారీ కాయం కలిగిన శ్వేతజాతీయుడని, బూడిద రంగు చొక్కా ధరించి ఉన్నాడని ప్రాథమిక సమాచారం ద్వారా తెలుస్తోంది. దుండగుడు ఏదైనా భవనంలో నక్కి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

గూఢచర్యం నెపంతో టెక్నాలజీ దిగ్బంధం..
అమెరికాపై నిప్పులు చెరిగిన చైనా

ప్రముఖ చిప్ తయారీ దిగ్గజం ఎన్విడియా సీఈవో జెన్సన్ హువాంగ్‌ను కేంద్రంగా చేసుకుని అమెరికా ఒక కల్పిత 'గూఢచర్యం' కథను తెరపైకి తెచ్చిందని చైనా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది. తమ దేశంపై సాంకేతిక ఆంక్షలను సమర్థించుకునేందుకే వాషింగ్టన్ ఇలాంటి నాటకాలకు తెరలేపిందని బీజింగ్ ఆరోపించింది. చైనా సాధిస్తున్న సాంకేతిక ప్రగతి కేవలం స్వతంత్ర ఆవిష్కరణలు, అంతర్జాతీయ సహకారం ద్వారానే సాధ్యమైందని చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మావో నింగ్ స్పష్టం చేశారు. తమ దేశంపై సాంకేతిక ఆంక్షలు విధించేందుకు అమెరికా ఇలాంటి గూఢచర్య కథలను అల్లడం తక్షణమే ఆపాలని ఆమె హితవు పలికారు. చైనా ప్రతిష్టను దిగజార్చేందుకు అమెరికా చేస్తున్న నిరాధారమైన ఆరోపణలుగా వీటిని ఆమె కొట్టిపారేశారు. న్యూయార్క్ టైమ్స్ కథనం ప్రకారం.. జెన్సన్ హువాంగ్ వివాహేతర సంబంధాన్ని అడ్డం పెట్టుకుని చైనా నిఘా వర్గాలు సమాచారం రాబట్టేందుకు ప్రయత్నించాయని అమెరికా అధికారులు భావిస్తున్నారు. సింగపూర్‌కు చెందిన డేటా సెంటర్ సంస్థ 'మెగాస్పీడ్' మాజీ ఎగ్జిక్యూటివ్ ఆలిస్ హువాంగ్ (హువాంగ్ లే)తో జెన్సన్ హువాంగ్‌కు సంబంధం ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఆమె చైనా ఇంటెలిజెన్స్ కోసం పనిచేశారని, ఎన్విడియా అత్యాధునిక చిప్‌లను చైనాకు చేరవేయడంలో మెగాస్పీడ్ సహకరించిందని అమెరికా అధికారులు అనుమానించారు. అయితే, చిప్‌ల మళ్లింపునకు సంబంధించి వచ్చిన ఆరోపణలపై ఇప్పటికే అంతర్గతంగా దర్యాప్తు జరిపామని, అందులో ఎలాంటి నిజం లేదని తేలిందని ఎన్విడియా స్పష్టం చేసింది. మరోవైపు, వివాహేతర సంబంధం వ్యవహారంలో తాను తప్పు చేశానని జెన్సన్ హువాంగ్ అంగీకరిస్తూ తన భార్యకు, కుటుంబ సభ్యులకు బహిరంగంగా క్షమాపణలు చెప్పారు.

దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం వద్దు

-మొదటిపేజీ తరువాయి

పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. 22ఏ భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇటీవల తీసుకున్న నిర్ణయాల అమలు, దరఖాస్తుల పరిష్కారంలో ఎదురవుతున్న ఇబ్బందులపై సచివాలయంలో మంత్రి సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లు, రిజిస్ట్రార్లతో చర్చించి పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాసనసభలో ఇచ్చిన హామీలకు అనుగుణంగా 22ఏ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టిందని మంత్రి తెలిపారు. జీవో 118, జీవో 76లకు సంబంధించి మెమోలు జారీ చేసినట్లు వెల్లడించారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ, మున్సిపల్ సంస్థల అనుమతులు కలిగిన ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్లకు సంబంధించిన రిజిస్ట్రేషన్లకు మార్గం సుగమం చేసినట్లు పేర్కొన్నారు. అర్బన్ ల్యాండ్ సీలింగ్ (యూఎల్‌సీ) దరఖాస్తుల పరిష్కారం, నాలా ప్రక్రియ పూర్తికాని పట్టా భూముల సమస్యలు, జీవో 59 అమలు వంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసిందని వివరించారు. ఇప్పటివరకు అందిన దరఖాస్తులన్నింటినీ పరిశీలించి, అర్హమైన వాటిని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

జిల్లా స్థాయిలో వారానికోసారి సమీక్ష

22ఏ భూ సమస్యల పరిష్కారంపై జిల్లా స్థాయి అధికారులు ప్రతివారం సమీక్ష నిర్వహించాలని పొంగులేటి ఆదేశించారు. జిల్లా స్థాయిలో పరిష్కరించడానికి వీలుకాని దరఖాస్తులను ఉన్నతస్థాయి కమిటీకి సిఫార్సు చేయాలని సూచించారు. ప్రభుత్వ ఉత్తర్వుల అమలులో నిర్లక్ష్యం వహించవద్దని, దరఖాస్తుదారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని స్పష్టం చేశారు.

యూఎల్‌సీ భూములపై వారం రోజుల్లో నివేదిక

అర్బన్ ల్యాండ్ సీలింగ్ భూములకు సంబంధించి వివిధ కోర్టులు వెలువరించిన తుది తీర్పులు, ప్రభుత్వం తరఫున దాఖలు చేసిన లేదా దాఖలు చేయాల్సిన స్పెషల్ లీవ్ పిటిషన్లు, ఇతర న్యాయపరమైన అంశాలపై వారం రోజుల్లోగా సమగ్ర నివేదిక అందించాలని ఉన్నతస్థాయి కమిటీని మంత్రి ఆదేశించారు. నివేదిక అందిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి యూఎల్‌సీ భూముల క్రమబద్ధీకరణపై తగిన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.



రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో యజమానుల ఇబ్బందులు

యూఎల్‌సీ, అసైన్డ్, వక్ఫ్, భూదాన్, దేవాదాయ భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 24న ప్రత్యేక మెమోరాండం నంబర్ 47934 జారీ చేసింది. అయినప్పటికీ యూఎల్‌సీ పరిధిలో ఉన్నట్లు కొత్తగా గుర్తించిన కొన్ని ఆస్తుల రిజిస్ట్రేషన్లు నిలిచిపోతున్నాయి. ప్రభుత్వం నుంచి వివిధ మార్గాల్లో కొనుగోలు చేసిన ఆస్తులు, వేలం అనంతరం లేఅవుట్లుగా మారిన భూములు, హెచ్ఎండీఏ అనుమతులతో అభివృద్ధి చేసిన లేఅవుట్లలోని ప్లాట్లు, ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా క్రమబద్ధీకరించిన స్థలాలు సైతం 22ఏ జాబితాలో కొనసాగుతున్నాయనే ఫిర్యాదులు ఉన్నాయి. ఒకే సర్వే నంబరులో ప్రభుత్వ, ప్రైవేటు భూములు కలిసివున్న సందర్భాల్లోనూ సమస్యలు తలెత్తుతున్నాయి. దీంతో ఆయా భూముల యజమానులు రిజిస్ట్రేషన్లు చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్నారు.

అర్హులైన భూ యజమానులకు ఊరట కల్పించడమే లక్ష్యం

ఏళ్ల తరబడి భూ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు న్యాయం చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టిందని మంత్రి పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం అర్హత కలిగిన దరఖాస్తులను వేగంగా పరిష్కరించి, రిజిస్ట్రేషన్లకు ఎదురవుతున్న అడ్డంకులను తొలగించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

మరో ఐదు నగరాల్లో ఇందిరమ్మ టవర్లు

-మొదటిపేజీ తరువాయి

ప్రక్రియ ప్రారంభించింది. అర్హులైన వారు డిసెంబర్ 5వ తేదీలోగా మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించింది.

ఐదు నగరాల్లో 2,400 ఫ్లాట్లు

హైదరాబాద్ క్యూర్ పరిధిలో చేపడుతున్న ఇందిరమ్మ టవర్ల నిర్మాణాన్ని ఇతర నగరాలకూ విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా ఐదు నగరాల్లోని హౌసింగ్ బోర్డు స్థలాల్లో సుమారు రూ.204 కోట్ల వ్యయంతో 2,400 ఎల్ఐజీ ఫ్లాట్లు నిర్మించనున్నారు. తొలి విడతలో ఒక్కో నగరంలో 480 ఫ్లాట్ల చొప్పున జీ+5 అంతస్తుల భవనాలు నిర్మించనున్నారు.

రూ.8.5 లక్షలతో ఒక్కో ఫ్లాట్

ఒక్కో ఫ్లాట్ నిర్మాణానికి సుమారు రూ.8.5 లక్షలు ఖర్చవుతుందని అంచనా. ఇందులో రూ.5 లక్షలను ప్రభుత్వం ఇందిరమ్మ పథకం కింద భరిస్తుంది. మిగిలిన రూ.3.5 లక్షలను లబ్ధిదారులు విడతల వారీగా చెల్లించాల్సి ఉంటుంది. దరఖాస్తు సమయంలో రూ.100 ఫీజుతో పాటు రూ.10 వేల డిపాజిట్ చెల్లించాలి. మీ సేవ కేంద్రాల ద్వారా డిసెంబర్ 5 వరకు దరఖాస్తులు సమర్పించవచ్చు.

అర్హతలు ఇవే..

- సంబంధిత మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్థానిక నివాసి అయి ఉండాలి.
- కుటుంబ వార్షిక ఆదాయం రూ.6 లక్షల లోపు ఉండాలి.
- సంబంధిత కార్పొరేషన్ పరిధిలో సొంత ఇల్లు లేదా స్థలం ఉండకూడదు.
- అల్పాదాయ కుటుంబాలకు చెందిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి.

360 డిగ్రీల యాప్‌తో పరిశీలన



దరఖాస్తుల పరిశీలనకు హౌసింగ్ బోర్డు ప్రత్యేకంగా రూపొందించిన 360 డిగ్రీల యాప్‌ను వినియోగించనుంది. మున్సిపల్, ట్రాన్స్‌కో తదితర శాఖల రికార్డులను పరిశీలించి దరఖాస్తుదారుల స్థానికత, ఆస్తుల వివరాలు, అర్హతలను నిర్ధారిస్తారు. అనంతరం అర్హులైన వారిని లాటరీ పద్ధతిలో ఎంపిక చేస్తారు. ఎంపికైన వారి ఇళ్ల వద్దకు వెళ్లి అధికారులు క్షేత్రస్థాయి విచారణ నిర్వహిస్తారు. అన్ని వివరాలు సక్రమంగా ఉన్నట్లు నిర్ధారించిన తర్వాతే ఫ్లాట్ కేటాయింపు పత్రాలు అందజేస్తారు.

విడతల వారీగా చెల్లింపులు

ఫ్లాట్ కోసం లబ్ధిదారులు మొత్తం రూ.3.5 లక్షలను విడతల వారీగా చెల్లించాలి. ఇప్పటికే చెల్లించిన రూ.10 వేల డిపాజిట్‌ను మినహాయించి, కేటాయింపు సమయంలో మరో రూ.90 వేలు చెల్లించాల్సి ఉంటుంది. ఆర్‌సీసీ నిర్మాణం పూర్తయిన తర్వాత రూ.లక్ష, నిర్మాణం తుది దశకు చేరుకున్నప్పుడు మరో రూ.లక్ష చెల్లించాలి. మిగిలిన మొత్తాన్ని ఫ్లాట్ అప్పగించే సమయంలో చెల్లించాల్సి ఉంటుంది.

డిసెంబర్ 9న శంకుస్థాపనకు ఏర్పాట్లు

డిసెంబర్ 9న ఐదు నగరాల్లో ఇందిరమ్మ టవర్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి, ఏడాదిలోగా పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. నిర్మాణ పనులు నిర్ణీత గడువులో పూర్తయితే వేలాది పేద, అల్పాదాయ కుటుంబాలకు సొంతింటి కల సాకారమయ్యే అవకాశం ఉంది.

సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వ్యక్తిగత డేటా

గుట్టురట్టు చేస్తున్న మొబైల్ యాప్‌లు

మనకు ఇష్టమైన సినిమాలను ఇంట్లో కూర్చొనే ఓటీటీలో చూస్తున్నాం. అలాగే మనకు కావలసిన వస్తువును ఆర్డర్ చేసి క్షణాల్లో డెలివరీ పొందుతున్నాం. ఫ్రెండ్స్ సహా ఇతర అప్‌డేట్స్, అవసరాల కోసం సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నాం. ఇలా ప్రతి ప్లాట్‌ఫామ్‌కు ఇచ్చే ఫోన్ నంబర్లు, ఆధార్, బ్యాంకు ఖాతా వివరాలు సురక్షితంగా ఉన్నాయా అనే డౌట్ చాలా మందికి వచ్చే ఉంటుంది. అయితే మీకు షాకింగ్‌న్యూస్!

ప్రపంచవ్యాప్తంగా అధికంగా వినియోగించే యాప్?లు 32 అంశాలపై డేటాను సేకరిస్తున్నట్లు గుర్తించారు. ఈ విషయం ఓ ప్రైవేట్ సంస్థ చేసిన పరిశీలనల్లో వెలుగులోకి వచ్చింది. ఆ డేటాను బ్రోకర్లు బహిరంగ మార్కెట్లో ఉంచి బేరాలాడుతున్నట్లు తేలింది. ఎక్కువ ధర చెప్పిన వారికి ఆ డేటాను అమ్మి డబ్బు చేసుకుంటున్నారు.

రాజధానిలో జరుగుతున్న తంతు ఇదీ!

హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో రోజూ 10 నుంచి 15 సైబర్ క్రైమ్ కేసులు నమోదవుతున్నాయి. దీంట్లో బాధితులు మొత్తంగా సుమారు రూ.2 కోట్లు నష్టపోతున్నట్లు అంచనా వేస్తున్నారు. నష్టపోయిన వారంతా విద్యావంతులు, ఉద్యోగస్తులేనని తేలింది. యాప్?ల్లో అందిస్తున్న సమాచారాన్ని సులభంగా నమ్మి వారంతా ఆధార్?, పాన్?,



బ్యాంకు ఖాతా వివరాలను నమోదు చేసి మోసగాళ్ల వలలో చిక్కుతున్నారు.

ట్రాక్ చేస్తున్న వివరాలు ఇవే!

మనం యాప్‌లలో నమోదు చేసే ఫోన్ నంబర్లని ప్రధానంగా ట్రాక్ చేస్తుంటారు. తర్వాత ఆర్థిక వివరాలను చేస్తున్నారు. వీటితోపాటు ఫిట్‌నెస్, ఆరోగ్యం, యూజర్ కంటెంట్, లొకేషన్, కొనుగోళ్లు, బ్రౌజింగ్ హిస్టరీ, యూసేజ్ డేటా అలాగే డయాగ్నస్టిక్స్‌ను ట్రాక్ చేస్తున్నారు. ఈ డేటాను అంతా ఎప్పటికప్పుడు సేకరిస్తూ నేరగాళ్లకు అమ్ముకోవటం పలువురికి అలవాటుగా మారింది. యాప్? ప్రైవసీని నమ్మి డేటాను ఎంటర్? చేస్తే దాని వెనక ఇంత మోసం జరుగుతుందన్న విషయం అందరికీ తెలియదు. అందుకే ఎంతోమంది డబ్బులు కోల్పోతున్నారు.

అత్యధిక డేటాను సేకరించే యాప్‌లు

అయితే మనకు సంబంధించిన డేటాను అధికంగా సేకరించే యాప్‌ల జాబితాలో ఫుడ్ డెలివరీ, ఫ్లైట్‌బుకింగ్, పీరియడ్ ట్రాకర్ సహా డేటింగ్, షాపింగ్, మెసేజింగ్, పర్సనల్ ఫైనాన్స్, స్ట్రీమింగ్, వీడియోకాల్స్, క్రిప్టో కరెన్సీ, జీపీఎస్ నావిగేషన్ వంటి యాప్‌లు ఉన్నాయి. ఈ యాప్‌లు అధికంగా డేటాను సేకరించి యూజర్లను ఇబ్బందుల్లోకి నెట్టేస్తున్నాయి.

బయటపడే మార్గాలు!

మన ఫోన్‌లో అధిక డేటాను వినియోగించే యాప్?ల పనితీరును ఎప్పటికప్పుడు గమనించాలని అధికారులు సూచించారు. యాప్స్‌కు సంబంధించి భద్రతా పరమైన జాగ్రత్తల గురించి ఆరా తీయాలి. డౌన్‌లోడ్ చేసే ముందు యాప్‌కు సంబంధించిన గోప్యత గురించి తెలుసుకోవాలి. ఏదైన యాప్‌కు మైక్రోఫోన్, కెమెరా, లొకేషన్‌కు అనుమతి ఇచ్చారనేది చెక్ చేసుకోవాలి. యాప్ పనిచేసేందుకు అవసరం లేని వాటిని అనుమతి ఇవ్వకూడదు.

ప్రజారోగ్యానికి పెద్దపీట

-మొదటిపేజీ తరువాయి

అవసరమైన ఉద్యోగుల బదిలీలకు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. టిమ్స్ ఆస్పత్రుల్లో హౌస్‌కీపింగ్ సేవలను పూర్తిగా ఔట్‌సోర్సింగ్ విధానంలో నిర్వహించాలని ఆదేశించారు.

నిమ్స్ నుంచి టిమ్స్‌కు రోగుల తరలింపు

నిమ్స్ ఆస్పత్రిలో పడకలు ఖాళీగా లేని పరిస్థితుల్లో రోగులను సనత్‌నగర్ టిమ్స్‌కు తరలించేలా వ్యవస్థను ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. నిమ్స్, టిమ్స్ ఆస్పత్రుల మధ్య మెరుగైన సమన్వయం ఉండాలని స్పష్టం చేశారు. సనత్‌నగర్ టిమ్స్‌లో పూర్తిస్థాయి వైద్యుల నియామకాలు జరిగే వరకు అవసరమైన వైద్యులను తాత్కాలికంగా బయట నుంచి నియమించుకోవాలని అధికారులకు సూచించారు. టిమ్స్ ఆస్పత్రులు, ప్రభుత్వ వైద్య కళాశాలలకు అదనపు నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో పడకలు 38 వేలకు పెంపు

ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పడకల సంఖ్యను గతంలో ఉన్న 30 వేల నుంచి 38 వేలకు పెంచినట్లు వెల్లడించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఒక్కో కుటుంబానికి అందించే వైద్య చికిత్సల పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచిన విషయాన్ని గుర్తుచేశారు. టిమ్స్‌తో పాటు బోధన వైద్య కళాశాలలు, నర్సింగ్ కళాశాలల నిర్మాణ పనులు, అవసరమైన వైద్య పరికరాల కొనుగోలు ప్రక్రియను ఏకకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందుకోసం సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని సూచించారు.

వైద్య సిబ్బంది హాజరుపై ఏఐ పర్యవేక్షణ

ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులు, ఇతర సిబ్బంది హాజరును పర్యవేక్షించేందుకు ఏఐ ఆధారిత వ్యవస్థతో కూడిన బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయాలని సీఎం ఆదేశించారు. వైద్య సేవల్లో జవాబుదారీతనం పెంచడంతో పాటు రోగులకు సకాలంలో చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఓపీ, ఐపీ సేవల్లో పెరుగుదలపై సంతృప్తి

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఔట్‌పేషెంట్ల (ఓపీ) సంఖ్య 7 కోట్ల నుంచి 9 కోట్లకు పెరగడం, ఇన్‌పేషెంట్ల (ఐపీ) సంఖ్య 23 లక్షల నుంచి 24.30 లక్షలకు చేరడంపై సీఎం సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో ఆరోగ్య రంగానికి గతంలో సగటున 3.9 శాతం నిధులు కేటాయించగా, గత మూడేళ్లుగా సగటున 4.8 శాతం కేటాయిస్తున్నట్లు వివరించారు.

13,401 నియామకాలు పూర్తి.. మరో 5,640 కొనసాగింపు

వైద్యారోగ్యశాఖలో వైద్యులు, నర్సులు, ఏఎన్ఎంలు, పారామెడికల్ సిబ్బంది కలిపి గత మూడేళ్లలో 13,401 నియామకాలు పూర్తి చేసినట్లు సీఎం తెలిపారు. మరో 5,640 పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోందని వెల్లడించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యారోగ్యశాఖకు అవసరమైన నిధులను విడుదల చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆస్పత్రుల మౌలిక సదుపాయాల విస్తరణ, వైద్య సిబ్బంది నియామకాలు, ఆధునిక సాంకేతికత వినియోగం ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం పేర్కొన్నారు.

పెట్టుబడులను అడ్డుకునేందుకేనా?

-మొదటిపేజీ తరువాయి



స్పష్టమైన విజన్ లేదని కిషన్‌రెడ్డి విమర్శించారు. భారత్‌కు పెట్టుబడులు రాకుండా అడ్డుకునే ప్రయత్నాల్లో భాగంగానే ఈ సమ్మిట్‌ను నిర్వహిస్తున్నారని ఆరోపించారు. దేశంలో జరుగుతున్న అభివృద్ధిని రాహుల్ గాంధీ ఎన్నడూ హర్షించలేదని మండిపడ్డారు.

ప్రభుత్వ నిధుల వినియోగంపై ప్రశ్నలు

కాంగ్రెస్ పార్టీ రాజకీయ కార్యక్రమానికి ప్రభుత్వ నిధులు వినియోగించడంపై తెలంగాణ ప్రభుత్వం సమాధానం చెప్పాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. సమ్మిట్ నిర్వహణకు సంబంధించిన ఖర్చులు, దాని ఉద్దేశం, పాల్గొంటున్న ప్రతినిధుల నేపథ్యంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు.

అందుబాటులోకి రానున్న రెట్రోఫిట్ ఎలక్ట్రిక్ బస్సులు - ఒక్కసారి ఛార్జింగ్‌తో 250 కిలోమీటర్ల మేర ప్రయాణం



రవాణా రంగంలో కాలానికి అనుగుణంగా అనేక మార్పులు జరుగుతున్నాయి. ఆ ఎప్పటికప్పుడు కొత్త వాహనాలు అందుబాటులోకి వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజారవాణ బస్సుల్లోనూ మార్పులొస్తున్నాయి. ఒకప్పుడు డీజిల్?తో నడిచే బస్సులు మాత్రమే అందుబాటులో ఉండేవి. అనంతరం ఎలక్ట్రిక్? వాహనాలు (ఈవీ) వచ్చాయి. హైదరాబాద్? నగరంలో ఈవీల అధికంగా సేవలు అందిస్తున్నాయి. పర్యావరణానికి కూడా మేలు చేస్తున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకున్న తెలంగాణ ప్రభుత్వం రెట్రో ఫిటింగ్ ప్రక్రియతో మరిన్ని ఆర్టీసీ బస్సులను ఎలక్ట్రిక్ వాహనాలుగా మారుస్తోంది.

ఇప్పటికే పలు బస్సులు అందుబాటులోకి

ప్రస్తుతం ఈ రెట్రో ఫిటింగ్ ప్రక్రియ ఊపందుకుంది. ఉప్పల్?లో 200 బస్సులు, మియాపూర్ వర్క్?షాప్?లో 40 డీజిల్? బస్సులను ఎలక్ట్రిక్? బస్సులుగా మార్చేందుకు చర్యలు చేపట్టారు. అయితే రెట్రో ఫిటింగ్ ప్రక్రియ పూర్తయ్యాక పదుల సంఖ్యలో బస్సులను రోడ్ల మీదకు తీసుకొచ్చేందుకు ఆర్టీసీ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ బస్సులకు ఒక్కసారి ఛార్జింగ్? పెడితే దాదాపు 250 కిలోమీటర్ల రేంజ్ (ప్రయాణ దూరం) ఉంటుందని రవాణా శాఖ అధికారులు పేర్కొన్నారు. ఆర్టీసీ డీజిల్ బస్సులను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చే ప్రక్రియలో వాటిలో 300 కిలోవాట్ల సామర్థ్యం గల అధునాతన లిథియం- అయాన్ బ్యాటరీ ప్యాక్‌లను అమర్చుతున్నారు.

బ్యాటరీల దీర్ఘకాలిక మన్నికను దృష్టిలో ఉంచుకుని ఛార్జింగ్‌ను 80 శాతానికి పరిమితం చేశారు. అయినా బస్సు 230 నుంచి 250 కిలోమీటర్ల వరకు సౌకర్యవంతంగా ప్రయాణించగలదని అధికారులు ధృవీకరించారు. ప్రతి కిలోమీటరుకు ఒక కిలోవాట్ కంటే తక్కువ విద్యుత్ వినియోగం అవుతుందని పేర్కొన్నారు. దీనివల్ల ఒక్కసారి పెట్టిన ఛార్జింగ్?తో నగరంలో రోజంతా బస్సును నడపడం సాధ్యమవుతుందని తెలిపారు.

సాధారణంగా డీజిల్ బస్సులో ప్రతి కిలోమీటరుకు రూ.80-85 ఖర్చవుతుండగా, ఈవీకి మారడం వల్ల ప్రతి కిలోమీటరు ప్రయాణ ఖర్చు నేరుగా రూ.20 వరకు తగ్గిందని చెబుతున్నారు. రద్దీ సమయాల్లో అవసరమైతే 45 నిమిషాల్లో ఛార్జింగ్ పూర్తి చేయగల ఆపర్చునిటీ ఛార్జింగ్? సౌకర్యాన్ని కల్పించారు. రానున్న రోజుల్లో రోడ్లపై ఈ బస్సులే కనిపించనున్నాయని అధికారులు పేర్కొన్నారు.

బిజినెస్

ఒకేరోజు రూ.1400 తగ్గిన బంగారం ధర.. 1.86 లక్షలకు దిగొచ్చిన వెండి..!



దేశీయ మార్కెట్లో బంగారం వెండి ధరలు దిగి వస్తున్నాయి. అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాలు, వడ్డీరేట్ల పెంపు అంచనాల కారణంగా అంతర్జాతీయ విపణిలో బంగారం, వెండి లోహాల నుంచి పెట్టుబడులు వెనక్కి మళ్లుతున్నాయి. ఆ ప్రభావంతో దేశీయ మార్కెట్‌లో వెండి, బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. ఇవాళ (గురువారం) ఉదయం 10 గంటల సమయంలో హైదరాబాద్ విపణిలో 24 క్యారెట్ల మేలిమి 10 గ్రాముల బంగారం ధర రూ.1,42,350కు చేరింది. క్రితం రోజుతో పోలిస్తే బంగారం ధర ఏకంగా రూ.1400 తగ్గింది. ఇక కిలో వెండి ధర రూ.1,86,550 పలికింది. బుధవారంతో పోలిస్తే వెండి ధర దాదాపు రూ.3 వేలకుపైనే తగ్గడం గమనార్హం. అంతర్జాతీయ విపణిలో స్పాట్ గోల్డ్ ఔన్సు ధర 3,974 డాలర్లు, ఔన్సు వెండి ధర 51.48 డాలర్లు పలుకుతున్నాయి. బంగారం ధర ఈ స్థాయిలో దిగిరావడం నవంబర్ 4 తర్వాత మళ్లీ ఇదే తొలిసారి. ఇక మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజీలో డిసెంబర్ డెలివరీకి బంగారం 10 గ్రాముల ధర రూ.1.38 లక్షలకు తగ్గింది. కేజీ వెండి ధర రూ.1.82 లక్షలకు దిగి వచ్చింది. అంతర్జాతీయ మార్కెట్‌లో డాలర్ వాల్యూ 19 నెలల గరిష్ఠానికి చేరింది. అంతర్జాతీయంగా బంగారం-వెండి లావాదేవీలు డాలర్లలోనే జరుగుతాయి. డాలర్ విలువ పెరిగినప్పుడు ఇతర దేశాల కరెన్సీల్లో బంగారం, వెండి కొనుగోలు ఖరీదైనదిగా మారుతుంది. దాంతో అంతర్జాతీయంగా డిమాండ్ తగ్గి, స్పాట్ మార్కెట్‌తోపాటు ఫ్యూచర్స్ మార్కెట్‌లోనూ లోహాల ధరలపై ప్రతికూల ప్రభావం పడుతుంది. ఇక వచ్చే నెలలో ఫెడ్ వడ్డీ రేట్లను పెంచవచ్చన్న అంచనాలు కూడా బంగారం, వెండి ధరలపై ఒత్తిడిని పెంచుతున్నాయి.

జెన్సన్‌ను తొలగిస్తే.. నేను చేర్చుకుంటా: ఎలాన్ మస్క్



ఇంటర్నెట్ డెస్క్: ఎన్విడియా సీఈఓ జెన్సన్ హువాంగ్ గూఢచర్యం ఆరోపణలు ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఎన్విడియా బోర్డు ఆయన్ను సీఈఓ పదవి నుంచి తప్పించేందుకు యోచిస్తున్నట్లు వాల్‌స్ట్రీట్ జర్నల్ పేర్కొంది. ఈ నేపథ్యంలో టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కీలక వ్యాఖ్యలు చేశారు. జెన్సన్‌ను తొలగిస్తే.. తన కంపెనీలో నియమించుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు అభిప్రాయపడ్డారు. జీరోహెడ్జ్ అనే ఫైనాన్షియల్ బ్లాగ్ సామాజిక మాధ్యమాల్లో ఓ ఆసక్తికర పోస్ట్ చేసింది. 'ఎలాన్ మస్క్.. జెన్సన్‌ను మీ కంపెనీలో నియమించుకోండి' అని కోరగా.. దీనికి మస్క్ సానుకూలంగా స్పందించారు. 'జెన్సన్‌ను తొలగిస్తే.. నేను నియమించుకుంటా. అది గొప్ప అవకాశంగా భావిస్తాను' అని బదులిచ్చారు. ప్రస్తుతం ఆయన చేసిన కామెంట్ నెట్టింట వైరల్‌గా మారింది. చైనా గూఢచారి అలిస్ హువాంగ్‌తో సంబంధం ఉన్నట్లు జెన్సన్ ఇప్పటికే అంగీకరించారు. తాజాగా ఎన్విడియా (చీజఅఒఱు) హెల్త్‌కేర్ విభాగం వైస్‌ప్రెసిడెంట్ కింబర్లీ పావెల్‌తో కూడా ఆయనకు సన్నిహిత సంబంధం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. మరోవైపు ఆయన్ను సీఈఓ పదవి నుంచి తప్పించేందుకు ఎన్విడియా బోర్డు యోచిస్తున్నట్లు కథనాలు వస్తుండగా.. మస్క్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

నెలకు రూ.20 వేల జీతం నుంచి రూ.1.4 కోట్ల ఆదాయం!



ఉన్నత విద్య, ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశం, భారీ వేతనాలతో కూడిన కార్పొరేట్ ఉద్యోగాలు.. ఇవే విజయానికి ఏకైక మార్గాలనే సంప్రదాయ ఆలోచనలకు భిన్నంగా ఓ 22 ఏళ్ల యువకుడి ప్రయాణం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. నెలకు కేవలం రూ.20 వేల సగటు ఆదాయంతో కెరీర్‌ను ప్రారంభించి గత ఏడాది కాలంలో రూ.1.4 కోట్లకు పైగా సంపాదించినట్లు అతడు వెల్లడించాడు. ఈ వివరాలు సామాజిక మాధ్యమ వేదిక రెడ్డిట్‌లోని కమ్యూనిటీలో పంచుకున్న పోస్టు ద్వారా వెలుగులోకి వచ్చాయి.

ఇంటర్మీడియట్ తర్వాతే ఉద్యోగం..

సదరు యువకుడు 12వ తరగతి (ఇంటర్) పూర్తయిన వెంటనే ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించినట్లు తన పోస్టులో పేర్కొన్నాడు. అదే సమయంలో ఒక టైర్-3 కళాశాలలో బ్యాచిలర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (బీసీఏ) చదువును కొనసాగించాడు. ఓవైపు ఉద్యోగం చేస్తూనే, మరోవైపు డైరెక్ట్ రెస్పాన్స్ కాపీరైటింగ్‌పై పట్టు సాధించేందుకు పుస్తకాలు, ఆన్‌లైన్ కోర్సులను ఆశ్రయించాడు. ప్రారంభంలో పెద్దగా ఆదాయం లేకపోయినా క్రమంగా తన నైపుణ్యాలను పెంచుకున్నట్లు తెలిపాడు. కేవలం ప్రకటనలు రాయడానికే పరిమితం కాకుండా ప్రొడక్ట్ రీసెర్చ్, మార్కెటింగ్ ఫన్నెల్స్, ఫన్నెల్ ఎకనామిక్స్, రిక్రూట్‌మెంట్ వంటి కీలక విభాగాల్లో అనుభవం సంపాదించాడు. ముఖ్యంగా అమెరికా, యూరప్ దేశాల్లోని క్లయింట్లతో వృత్తిపరమైన సంబంధాలు ఏర్పరచుకోవడానికి లింక్డ్‌ఇన్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకున్నట్లు వివరించాడు.

అమెరికా కంపెనీతో అంతర్జాతీయ అవకాశం

ప్రస్తుతం అమెరికాకు చెందిన ఓ సప్లిమెంట్ బ్రాండ్‌లో పనిచేస్తున్నట్లు ఆ యువకుడు వెల్లడించాడు. ఆ సంస్థ మార్కెటింగ్ వ్యూహాలు, ప్రకటనల రూపకల్పన, కస్టమర్లను ఆకర్షించే విధానాల అభివృద్ధిలో తన పాత్ర కీలకమని పేర్కొన్నాడు. తన సహకారంతో ఆ బ్రాండ్ నెలవారీ ఆదాయం 35 లక్షల డాలర్ల స్థాయికి చేరినట్లు చెప్పుకొచ్చాడు. పనితీరు ఆధారంగా తన వేతనంలో 250 శాతం పెరుగుదలతోపాటు బోనస్ విధానంలో మార్పులు చోటుచేసుకున్నట్లు వెల్లడించాడు. ప్రస్తుతం తాను ఏడాదికి రూ.1.4 కోట్లు సంపాదిస్తున్నట్లు చెప్పాడు.

ఈ ఉదంతాన్ని కేవలం ఒక వ్యక్తి ఆదాయ విజయగాథగా మాత్రమే చూడకూడదు. మారుతున్న అంతర్జాతీయ ఉద్యోగ మార్కెట్‌లో నైపుణ్యాల ప్రాధాన్యాన్ని గమనించాలి. కంపెనీ ఆదాయ వృద్ధికి నేరుగా దోహదపడే నైపుణ్యాలను ఎంచుకోవాలి. ముఖ్యంగా ఏఐ ఆధారిత ఆటోమేషన్ వంటి ఆధునిక రంగాల్లో అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆ యువకుడు సూచిస్తున్నాడు. అయితే ఒక్కసారిగా సంపన్నులు కావాలనే తొందరపాటు ఆలోచన కంటే సహనం, నిరంతర అభ్యాసం, ఆచరణాత్మక అనుభవం ఎంతో ముఖ్యమని చెప్పాడు.

స్వల్ప లాభాలతో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ.. 4 శాతం పెరిగిన రియల్టీ సూచీ

రియల్టీ, బ్యాంకింగ్ షేర్లలో కొనుగోళ్లు
31.61 పాయింట్లు పెరిగి 81,911 వద్ద ముగిసిన సెన్సెక్స్
44.30 పాయింట్లు లాభపడి 25,299 వద్ద స్థిరపడ్డ నిఫ్టీ
ఏకంగా 4 శాతం లాభపడ్డ రియల్టీ సూచీ
నష్టపోయిన ఆటో రంగ షేర్లు



దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం స్వల్ప లాభాలతో ముగిశాయి. రియల్టీ, బ్యాంకింగ్, ఆర్థిక సేవల రంగాల షేర్లలో కొనుగోళ్లు సూచీలకు అండగా నిలిచాయి. ఆటో షేర్లలో అమ్మకాల ఒత్తిడి లాభాలను పరిమితం చేసింది. సెన్సెక్స్ 31.61 పాయింట్లు పెరిగి 81,911.01 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 44.30 పాయింట్లు లాభపడి 25,299.35 వద్ద ముగిసింది. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ షేర్లు ప్రధాన సూచీల కంటే మెరుగైన పనితీరు కనబరిచాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్-100 సూచీ 0.85 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్-100 సూచీ 1.12 శాతం చొప్పున పెరిగాయి. రంగాల వారీగా చూస్తే నిఫ్టీ రియల్టీ సూచీ ఏకంగా 4 శాతం ఎగబాకి అగ్రస్థానంలో నిలిచింది. పీఎస్‌యూ బ్యాంక్, మీడియా, బ్యాంక్ సూచీలు కూడా లాభపడ్డాయి. మరోవైపు నిఫ్టీ ఆటో సూచీ అత్యధికంగా నష్టపోయింది. నిఫ్టీ షేర్లలో మహీంద్రా అండ్ మహీంద్రా, నెస్లే ఇండియా, పవర్‌గ్రిడ్ నష్టాలతో ముగిశాయి. నిఫ్టీ గత రెండు మూడు ట్రేడింగ్ సెషన్లుగా పరిమిత శ్రేణిలో కదులుతున్నప్పటికీ, మొత్తం మీద సానుకూల ధోరణి కొనసాగుతోందని మార్కెట్ నిపుణులు తెలిపారు. సూచీ ఓవర్‌బాట్ స్థాయిలో ఉండటంతో స్వల్ప దిద్దుబాటుకు అవకాశం ఉందని పేర్కొన్నారు. 25,000 పాయింట్ల వద్ద తక్షణ మద్దతు, 24,800 వద్ద కీలక మద్దతు ఉన్నాయని అంచనా వేశారు. పైవైపు 25,500 పాయింట్ల వద్ద నిరోధం ఎదురుకావచ్చని, ప్రస్తుతానికి 25,000-25,500 శ్రేణిలో కదలొచ్చని తెలిపారు.

నాలుగో వన్డేకు కొత్త టీమిండియా.. కెప్టెన్‌గా అయ్యర్.. టీమ్‌లో కీలక మార్పులు!

గిల్ స్థానంలో శ్రేయస్ అయ్యర్ తొలిసారి వన్డేల్లో కెప్టెన్సీ
రాహుల్, కాంబోజ్ కూడా దూరం కావడంతో ఇషాన్ కిషన్, తిలక్ వర్మకు అవకాశాలు
బౌలింగ్‌లో సిరాజ్, కుల్దీప్‌కు చోటు దక్కే ఛాన్స్
సిరీస్‌లో 2-0తో ఆధిక్యంలో ఉన్న భారత్
న్యూజిలాండ్ జట్టులోనూ పలు కీలక మార్పులు



న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్ క్లైవసమే లక్ష్యంగా టీమిండియా నాలుగో మ్యాచ్‌కు సిద్ధమైంది. శుక్రవారం మౌంట్ మాంగనూయిలోని బే ఓవల్ వేదికగా జరగనున్న ఈ పోరులో భారత్‌కు శ్రేయస్ అయ్యర్ నాయకత్వం వహించనున్నాడు. రెగ్యులర్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ టెస్టు సిరీస్ సన్నాహాల కోసం వెళ్లడంతో అతడికి ఈ బాధ్యతలు దక్కాయి. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ ప్రస్తుతం 2-0 ఆధిక్యంలో ఉంది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే మరో మ్యాచ్ మిగిలుండగానే సిరీస్‌ను సొంతం చేసుకుంటుంది. మూడో మ్యాచ్ వర్షం కారణంగా రద్దయిన సంగతి తెలిసిందే. గిల్ నాయకత్వంలో వన్డే టీమ్‌ను తొలి మూడు మ్యాచ్ లకు మాత్రమే ఎంపిక చేశారు. ఇప్పుడు మిగతా రెండు మ్యాచ్ లలో భారత్ కు శ్రేయస్ అయ్యర్ నాయకత్వం వహిస్తాడు. గిల్‌తో పాటు కేఎల్ రాహుల్, అన్షుల్ కాంబోజ్ కూడా నాలుగో వన్డేకు అందుబాటులో ఉండరు. వీరి స్థానాల్లో తిలక్ వర్మ, కుమార్ కుశాగ్ర, యశ్ ఠాకూర్ జట్టులో చేరారు. తొలి మూడు మ్యాచ్‌ల్లో బెంచ్‌కే పరిమితమైన ఇషాన్ కిషన్ ఈసారి తుది జట్టులోకి రావడం ఖాయంగా కనిపిస్తోంది. రోహిత్ శర్మతో కలిసి అతడు ఓపెనింగ్ చేసే అవకాశముంది. రాహుల్ స్థానంలో వికెట్ కీపింగ్ బాధ్యతలు కూడా ఇషానే చేపట్టే ఛాన్స్ ఉంది. ఐదో స్థానంలో బ్యాటింగ్ చేసేందుకు తిలక్ వర్మ, రుతురాజ్ గైక్వాడ్ మధ్య పోటీ నెలకొంది. తిలక్ ఈ పర్యటనలో ఇప్పటికే టీ20 మ్యాచ్‌లు ఆడటంతో పాటు ఇండియా-ఏ తరఫున న్యూజిలాండ్-ఏతో జరిగిన అనధికారిక టెస్టులో హాఫ్ సెంచరీ చేశాడు. గైక్వాడ్‌కు కూడా గతంలో వన్డేల్లో మిడిలార్డర్‌లో ఆడిన అనుభవం ఉంది.

మహమ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్ తొలి మూడు వన్డేల్లో తుది జట్టులో చోటు దక్కించుకోలేదు. కాంబోజ్ దూరం కావడంతో వీరిలో ఒకరికి అవకాశం లభించనుంది. అర్ష్‌దీప్ సింగ్, గుర్నూర్ బ్రార్, ఆకిబ్ నబీలలో ఒకరికి విశ్రాంతి ఇస్తే సిరాజ్, కుల్దీప్ ఇద్దరికీ చోటు దక్కవచ్చు. మరోవైపు న్యూజిలాండ్ జట్టులోనూ పలువురు కీలక ఆటగాళ్లు టెస్టు సన్నాహాల కోసం వన్డే సిరీస్ నుంచి తప్పుకొన్నారు. దీంతో ఆ జట్టు కొత్త కూర్పుతో బరిలోకి దిగనుంది. మ్యాచ్ వివరాలు: నవంబర్ 13, శుక్రవారం ఉదయం 7.30 గంటలకు ప్రారంభం. సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్ష ప్రసారం, సోనీ లివ్‌లో లైవ్ స్ట్రీమింగ్ ఉంటుంది.

21 సిక్సర్లతో విరుచుకుపడ్డ కివీస్ బ్యాటర్.. లిస్ట్-ఏ క్రికెట్‌లో రికార్డు ఇన్నింగ్స్



న్యూజిలాండ్ యువ బ్యాటర్ బెవాన్ జాకబ్స్ దేశవాళీ క్రికెట్‌లో విధ్వంసకర ఇన్నింగ్స్‌తో చరిత్ర సృష్టించాడు. ఫోర్డ్ ట్రోఫీలో భాగంగా గురువారం ఆక్లాండ్ తరఫున ఒటాగోతో జరిగిన మ్యాచ్‌లో కేవలం 137 బంతుల్లోనే అజేయంగా 202 పరుగులు సాధించాడు. ఇందులో ఏకంగా 21 సిక్సర్లు బాదాడు. దీంతో లిస్ట్-ఏ క్రికెట్‌లో ఒక ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన న్యూజిలాండ్ బ్యాటర్‌గా రికార్డు నెలకొల్పాడు. ప్రపంచ రికార్డుకు మాత్రం మరో రెండు సిక్సర్ల దూరంలో నిలిచాడు. నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన 28 ఏళ్ల జాకబ్స్.. తన తొలి లిస్ట్-ఏ సెంచరీని డబుల్ సెంచరీగా మలిచాడు. 137 బంతుల్లోనే 200 పరుగుల మైలురాయిని అందుకున్నాడు. అతడి ఇన్నింగ్స్‌లో ఏడు ఫోర్లు, 21 సిక్సర్లు ఉన్నాయి. ఈ ప్రదర్శనతో న్యూజిలాండ్ తరఫున లిస్ట్-ఏ ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాడిగా నిలిచాడు. లిస్ట్-ఏ క్రికెట్‌లో ఒక ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన ప్రపంచ రికార్డు ఆస్ట్రేలియాకు చెందిన డార్సీ షార్ట్ పేరిట ఉంది. 2018లో సిడ్నీలో వెస్ట్రన్ ఆస్ట్రేలియా తరఫున క్వీన్స్‌లాండ్‌పై ఆడుతూ 148 బంతుల్లో 257 పరుగులు చేసిన షార్ట్.. 23 సిక్సర్లు బాదాడు. జాకబ్స్ 21 సిక్సర్లతో ఆ రికార్డుకు చేరువయ్యాడు. జాకబ్స్ అజేయంగా చేసిన 202 పరుగులు ఫోర్డ్ ట్రోఫీలో ఆక్లాండ్ ఏసెస్ తరఫున అత్యధిక వ్యక్తిగత స్కోరుగా నమోదయ్యాయి. ఈ టోర్నీలో డబుల్ సెంచరీ సాధించిన మూడో బ్యాటర్‌గా కూడా నిలిచాడు. లిస్ట్-ఏ క్రికెట్‌లో డబుల్ సెంచరీ చేసిన నాలుగో న్యూజిలాండ్ బ్యాటర్‌గా రికార్డులకెక్కాడు. ఇంతకుముందు జేమీ హౌ (2012), మార్టిన్ గప్టిల్ (2015), చాడ్ బౌస్ (2024) ఈ ఘనత సాధించారు. జాకబ్స్ అద్భుత ఇన్నింగ్స్‌తో ఆక్లాండ్ 50 ఓవర్లలో 8 వికెట్లకు 334 పరుగులు చేసింది. అయితే ఒటాగో 49.1 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. దీంతో జాకబ్స్ పోరాటం జట్టుకు విజయాన్ని అందించలేకపోయింది. ఈ మ్యాచ్‌లో ఇరు జట్ల బ్యాటర్లు కలిపి మొత్తం 34 సిక్సర్లు బాదారు. ఇటీవల భారత్‌తో జరిగిన ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లోనూ జాకబ్స్ రాణించాడు. ప్రపంచ ఛాంపియన్ భారత జట్టుపై 135కిపైగా పరుగులు సాధించాడు. న్యూజిలాండ్ తరఫున 2024 చివర్లో అంతర్జాతీయ టీ20ల్లో అరంగేట్రం చేసిన అతడు ఇప్పటివరకు 16 మ్యాచ్‌లు ఆడాడు. అయితే వన్డేలు, టెస్టుల్లో ఇంకా అరంగేట్రం చేయలేదు.

స్పోర్ట్స్

సత్తా చాటుతున్న ఆసీస్ యువ సంచలనం.. సీజన్‌లో మూడో సెంచరీతో టెస్టు రేసులోకి శామ్ కాన్‌స్టాస్

షెఫీల్డ్ షీల్డ్‌లో అజేయ శతకంతో చెలరేగిన శామ్ కాన్‌స్టాస్
సౌత్ ఆస్ట్రేలియాతో మ్యాచ్‌లో న్యూసౌత్‌వేల్స్‌ను ఆదుకున్న యువ బ్యాటర్
ఈ వేసవిలో నాలుగు దేశవాళీ మ్యాచ్‌ల్లో ఇది మూడో సెంచరీ
ఆస్ట్రేలియా టెస్ట్ జట్టులో చోటు కోసం గట్టిగా ప్రయత్నిస్తున్న కాన్‌స్టాస్
కుర్టిస్ ప్యాటర్సన్‌తో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పిన వైనం



ఆస్ట్రేలియా టెస్ట్ జట్టులో తిరిగి చోటు దక్కించుకోవాలనే పట్టుదలతో ఉన్న యువ బ్యాటర్ శామ్ కాన్‌స్టాస్, అద్భుత శతకంతో ఆకట్టుకున్నాడు. షెఫీల్డ్ షీల్డ్ టోర్నీలో భాగంగా సౌత్ ఆస్ట్రేలియాతో జరుగుతున్న మ్యాచ్‌లో ఈ వేసవిలో తన మూడో సెంచరీని నమోదు చేసి, న్యూసౌత్‌వేల్స్ (ఎన్ఎస్‌డబ్ల్యూ) జట్టును పటిష్ఠ స్థితిలో నిలిపాడు. సిడ్నీ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో రెండో రోజు ఆట ముగిసే సమయానికి కాన్‌స్టాస్ 109 పరుగులతో అజేయంగా నిలిచాడు. అతని హీరోయిక్ ఇన్నింగ్స్ ఫలితంగా ఎన్ఎస్‌డబ్ల్యూ రెండో ఇన్నింగ్స్‌లో 2 వికెట్లకు 191 పరుగులు చేసి, 70 పరుగుల ఆధిక్యాన్ని సంపాదించింది. తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 204 పరుగులకే ఆలౌట్ అయి కష్టాల్లో పడిన జట్టును కాన్‌స్టాస్ ఆదుకున్నాడు. మరో బ్యాటర్ కుర్టిస్ ప్యాటర్సన్‌తో కలిసి రెండో వికెట్‌కు 117 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. గత ఏడాది జూలైలో ఐదు టెస్టులు ఆడిన తర్వాత జాతీయ జట్టులో స్థానం కోల్పోయిన ఈ 21 ఏళ్ల యువకుడు, అప్పటి నుంచి దేశవాళీ క్రికెట్‌లో పరుగుల వరద పారిస్తున్నాడు. ఈ క్రమంలోనే డిసెంబర్‌లో న్యూజిలాండ్‌తో ప్రారంభం కానున్న టెస్ట్ సిరీస్‌కు తనను ఎంపిక చేయాలంటూ సెలక్టర్లకు గట్టి సంకేతాలు పంపుతున్నాడు. ఈ సీజన్‌లో అతను ఆడిన గత నాలుగు దేశవాళీ మ్యాచ్‌లలో ఇది మూడో సెంచరీ కావడం విశేషం. ఈ అజేయ శతకంతో పాటు షెఫీల్డ్ షీల్డ్‌లో 71, 151 (నాటౌట్), 5, 2, 24 పరుగులు, ఇటీవల 50 ఓవర్ల మ్యాచ్‌లో 149 పరుగులు చేసిన అతని గణాంకాలు, సెలక్టర్ల మదిలో అతని పేరును స్థిరంగా ఉంచుతున్నాయి. ఆస్ట్రేలియా-న్యూజిలాండ్ మధ్య తొలి టెస్ట్ డిసెంబర్ 9న పెర్త్‌లో ప్రారంభం కానుంది.

‘ఇడుపు కాయితం’ టీజర్ వచ్చేసింది.. డిసెంబర్ 11న గ్రాండ్‌గా రిలీజ్!



టాలీవుడ్ వర్గాల్లో ప్రస్తుతం ఆసక్తికరంగా చర్చనీయాంశంగా మారిన చిత్రం ‘ఇడుపు కాయితం’. వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులను అలరించే టాలెంటెడ్ హీరో ప్రియదర్శి పులికొండ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సినిమా నుంచి తాజాగా విడుదలైన టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటూ సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చింది. తెలంగాణ మట్టి వాసన ఉట్టిపడేలా, పల్లెటూరి సంప్రదాయాలు మరియు కుటుంబ భావోద్వేగాల నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇందులో ప్రియదర్శి సరసన నాగదుర్గ కథానాయికగా నటిస్తూ ఈ చిత్రంతో వెండితెరకు పరిచయమవుతున్నారు. వంశీరెడ్డి దొండపాటి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు సుకుమార్ రైటింగ్స్ మరియు బన్నీ వాస్ వర్క్స్ సంయుక్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సుకుమార్, బన్నీ వాస్, తబితా సుకుమార్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఇక ఈ చిత్రానికి సురేష్ బొబ్బిలి అందిస్తున్న సంగీతం అదనపు ఆకర్షణగా నిలుస్తోంది. ఇప్పటికే విడుదలైన ‘శ్రీలత’, ‘గడప’, ‘బరాత్ బీట్’ పాటలు శ్రోతలను విపరీతంగా అలరించగా, తాజాగా విడుదలైన టీజర్ సినిమాపై మరింత హైప్‌ను క్రియేట్ చేసింది. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ చిత్రం డిసెంబరు 11న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రస్తుతం యూట్యూబ్‌లో ట్రెండ్ అవుతున్న ఈ చిత్ర టీజర్ సినిమాపై అంచనాలను మరింత పెంచేసింది.

అల్లరి నరేశ్ ఆల్కహాల్.. వచ్చేది అప్పుడే

హీరో అల్లరి నరేశ్ నటించిన తాజా చిత్రం ‘ఆల్కహాల్’. ‘ఫ్యామిలీ డ్రామా’ చిత్రంతో గుర్తింపు పొందిన మెహర్ తేజ్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కింది. ఈ సినిమా ఎట్టకేలకు ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. ఈ చిత్రాన్ని డిసెంబర్ 18 న థియేటర్లలోకి తీసుకురానున్నట్లు మేకర్స్ ప్రకటించారు.సినిమాలు చూడండి కాగా అల్లరి నరేష్ ప్రధాన పాత్రలో నటించగా, రుహానీ శర్మ, నిహారిక ఎన్ఎం కీలక పాత్రలు పోషించారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మించారు. అయితే ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన టీజర్ ఆకట్టుకుంది. దర్శకుడు మెహర్ తేజ్ మంచి కామెడీ టైమింగ్ పంచ్‌లతో ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్లు టీజర్ చూస్తే తెలుస్తోంది.



‘టాక్సిక్’ రిజల్ట్ నన్ను కుంగదీసింది : కియారా అద్వానీ

బాలీవుడ్ ప్రముఖ నటి కియారా అద్వానీ ఇటీవల నటించిన ‘టాక్సిక్’ సినిమా విడుదల సమయంలో తాను ఎదుర్కొన్న అనుభవాలు, భావోద్వేగాల గురించి తాజాగా ఓపెన్ అయ్యారు. సినిమా మొదటి రోజు వచ్చిన భారీ ఓపెనింగ్ కలెక్షన్లను చూసి అంతా సంతోషించినప్పటికీ, ఆ తర్వాత సినిమా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోవడం తన బృందానికి ఎంతో బాధ కలిగించిందని ఆమె తెలిపారు. ముఖ్యంగా ఆ తొలి వారాంతంలో ఈ పరాజయం తనను ఎంతగానో కుంగదీసిందని, ఆ క్షణాలు తనను తీవ్ర నిరాశకు గురిచేశాయని కియారా పేర్కొన్నారు. అయితే, తన సాధారణ కంఫర్ట్ జోన్‌ను పూర్తిగా పక్కన పెట్టి, కెరీర్‌లోనే ఎంతో సవాల్‌తో కూడిన ఒక విభిన్నమైన పాత్రను పోషించానని, ఆ పాత్రకు మాత్రం ప్రేక్షకుల నుంచి మంచి ప్రశంసలు దక్కడం తనకు కాస్త ఊరటనిచ్చిందని చెప్పారు. ఈ సందర్భంలో పెళ్లి తర్వాత సినిమాలలో రొమాంటిక్ సన్నివేశాలలో నటించడంపై వస్తున్న ట్రోల్స్, విమర్శల గురించి కూడా ఆమె స్పందించారు. తన భర్త, ప్రముఖ నటుడు సిద్ధార్థ్ మల్హోత్రా ఈ విషయంలో ఎంతో మెచ్యూరిడ్‌గా వ్యవహరించారని కియారా కొనియాడారు. పెళ్లి తర్వాత రొమాంటిక్ సీన్లలో నటించడంపై సిద్ధార్థ్ ఎలాంటి అభ్యంతరం తెలపకపోగా, ఆ విషయాన్ని అసలు పట్టించుకోలేదని, ఎప్పుడూ తనతో ఆ గురించి ప్రస్తావించనేలేదని ఆమె వెల్లడించారు. తమ వివాహం తర్వాత ఈ అంశంపై ఇద్దరూ ఎప్పుడూ మాట్లాడుకోలేదని, ఆయనకు దీనిపై ఎలాంటి నెగెటివ్ అభిప్రాయం లేదని స్పష్టం చేశారు.





కోలీవుడ్‌లో సూర్య సరికొత్త చరిత్ర.. మూడు సినిమాలతో రూ.800 కోట్ల మైలురాయి!

టాలీవుడ్, కోలీవుడ్ అనే తేడా లేకుండా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న స్టార్ హీరో సూర్య, ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద తన సత్తా ఏంటో మరోసారి నిరూపిస్తున్నారు. 2026వ సంవత్సరం సూర్య కెరీర్‌లోనే అత్యంత అద్భుతమైన సంవత్సరంగా నిలుస్తోంది. ఈ ఏడాదిలో ఇప్పటికే వరుస విజయాలతో దూసుకుపోతున్న ఆయన, బాక్సాఫీస్ వద్ద రికార్డుల మోత మోగిస్తున్నారు. కేవలం మూడు సినిమాలతోనే కోలీవుడ్ బాక్సాఫీస్‌ను షేక్ చేస్తూ ఏకంగా రూ.800 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి సరికొత్త రికార్డు సృష్టించారు. ప్రస్తుతం సూర్య నటించి, బాక్సాఫీస్ వద్ద భారీ విజయంతో దూసుకుపోతున్న (సీన్) సినిమా కలెక్షన్ల పరంగా అదరగొడుతోంది. విడుదలైన ప్రతీ చోటా ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన తెచ్చుకుంటున్న ఈ చిత్రం, బాక్సాఫీస్ వద్ద తన జోరును ఇంకా కొనసాగిస్తూ విజయవంతంగా ప్రదర్శించబడుతోంది. ఈ సినిమా త్వరలోనే రూ.300 కోట్ల మార్కును చేరుకునే దిశగా అడుగులు వేస్తోంది. ఒకవేళ ఈ చిత్రం ఈ అద్భుతమైన మైలురాయిని అందుకుంటే, సూర్య ఖాతాలోని మొత్తం వసూళ్లు ఏకంగా రూ.900 కోట్లకు చేరుకుంటాయి. ఇది కోలీవుడ్ ఇండస్ట్రీలో ఒక సరికొత్త సంచలనమనే చెప్పాలి. అంతేకాదు, ఈ ఏడాది సూర్య సాధించిన మరో అరుదైన ఘనత కోలీవుడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఒకే కేలండర్ ఏడాదిలో వరుసగా మూడు రూ.200 కోట్ల పైచిలుకు గ్రాసర్లను (200 జతీశీతీవ +తీశీంంవతీం) అందించిన ఏకైక తమిళ హీరోగా సూర్య అరుదైన చరిత్ర సృష్టించారు. ఎలాంటి అడ్డంకులనైనా ఎదుర్కొంటూ తన స్టార్ పవర్ ఏమాత్రం తగ్గలేదని ఆయన ఈ వరుస బ్లాక్‌బస్టర్లతో నిరూపించారు. ప్రేక్షకులను అలరించే వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ సూర్య బాక్సాఫీస్ రేసులో దూసుకెళ్తుండటంతో అభిమానులు సోషల్ మీడియా వేదికగా ఆయనపై అభినందనల వర్షం కురిపిస్తున్నారు.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512